RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు. ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 15 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఏప్రిల్, 29, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## జానారెడ్డితో రేవంత్ రెడ్డి కీలక సమావేశం

**మావోయిస్టులతో శాంతి చర్చలు, కాల్పుల విరమణపై ప్రధానంగా చర్చ..**

**గత అనుభవం దృష్ట్యా జానారెడ్డి సలహాలు తీసుకున్న సీఎం..**



**హైదరాబాద్,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక:** తెలంగాణలో మావోయిస్టులతో శాంతి చర్చల పున రుద్ధరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఉదయం కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులతో చర్చలు జరిగినప్పుడు హెూంమంత్రిగా పనిచేసిన జానారెడ్డి అనుభవాన్ని ఈ సందర్భంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కాల్పుల విరమణ,శాంతి చర్చల ప్రక్రియకు సంబంధించి అనుసంచాల్సిన వ్యూహాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది.

# ఢిల్లీలో కీలక భేటీలు..

- ★ రక్షణ కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు
- ★ పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఢిల్లీలో వరుస కీలక సమావేశాలు
- ★ పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ భేటీ
- ★ ప్రధాని మోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, ఎన్ఎస్ఏ దోవల్ సమీక్ష
- ★ భద్రతా వైఫల్యం, ప్రభుత్వ స్పందనపై విపక్షాల ప్రశ్నలు
- ★ పర్యాటకులకు అనుమతిపై కేంద్ర మంత్రి వివరణ, రాహుల్ అసంతృప్తి

**జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన నేపథ్యంలో, ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వెల్లువెత్తుతుండగా, కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తోంది. ప్రతీకార చర్యలకు భారత్ సిద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో ఈ భేటీలకు ప్రాధాన్యత ఏర్పడింది.**

**మోదీతో రాజ్‌నాథ్, దోవల్ భేటీ**

సోమవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో పహల్గామ్‌లో తాజా పరిస్థితులు, భద్రతా బలగాల సన్నద్ధత, సైన్యం తీసుకున్న కీలక నిర్ణయాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రధానికి వివరించినట్లు సమాచారం. అంతకుముందు



ఆదివారం, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్‌తో రాజ్‌నాథ్ సింగ్ సమావేశమై భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆ భేటీలో తీసుకున్న నిర్ణయాల గురించి కూడా ప్రధానికి తెలియజేసినట్లు సమాచారం

## అక్కసుతో.. కేసీఆర్ ప్రసంగం

**ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ ప్రసంగం అక్కసుతో ఉందని, స్పష్టత లోపించిందని విమర్శ...**



**హైదరాబాద్,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ప్రసంగం పూర్తిగా అక్కసుతోనిండి ఉందని, ఆయన మాటల్లో స్పష్టత కొరవడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి,ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరనికేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచా న్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధ ం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనిస్పష్టం చేశారు. అవసరా లకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మా ర్చుకుంటున్నారని విమర్శించారు. దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## కేసీఆర్ 'డూప్లికేట్ గాంధీ' వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్



**రాహుల్ గాంధీని విమర్శించే నైతిక అర్హత కేసీఆర్‌కు లేదన్న జగ్గారెడ్డి**

**తెలంగాణ ఏర్పాటుకు గాంధీల చుట్టూ తిరిగిన గతం గుర్తుంచుకోవాలని హితవు**


**హైదరాబాద్,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్అధినేత కేసీఆర్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ తన గతాన్ని పూర్తిగా మర్చిపోయి మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీని విమర్శించే నైతిక అర్హత ఆయనకు లేదని జగ్గారెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ఆవిర్భావ దినోత్సవ సభలో గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి కేసీఆర్ 'డూప్లికేట్ గాంధీలు' అని చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "కేసీఆర్ వయసులో పెద్దవారు. మాట్లాడేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి. రాహుల్ గాంధీ కుటుంబానికి దేశంలో ఓ ప్రత్యేక చరిత్ర ఉంది. వారిపై విమర్శలు చేసి కేసీఆర్ తనకున్న కొద్దిపాటి గౌరవాన్ని కూడా పోగొట్టుకోవద్దు" అని జగ్గారెడ్డి హితవు పలికారు.

## సోనియా గాంధీ కాళ్లు కేసీఆర్ మొక్కారు

**సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది**

- **కేసీఆర్ పదేళ్ల పాలనలో రూ.10 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణ**
- **అవినీతికి పాల్పడిన కొందరు జైలులో, మరికొందరు అమెరికాలో ఉన్నారని వ్యాఖ్య**
- **నల్గొండ నేతలు సంకల్పిస్తే ఎల్కతుర్తి సభ కంటే పెద్ద సభ నిర్వహిస్తాం: మంత్రి కోమటి రెడ్డి..**

**నల్గొండ,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పాటు క్రెడిట్ పూర్తిగా సోనియా గాంధీదేనని, కేసీఆర్ పాలన అవినీతిమయ ంగా సాగిందని ఆయన ఆరోపించారు. తెల ంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని ఆయన స్పష్టం చేశారు. "సోనియా గాంధీ ఇవ్వకుం టే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదు" అని కుండబద్దలు కొట్టారు.



తెలంగాణ ఇచ్చింది సోనియా అని కేసీఆర్ కడా స్వయంగా చెప్పారని గు ర్తు చేశారు. తెలంగాణ పా లిట కేసీఆర్ ఒకవిలన్ అని ఆగ్రహం వ్యకం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై కూడా మంత్రి కోమటిరె డ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ తన పాలనా కాలంలో సుమారు రూ. 10లక్షలకోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. "కేసీఆర్ పాలనలో అవినీతికి పాల్పడిన కొందరు ఇప్పుడు జైలులో ఉన్నారు. మరికొందరు అమెరికాలో తలదాచుకున్నారు" అని మంత్రి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ తదుపరి సీఎస్ రామకృష్ణారావు



**నూతన సీఎస్ గా కె. రామకృష్ణారావు**
**సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణారావు**
**ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె.రామకృష్ణారావు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వం కె. రామకృష్ణారావును నూతన సీఎస్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కె. రామకృష్ణారావు ఆర్థిక శాఖముఖ్య కార్యదర్శిగాబాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీనియారిటీ జాబితా ప్రకారం ఆయనతో పాటు మరో ఆరుగురు అధికారులు ప్రధాన కార్యదర్శి పదవి రేసులో ఉండగా,ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి కె. రామకృష్ణారా వును నియమించాలని నిర్ణయించింది.

## పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్న బాలయ్య**

**సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం**

**ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ కుటుంబ సభ్యులు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్,28:** ప్రముఖ సినీనటుడు,హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పౌర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకన్నారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ సంప్రదాయ తెలుగు వస్త్రధారణ అయిన పంచెకట్టులో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణతో పాటుఆయన కుటుంబ సభ్యులు కూడా హాజర య్యారు. భారతీయ సినిమా రంగనికి, సమాజానికి నందమూరి బాలకృష్ణ అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఈ పద్మ భూషణ్ అవార్డును ప్రకటించిన విషయం విదితమే.

## తెలంగాణలో.. ఎండ తీవ్రత

- **ఉభయ రాష్ట్రాల్లో భిన్న వాతావరణం**
- **తెలంగాణలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్,ఏప్రిల్,28, తెలంగాణ పత్రిక:** తెలంగాణలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. సోమవారం ఉదయం మెదక్ లో అత్యధికంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని రాజేంద్రనగర్ లో 35 డిగ్రీల టెంపరేచర్ నమోదైందని అధికారులు తెలిపారు. మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, భద్రాచలం, రామగుండం, నిజామాబాద్, హనుమకొండ జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో రాగల మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో సోమవారం పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## హైదరాబాద్‌లో భూదాన్ కేసు

### పాతబస్తీలో ఈడీ సోదాల కలకలం

**హైదరాబాద్ పాతబస్తీ యాకుత్‌పురా, సంతోష్‌నగర్‌లో ఈడీ సోదాలు**
**భూదాన్ భూముల కేసు దర్యాప్తులో భాగంగా తనిఖీలు**
**సుకూర్, షర్ఫన్ సహా నలుగురి నివాసాలపై ఈడీ దాడులు**
**ఈఐపీఎల్ సంస్థకు సుకూర్ బినామీ అని ఈడీ ఆరోపణ**
**గతంలో ఈ కేసులో కలెక్టర్, తహసీల్దార్‌ను విచారించిన ఈడీ**

**హైదరాబాద్,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక:** భూదాన్ భూముల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో ఈడీఅధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. యాకుత్‌పురా,సంతోష్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని కొన్ని నివాసాల్లో ఈ సోదాలు జరిగింది. భూదాన్ భూములవ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఈఐపీఎల్ సంస్థ లావాదేవీలపై ఈడీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ సంస్థ పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా భూములు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈఐపీఎల్ సంస్థకు సుకూర్ అనే వ్యక్తి బినామీగా వ్యవహరించాడనే అనుమానంతో ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.సుకూర్‌తో పాటు అతని బంధువు షర్ఫన్, మరో ఇద్దరు వ్యక్తుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ముఖ్యమైన పత్రాలు, లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇదే కేసులగతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గాపనిచేసిన అమోయ్‌ను, మహేశ్వరం తహసీల్దార్‌ను కూడా ఈడీ అధికారులు విచారించారు.

## భారత్‌ను వీడిన 537 మంది పాకిస్థానీలు..!

### పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాక్‌పై భారత్ కఠిన ఆంక్షలు

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దాయాది పాకిస్థాన్‌పై భారత ప్రభుత్వం కఠిన ఆంక్షలకు దిగిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారత్‌లో ఉన్న ఆ దేశ పౌరులను దేశం విడిచిపెట్టి వెళ్లాలని ఈ నెల 24వ తేదీన ఆదేశించింది. 27 వరకు పాకిస్థానీలందరూ భారత్ నుంచి వెళ్లిపోవాలని తెలిపింది. నిన్నటితో ఆ గడువు ముగిసింది. అయితే, కేంద్రం ఆదేశాల తర్వాత నాలుగు రోజుల్లో అట్టారి-వాఘా సరిహద్దు ద్వారా తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులు సహా 537 మంది పాకిస్థానీలు స్వదేశానికి వెళ్లారు.

## షాహిద్ అఫ్రిది పెద్ద జోకర్.. పనికిమాలినోడు: ఒవైసీ



**భారత ప్రభుత్వం, సైన్యంపై నోరు పారేసుకున్న పాక్ మాజీ క్రికెటర్**
**భారత సైన్యం చేతగానితనం, వైఫల్యం కారణంగానే పహల్గామ్ దాడి అన్న అఫ్రిది**
**పనికిరాని వాళ్ల గురించి మాట్లాడడం దండగ అంటూ అఫ్రిదిపై ఒవైసీ ఫైర్...!**

భారత ప్రభుత్వం,సైన్యంపై నోరు పారేసుకున్న పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదికి హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అతనో పెద్ద జోకర్‌అని, పనికిరాని వాడు అంటూ విమర్శించారు. పనికిరాని వాళ్ల గురించి మాట్లాడడం సమయం వృథా తప్ప ఏమీ ఉండదని అన్నారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో భారత ప్రభుత్వంపై అఫ్రిది తీవ్ర విమర్శలు చేశారు. అలాగే ఇండియన్ ఆర్మీని కూడా దూషించాడు. భారత సైన్యం చేతగానితనం, వైఫల్యం కారణంగానే దాడి జరిగిందని వ్యాఖ్యానించాడు. భారత ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిసారి పాకిస్థాన్‌పై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని అఫ్రిది అన్నాడు. మాజీ క్రికెటర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ.. వాడు పెద్ద జోకర్ అంటూ విమర్శించారు. అలాగే దాయాది దేశంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆకాశం వైపు చూస్తూ ఆందోళన చెందుతున్నరైతులు



నిర్మల్ జిల్లా – మామడ మండల్ – రిపోర్టర్– ఏప్రిల్ 28 ( తెలంగాణ) పత్రిక : మామడమండలంలోని ఆయాగ్రామాల్లోప్రభుత్వం ఏర్పాటుచేసినవారి కొనుగోలుకేంద్రంలో రైతులుఆయాకొనుగోలు కేంద్రంలోధాన్యంపోసి ఈదురుగాలతోవర్షం రావడంతోరైతులు ఆవేదనచెందుతున్నారు తొందరగాధాన్యాన్ని ప్రభుత్వంకొనుగోలు చేయాలనిఆయాగ్రామాల రైతులుఅన్నారు

## ఆర్జి -1 ఏరియా క్రీడా మైదానం నందు ఉచిత వేసవి శిక్షణ శిబిరం.

– సింగరేణి హైస్కూలు నందు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు.

గోదావరిఖని:ఏప్రిల్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (%భౌూడ+ూ%) ఆధ్వర్యంలో ఆర్ జి 1 ఏరియా లో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ ఉద్యోగుల పిల్లలకు మరియు పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో "ఉచిత వేసవి శిక్షణ శిభిరం" నెల రోజుల పాటు నిర్వహించబడును. ఇట్టి వేసవి శిక్షణ శిభిరంలో అనుభవజ్ఞులైన శిక్షకులచే నెల రోజుల పాటు తేదీ.30. 04.2025 నుండి వివిధ క్రీడాంశాలలో ఫుట్ బాల్, వాలి బాల్, అథ్లెటిక్, బాస్కెట్ బాల్, ఆర్చరీ, బాక్సింగ్, కరాటే లకు శిక్షకుల చేత శిక్షణ ఇప్పించబడును. కావున ఆసక్తి కలిగిన శిక్షణ ఇచ్చు శిక్షకులు మరియు విద్యార్థులు స్పోర్ట్స్ కార్యలయం, పర్సనల్ డిపార్ట్మెంట్, జియం ఆఫీస్ లో కలిసి పేర్లు నమోదు చేసుకోగలరు ఆలాగే స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్–2 లో వేసవి సెలవులలో భాగముగా సింగరేణి ఎడ్యుకేషనల్ సోసైటీ అద్వర్యంలో 8,9,10వ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను తేదీ. 29.04.25 నుండి నెల రోజుల పాటు నిర్వహించబడును. కావున ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు సింగరేణి పాఠశాల నందు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలసిందిగా తెలియజేశారు.

## చల్లూరు పిహెచ్సిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 28. వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషెంట్ రికార్డును పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ఔషధాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఫిమేల్ వార్డు సందర్శించి, చికిత్స పొందుతున్న గర్భిణీలతో మాట్లాడారు. సాధారణ ప్రసవాలు పెంచాలని, గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై రోగుల సలహాలు,సూచనలు స్వీకరించారు. చల్లూరు పిహెచ్సి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన వేజెండ్ల సాయి కుమార్



సత్తుపల్లి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నీ కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లాపూర్ లో మే 1 వ తేదీ నుండి 8 వరకు శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు ఏప్రిల్ 28 రాయికోడ్ మండల అల్లాపూర్ గ్రామంలో ఏప్రిల్ 1 వ తేదీ నుండి 8 వరకు శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయని కురుమ సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు తెలిపారు. 1వ తేదీన మంద పోచమ్మకు చేయుట మరియు గుడి మై లలు తీయుట, 2న గంగకు పోవుట, 3న అన్నదాన కార్యక్రమం మరియు బోనాలు తీయుట, 4న బీరప్ప స్వామి కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవం మరియు అన్నదాన కార్యక్రమం యాటలు కోయుట, 5న నాగవల్లి గొల్ల బీర్లోళ్ళ వేషధారణ, 6 న గొర్రె పిల్లల కళ్యాణం, 7న ఎల్లమ్మ కథ, 8న కడప కడుగుట మరియు ఇతర కార్యక్రమాలు ఉంటాయని అన్నారు

# జోరుగా అక్రమ కలప రవాణా పట్టించుకోని సంబంధిత అధికారులు





(తెలంగాణ పత్రిక రేగోడు ఏప్రిల్ 28 ) రేగోడు మండలంలో ప్రతిరోజు అక్రమంగా కలపను కలప వ్యాపారులు చెట్లను నరుకుతూ లారీలు, ట్రాక్టర్లులో పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం రేగోడు మండలం నుండి లారీలలో, ట్రాక్టర్, డీసీఎం వ్యానులు, అక్రమంగా కలపను రవాణా చేస్తుంటారు. వీటిని అరికట్టే అధికారులు పట్టించుకోకపోవడంతో కలప వ్యాపారులు పుష్ప సినిమాను తలపిస్తున్నారు. ఎప్పుడో ఒకనాడు అంటే మామూలే కానీ రేగోడు మండలం మాత్రం కలప వ్యాపారులకు అడ్డుఅదుపు లేకుండా ప్రతినిత్యం కలపా రవాణా కొనసాగిస్తున్నారు, ఇంత విచ్చలవిడిగా కలప అక్రమంగా రవాణా సాగిస్తున్న గాని సంబంధిత రెవెన్యూ అధికారులు గానీ ఫారెస్ట్ అధికారులు కానీ తనిఖీలు చేసిన మాట అంతంత మాత్రమే, దీంతో అక్రమ కలప రవాణా వ్యాపారులు తమకు ఎవరు ఏమి చేయలేరు అనే ఉద్దేశంతో ఇష్ట రాజ్యాంగ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. ఈ విషయంపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ ను తెలంగాణ పత్రిక విలేఖరి ఫోన్లో వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కలప రవాణాను అరికట్టాల్సింది ఎంతైనా ఉంది.

# నీట్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా యూజీ నీట్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించి మే 4వ తేదీన నిర్వహించనున్న యూజీ నీట్ పరీక్ష నిర్వహణపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూజీ నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) మరియు బాలికల ఉన్నత పాఠశాల 2 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అధికారుల ఎంపిక పూర్తిచేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. పరీక్షరాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్, మరుగుదొడ్డి తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, వీడియోగ్రఫీ నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజు పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, బేసిక్ మెడిసిన్స్ తో స్టాఫ్ నర్స్ మరియు ఆశ వర్కర్ తో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 4వ తేదీన పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది కాబట్టి అభ్యర్థులు ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అలాగే అభ్యర్థులు ఒకరోజు ముందే పరీక్ష కేంద్రాలను చూసుకుంటే బాగుంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్ లు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని అన్నారు. అలాగే అభ్యర్థుల వెంట హాల్ టికెట్, గుర్తింపు కార్డు, ట్రాన్స్పరెంట్ వాటర్ బాటిల్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్, బాల్ పాయింట్ పెన్ లను మాత్రమే అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అధికారులకు కూడా మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు అని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 08457 230000 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యుత్ శాఖ ఎస్ఈ, సిద్దిపేట మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో అన్నివ్యవస్థలు నిర్వీర్యం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28:కేసీఆర్ పదేళ్ల పాలన లో రాష్ట్రంలోని అన్ని రంగాలు, వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. సోమవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు,వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఏ మాత్రం పాటుపడకుండా గత పాలకులు పూర్తిగా నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ ని ప్రైవేటుపరం చేసి దాని ఆస్తులు కాజేసేందుకు గులాబీ నేతలు ప్రయత్నం చేశారని ఆరోపించారు. క్లిష్టతరమైన పరిస్థితుల్లో కూడా ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, అయినప్పటికీ నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. విద్య,వైద్య రంగాలను గత కేసీఆర్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. అనేక పాఠశాలలను మూసివేసిందని, ఉన్న పాఠశాలలు,కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాల బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే వసతులు కల్పించడమే కాకుండా ఖాళీగా ఉన్న బోధన,బోధనేతల సిబ్బందిని నియమించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వల్ల పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరుగుతున్నాయని, ఇటీవల వెలువరించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో దేవంపల్లి గురుకుల విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పేదోళ్ల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పేదలను ఉద్ధరించకపోగా, బడా భూస్వాములు, పెత్తందార్ల కోసమే పని చేసిందని విమర్శించారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చేందుకు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలన మాదిరిగా ఇన్ కం ట్యాక్స్ చెల్లించే వారికి, బడా భూస్వాములకు కాకుండా చిన్న,సన్నకారు రైతులకు,కౌలు రైతులకు మాత్రమే రైతు బంధు ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఔను నిజమే... కేసీఆర్ కు బాధేస్తోంది పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం చూసి తట్టుకోలేక బాధతో కేసీఆర్ తల్లడిల్లుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యంగ్యంగా విమర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రజా పాలనపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రఖండించారు. గత బీఆర్ఎస్ పాలనను, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలనను ప్రజల బేరీజు వేసుకుంటున్నారని, కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల తహసీల్దార్ రాజేశ్వరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత



సిరిసిల్ల, ఏప్రిల్ 28,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత జిల్లా ప్రజలకు సీజనల్ వ్యాధుల్లో భాగంగా గత పది రోజుల నుంచి వేడి గాలులతోపాటు ఎండ తీవ్రత బాగా ముదురుతున్నందున సిరిసిల్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్ళేటప్పుడు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రయాణాలు, రైతులు వ్యవసాయ పనుల కు బయటకు పోకుండా, తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లినచో ఎండ దెబ్బ తగలకుండా తల రుమాలు, గొడుగు, టోపీ లతోపాటు తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని మరియు త్రాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని సూచించనైనది. ఒకవేళ వడదెబ్బ తగిలిన వ్యక్తికి జ్వరము, తల తిరగడం లక్షణాలతో పాటు చెమట రూపంలో అధికంగా బయటికి పోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉండడం వలన తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దావకానకు, దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని, ఆరోగ్య ఉప కేంద్రం నాకు గాని వెళ్లి లేదా దగ్గర్లోనే ఆశ దగ్గరికి వెళ్లి ఓ ఆర్ ఎస్ ద్రావణం సేవించడం వల్ల వడదెబ్బ నుండి రక్షించుకోవాలని, అధిక వేడిగాలతో ప్రజలు అనారోగ్యం పడే అవకాశం ఉండడం వల్ల కొబ్బరి నీళ్లు కొంచెం కొంచెం గా తాగాలని, నిమ్మరసం, మజ్జిగ, చెరుకు రసం వంటి పానీయాలు తీసుకోవాలని, గంటకు ఒక ఒక గ్లాస్ చొప్పున మంచి నీరు తీసుకోవడం వల్ల, ఎయిర్ కూలర్, ఏసీలు వాడడం వల్ల వేడి గాలుల నుంచి నుంచి ,వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చు అని తెలియజేసినారు. ఒకవేళ వడదెబ్బ తగిలిన తక్షణమే 108 అంబులెన్స్ కు సమాచారం అందించి చికిత్స తీసుకోవాల్సిందిగా తెలియజేయునది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు.

## వరి రైతులకు హరిగోసా,ఈదురు గాలికి నేలకొరిగిన వరి



నిర్మల్ జిల్లా– జిల్లా– ప్రతినిధి( సాయన్న) ఏప్రిల్ 28 (తెలంగాణ) పత్రిక: లక్ష్మణ్ చందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వచ్చిన ఈదురు గాలులకు వారి పొలాలు నేల నేలకోరిగాయి కింద పడిన వరిని చూసి రైతులు కరుణించు వాన దేవుడా అని వారి బాధ పడుతూ సకాలంలో వరి కొనుకోలు చేస్తారో లేదని ఒక పక్క కొన్నాక డబ్బులు ఎప్పుడు పడతాయో, ఆలస్యమైతే మళ్లీ వేసే పంట లేటుగా వస్తే అప్పుడు కూడా ఇలాంటి అవస్థలు పడవల్సి వస్తుందేమో అనే భయంతో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు


## వెల్దుర్తి నుండి సికింద్రాబాద్ కు ఆర్టీసీ బస్సు నడపండి

### మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



వెల్దుర్తి, ఏప్రిల్ 28, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం నుండి సికింద్రాబాద్ కు ఆర్టీసీ బస్సు నడపాలని సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ ప్రతిరోజు ఒక బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ రెండు మూడు రోజుల్లో ఆర్టీసీ బస్సు నడిపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



సిరిసిల్ల, ఏప్రిల్ 28,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు. సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించివినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్టేట్ ర్యాంక్ సాధించిన శివ సాయికి గ్రామస్తుల సన్మానం

వెల్దుర్తి, ఏప్రిల్ 28, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన దత్తరి శివ సాయి మెదక్ ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు ఇటీవల వచ్చిన ఇంటర్ ఫలితాలలో శివ సాయికి%వీూజ%లో466/470 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ లో రెండో ర్యాంకు సాధించాడు గ్రామ ప్రజలు శివసాయి నీ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు వారు మాట్లాడుతూ గ్రామం నుంచి స్టేట్ రెండవ ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి సుదర్శన్ సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ కిషన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# సంపాదకీయం

## అమెరికా విముక్తి పేరుతో ప్రపంచంపై దాడి!

అదిరింపులు, బెదిరింపులతో దారికి తెచ్చు కోవాలని చూశాడు. వాటితో ఒరిగేదేమీ లేదు. మాకెంత నష్టమో మీకూ అంతే నష్టం తప్పదంటే పోరుకు సిద్ధమే అంటూ ఒక్క దేశమూ లొంగలేదు. చివరికి తొడగొట్టి బస్తీమే సవాల్ అంటూ 50 దేశాల మీద డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి దిగాడు. పన్ను అస్త్రాన్ని ప్రయోగించాడు. అమెరికాలో ఆర్థిక అత్యవసర పరిస్థితి చట్టానికి దుమ్ము దులిపి వినియోగంలోకి తెచ్చాడు. యాభై దేశాల మీద వివరాలు ప్రకటించినప్పటికీ కనీసం 100 దేశాలు ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. దాంతో దేశాలూ, నేతలూ%ౌ%కాస్త వెనుకా ముందూ చూసుకొని తమ శస్త్రాలను సంధిస్తారు. విముక్తి దినంగా ప్రకటించిన ఏప్రిల్ రెండవ తేదీ సుంకాలతో 30 లక్షల కోట్ల డాలర్లు లేదా నలుగురున్న కుటుంబం మీద మూడు లక్షల డాలర్ల మేర భారం పడుతుందని అమెరికా మాజీ విత్త మంత్రి, ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన లారెన్స్ హెచ్ సమర్స్ హెచ్చరించాడు. ఇది రాసిన సమయానికి ఒక్క నరేంద్ర మోడీ తప్ప అనేక దేశాల నేతలు ఇప్పటికే స్పందించారు. ఔషధాలు, మరికొన్నింటి మీద పన్నులను మినహాయించినట్లు, అందువలన మన మీద పెద్దగా ప్రభావం ఉండదనే విశ్లేషణలు వెలువడినప్పటికీ స్టాక్‌మార్కెట్ వడిదుడుకులకు లోనైంది. కొన్ని పన్నులు గురువారం నుంచి అమల్లోకి రాగా మిగిలినవి క్రమంగా వస్తాయి. వస్తుసేవల ఎగుమతుల్లో తలసరి 2,638 (2023 జనాభా) డాలర్లు ఉన్న చైనా మీద 34 శాతం, 538 డాలర్లున్న మన మీద ట్రంప్ 26 శాతం పన్ను విధించాడు. మొత్తం మీద కనీసంగా పది శాతం, దేశాల వారీ అమెరికా దిగుమతులు మీద ఎంత పన్ను విధిస్తే దానిలో సగం అమెరికా విధించింది. చైనా 67, భారత్ 52 శాతాలుగా ఉన్నందున వాటి మీద సగం విధించాడు. గరిష్టంగా కంపూచియా మీద 49 శాతం, వియత్నాంపై 46 శాతం మోపాడు. యాభై దేశాలకూ ఇదే ప్రమాణాన్ని పాటించాడు తప్ప నరేంద్ర మోడీతో ఉన్న స్నేహం కారణంగా మనకు ప్రత్యేక రాయితీ ఇచ్చిందేమీ లేదు. గ్రామాల్లో రెండు సామాజిక తరగతులు రైతుల ఇళ్లలో భోజనం చేయరుగానీ వారి నుంచి పాలు, పెరుగు, మజ్జిగల స్వీకరణకు మినహాయింపులు ఇస్తున్నట్లుగానే అమెరికాకు అవసరమైన వాటికి సుంకాల నుంచి మినహాయించారు లేదా నామమాత్రంగా విధించారు. అలా మన దేశం నుంచి ఔషధాలు, ఐటి, సెమీ కండక్టర్లు, రాగి, కలప, కొన్ని ఖనిజాలు వీటిలో ఉన్నాయి. దీని అర్థం మనకు శాశ్వత మేలు కాదు. తక్షణ ఉపశమనం మాత్రమే. తమ వ్యవసాయ, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకొని వాణిజ్య అసమతూకాన్ని సరి చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. దానికోసం వాణిజ్య ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతూ ఒత్తిడి తెస్తోంది. దాన్లో మోడీ సర్కార్ లొంగిపోయి దిగుమతులకు తలుపులు బార్లా తెరిస్తే సరే లేకుంటే ఇప్పుడు మినహాయించిన వాటినీ ట్రంప్ వదలడని గ్రహించాలి. తన తొత్తు ఇజ్రాయిల్ మీదా 17 శాతం విధించిన అంశాన్ని మరచిపోరాదు. ప్రధాని మోడీ మంచివాడు, తనకు గొప్ప స్నేహితుడని అయితే భారత్ చెడ్డది, తమ పట్ల సరిగా వ్యవహరించటం లేదని డోనాల్డ్ ట్రంప్ అన్నాడు. ఇది బిస్కెట్ వేయటం తప్ప మరొకటి కాదు, అందుకే మోడీ మౌనంగా ఉన్నారా! ఏమో ఎవరికి తెలుసు? పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నా ఇంతవరకు పన్ను ప్రతిపాదనలు మనకు మేలు చేసేవా హానికరమా అన్నది ఏదో ఒకటి చెప్పకుండా 140 కోట్ల జనాభాకు తాను జవాబుదారీ, తనవి సురక్షిత హస్తాలని ఎలా చెప్పుకోగలరు? కెనడా, ఇటలీ, బ్రెజిల్, జపాన్, దక్షిణ కొరియా, థాయిలాండ్, ఐరోపా సమాఖ్య, తదితర దేశాలు వెంటనే స్పందించాయి. ప్రస్తుతం ప్రపంచ దిగుమతుల్లో అమెరికా వాటా 16 శాతం కాగా వాటిన్నింటి మీద పన్నులు పెరుగుతాయి, ఎంత అయితే అంత దాదాపుగా అమెరికా వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. ఎప్పటి నుంచో అమెరికా వైపు నుంచి ఇలాంటి బెదిరింపులు వెలువడుతున్న కారణంగా అనేక దేశాలు తమ ఎగుమతులకు వేరే మార్కెట్లను చూసుకుంటున్నాయి. చైనా వద్ద భారీ మొత్తంలో వాణిజ్య మిగులు పేరుకు పోతున్న కారణంగా దాని వద్ద డాలరు నిల్వలు కూడా ఏ దేశం వద్దా లేనన్ని ఉన్నాయి. అందువలన అది ట్రంప్ దాడిని తట్టుకోగలదు, మన వంటి దేశాల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ట్రంప్ ప్రయాణం నల్లేరు మీద నడక కాదు. కెనడాపై పన్నులు విధించడాన్ని వ్యతిరేకిస్తూ సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో నలుగురు అధికారపక్ష సెనెటర్లతో సహా మెజారిటీ 51 మంది ఒక తీర్మానాన్ని ఆమోదించారు. మిత్రులు, శత్రువులు అని లేకుండా అందరి మీద యుద్ధం ప్రకటించిన అమెరికా ఈ విషయంలో ఒంటరైంది. అన్ని దేశాలూ కలసి దాని మెడలు వంచుతాయా లేదా రాజకీయాలకు తెర లేపుతాయా అన్నదే ప్రపంచం ముందున్న సమస్య.అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇటీవల గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లి 56 వేల మంది జనాభా కలిగి వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ఆర్కిటిక్ దీవిని ఎలాగైనా తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న ట్రంప్ పన్నాగాన్ని గురించి గట్టిగా మరోసారి నొక్కిచెప్పడం అమెరికా కండకావరాన్ని తెలియచేస్తోంది. అందుకే ఆయన పర్యటనకు గ్రీన్‌లాండ్ స్థానిక నేతలు, డెన్మార్క్ ప్రభుత్వం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గ్రీన్‌లాండ్‌పై డెన్మార్క్ ప్రభుత్వానికే సార్వభౌమాధికారం వుంది. గత కొద్ది వారాలుగా ఉద్రిక్తంగా వున్న అమెరికా–గ్రీన్‌లాండ్ సంబంధాలు దీంతో మరింతగా దిగజారాయి. పిటూఫిక్ స్పేస్ బేస్ (గతంలో తులే ఎయిర్ బేస్)ను వాన్స్ తనిఖీ చేస్తుండగా, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా ఎంతకైనా తెగిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఆ దీవిని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదు. 1867లో, రష్యా నుండి అలాస్కాను కొనుగోలు చేసిన తర్వాత అమెరికా, గ్రీన్‌లాండ్‌ను కొనేందుకు డెన్మార్క్‌తో చర్చలు జరిపింది. కానీ అవి ఫలించలేదు. రెండో ప్రపంచ యుద్ధంలో, నాజీ జర్మనీ డెన్మార్క్‌ను ఆక్రమించిన తర్వాత, గ్రీన్‌లాండ్‌లో మిలిటరీ, రేడియో స్టేషన్లను అమెరికా నెలకొల్పింది. 1946లో, గ్రీన్‌లాండ్ కోసం వంద మిలియన్ల డాలర్లు ఇస్తామంటూ అమెరికా ముందుకొచ్చింది. కానీ దాన్ని డెన్మార్క్ తిరస్కరించింది. ఇటీవలే, ట్రంప్ మొదటి హయాంలో కూడా ఇదే రకమైన ఆఫర్ చేశారు. దాన్ని కూడా డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌లు మళ్లీ తిరస్కరించాయి. అట్లాంటిక్ సముద్రానికి రెండు వైపులా దేశాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ దానితో నిమిత్తం లేకుండా ఇప్పుడు రెండో పదవీకాలంలో ట్రంప్ తన ఆలోచనను మళ్లీ దూకుడుగా ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు.అయితే 19వ శతాబ్దంలో లేదా 20వ శతాబ్దం మధ్యలో వున్న గ్రీన్‌లాండ్‌కు ఈనాటి గ్రీన్‌లాండ్‌కు చాలా తేడా వుంది. ఒకప్పుడు డానిష్ కాలనీగా వుండే గ్రీన్‌లాండ్ 1953లో డెన్మార్క్ రాజ్యంలోకి లాంఛనంగా చేరింది. 1979 రెఫరెండం తర్వాత, గ్రీన్‌లాండ్‌కు స్వయంప్రతిపత్తి వచ్చింది. కానీ విదేశాంగ వ్యవహారాలు, రక్షణ విభాగాలు మాత్రం డెన్మార్క్ ప్రభుత్వ అధీనంలో వుంటాయి. అప్పటి నుండి, గ్రీన్‌లాండ్‌లో జాతీయవాద భావజాలం బాగా పెరిగింది. 80 శాతం మందికి పైగా గ్రీన్‌లాండ్ జాతీయులు పూర్తి స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటున్నారు.

# ప్రపంచంలో కెల్లా గొప్ప చట్టం భూ భారతి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్- భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై భూ భారతి- ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి**

**- రైతులందరికీ మేలు చేసే చట్టం భూ భారతి- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

సత్తుపల్లి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):ప్రపంచంలో కెల్లా గొప్ప చట్టం భూ భారతి చట్టం అని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు, స్థానిక వేంసూరు రోడ్డు నందు రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన భూ భారతి చట్టం 20025 పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేశంలో 1930, 1950 సంవత్సరంలో నిర్వహించిన భూ సర్వే నే ప్రస్తుతం రాష్ట్రాలు అమలు పరుస్తున్నాయని భూ సర్వే జరిగి సుమారు వందేళ్లు పూర్తయిందని దానికి భిన్నంగా అత్యాధునిక టెక్నాలజీ తో భూ సర్వే నిర్వహించి, సరిహద్దులు నిర్ధారించి, కొలతలు ఆధారంగా గూగుల్ మ్యాప్ తో సర్వే నెంబర్ నిర్ధారించి రెవెన్యూ రికార్డులను రూపొందించటమే భూ భారతి చట్టమని ఆయన తెలిపారు. భూ భారతి చట్టం అమల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మోడల్ ప్రాజెక్టుగా ఎంపిక చేయటంతో సర్వేకు అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ యంత్రాలను జిల్లా కు రప్పించి భూ సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేయనున్న చట్టమే భూభారతి చట్టమని, రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి 90% భూ సమస్యలను గ్రామాలలోనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రైతు సోదరులందరూ భూ భారతి చట్టాలపై అవగాహన కల్పించుకొని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని. భూభారతి చట్టంలో 23 చట్టాలుగా 19 రూల్స్ తో రూపొందించిన చట్టం అని ఆయన తెలిపారు. గతంలో సాదా బైన మా లో అప్టై చేసుకున్న రైతులకు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కరించు కోవటానికి దోహదపడుతుందని, ఆస్తి వివాదాలకు తావు లేకుండా కోర్టు చుట్టూ తిరగకుండా నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారం కోసం రూపొందించినదే భూభారతి చట్టమని ఆయన అన్నారు. అనంతరం రైతుల నుంచి భూ సమస్యలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఈ సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం దొరుకుతుందని ఆయన హామీ ఇచ్చారు.

**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై భూభారతి..**

**ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి..**

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశ గా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏడాది కాలం నుంచి అనేకమంది న్యాయవాదులు, జడ్జిలు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు ,రైతు సోదరులను సంప్రదించిన తర్వాతే భూ సమస్యల శాశ్వతంగా పరిష్కారానికి భూ భారతి చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టం అమల్లోకి తీసుకొచ్చారని, దీంతో తెలంగాణలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతులందరికీ మేలు చేసే చట్టం భూభారతి చట్టం..

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

గత ప్రభుత్వం హయాంలో రూపొందించిన ధరణి చట్టం ఎవరి ఆమోదం లేకుండా దొరల అహంకారానికి రాత్రికి రాత్రే పుట్టిన చట్టం ధరణి చట్టమ ని దానికి భిన్నంగా రైతులందరికీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రైతులందరికీ భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఆ చట్టం రైతులందరికీ మేలు చేసే చట్టంగా ఉండాలని లక్ష్యంతో రూపొందించిన చట్టమే భూభారతి చట్టమని రైతు సోదరులందరూ తమ భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా అవగాహన కల్పించుకుని పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.అనంతరం కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్ భూభారతి చట్టంపై రైతు సోదరులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు సోదరుల ప్రజలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహశీల్దార్ కే యోగేశ్వరరావు, ఆర్ ఐ జానిమియా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ నరసింహారావు, రేజర్ల సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మాజీ కౌన్సిలర్ మందపాటి పద్మ జ్యోతి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**- విక్రం కూచన సమసమాజ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**



ధర్మసాగర్ ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రజలకు లబ్ధి చేకూర్చకుండా ప్రభుత్వం తీసుకువచ్చిన కొన్ని నిబంధనలతో నీరు గారనుందని సమ సమాజ విద్యార్థి సంఘ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు విక్రం కూచన అన్నారు. సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విక్రమ్ కూచన మాట్లాడుతూ నిరుద్యోగ యువత పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తీసుకువచ్చిందని రాజీవ్ యువ వికాస పథకం అవికాస పథకముగా మారబోతోందని ఈ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన అంటగట్టడమే దానికి నిదర్శనమని తక్షణమే ఆ నిబంధన నిలిపివేయాలని ప్రభుత్వం విధించిన ఆ నిబంధన సరి అయినది కాదని చాలా సంవత్సరాల నుండి నిరుద్యోగులు ప్రభుత్వ సహాయం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని కరోనా సమయంలో చాలామంది యువత నిరుద్యోగులు అయ్యారని ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం బ్యాంకుల నిబంధనలు సరి అయినవి కావని రాజీవ్ వికాసం అమలు చేయడానికి సిబిల్ స్కోర్ పరిగణలోకి తీసుకోవడం సరియైన నిర్ణయం కాదని రాజీవ్ వికాస పథకంలో సిబిల్ స్కోర్ పరిగణలోకి తీసుకోవడమనే నిబంధనను తక్షణమే ఆపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమసమాజ విద్యార్థి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సినిమాను వెంటనే విడుదల చేయాలి...

**ధర్మ సమాజ పార్టీ కోనరావుపేట మండల కన్వీనర్ అమర్ మహారాజు...**



కోనరావుపేట ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): చరిత్రలో జరిగిన వాస్తవాలను ఆధారంగా చేసుకొని తెరకెక్కించిన మహాత్మ జ్యోతిబా"పూలే" సినిమాను వెంటనే విడుదల చేయాలని ధర్మసమాజ్ పార్టీ కోనరావుపేట మండల కన్వీనర్ అమర్ మహారాజ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అమర్ మహారాజు మాట్లాడుతూ భారతదేశ తొలి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను ఆయన చేసిన పోరాటాలను గురించి పూలే అను సినిమాను అనంత్ మహదేవన్ రూపొందించడం చాలా గొప్ప విషయమని అన్నారు.వాస్తవ చరిత్రను ఆధారంగా తీసుకొని ఉన్నది ఉన్నట్లుగా చిత్రాన్ని రూపొందించారు కాబట్టి సెన్సార్ బోర్డు అందులోని సన్నివేశాలను తీసివేయకుండా విడుదల చేయాలని,ఇందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూలే' సినిమా విడుదల అయ్యేందుకు సహకరించాలని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన అనే పుస్తక సంకలనంలో మనువాద వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకిలించాలని,ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అను అసమానతలు లేని గొప్ప సమాజాన్ని నిర్మించడం కోసం పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు ఆ పుస్తకంలో రాయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి పరిపాలిస్తున్న అగ్రకుల నాయకులు చాలా కుట్రపూరితంగా బహుజనుల మహనీయులైన గౌతమ బుద్ధుడు, సామ్రాట్ అశోక చక్రవర్తి,సంత రవిదాస్,సంత్ కబీర్ దాస్,ఛత్రపతి శివాజీ,మహాత్మా జ్యోతిరావు పూలే,సాహు మహారాజ్,బాబాసాహెబ్ అంబేద్కర్,మాన్యవర్ కాన్షిరాం లాంటి మహనీయులు చేసిన పోరాటాలను గురించి వీధి బడి నుండి విశ్వవిద్యాలయం వరకు ఎక్కడ కూడా చెప్పకుండా కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు.100 సంవత్సరాల బ్రిటిష్ పాలన బానిసత్వం కంటే మూడు వేల సంవత్సరాలుగా బహుజనుల పై అగ్రకుల బ్రాహ్మణవాద అణిచివేత బానిసత్వం అత్యంత హేయమైనదని చెప్పిన పూలే వాదన ఈ దేశ బ్రాహ్మణవాదులకు వణుకు పుట్టిస్తుందని,అందుకే ఈ సినిమాను నిలిపివేయడం కోసం కుట్ర పన్నుతున్నారని వాపోయారు.ఎన్నో హేయమైన,అసభ్యకరమైన సినిమాలను విడుదల చేసేందుకు అనుమతినిచ్చిన సెన్సార్ బోర్డు ఈ సినిమాను విడుదల చేసేందుకు తమకు వచ్చిన ఇబ్బంది ఏమిటని అన్నారు.సినిమాను వెంటనే విడుదల చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ ప్రజలందరూ ఒక్కటై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటానికి పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

# అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్–1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్–2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్–3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు: ఎమ్మెల్యే అనిల్ జాధవ్



బోథ్, ఏప్రిల్ 28,తెలంగాణ పత్రిక:బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల సందర్భంగా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వచ్చిన బోథ్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు రెండు చేతులు జోడించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. సభలో జనం కాదు అది ప్రభంజనం అని అన్నారు. 2001 లో వచ్చిన తెలంగాణ ఉద్యమ జోష్ మళ్ళీ కనిపించిందని అన్నారు. ప్రభుత్వం పోలీసులతో కలిసి ఎన్ని కుట్రలు పన్నినా, ప్రజలను సభకు రానివ్వకుండా అడ్డుకున్నా సభ 100% విజయవంతం కావడం ఒక చరిత్ర అని అన్నారు. ఈ సభతో తెలిసిపోతుంది కాంగ్రెస్ పై ప్రజలు ఎంత మండిపాటుగా ఉన్నారో అని రానున్నది ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న పెద్దలు సుల్తాన్ సాబ్ ని సన్మానించిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు



రాయికోడ్ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక రాయికోడ్ మండలం సింగితం గ్రామం నుండి జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నాయకులు సుల్తాన్ సాబ్ హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించిన జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్ రాయికోడ్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు హపిజ్ పటేల్ ఘనంగా సన్మానించి వారికీ ఆదేవుడు అల్లా దయతో వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని తెలుపటం జరిగింది

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్**



కల్లూరు ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): బి ఆర్ ఎస్ పార్టీ ఎల్కతుర్తి లో జరిగిన రజతోత్సవ భారీ మహాసభను విజయ వం తం చేసిన ప్రతి ఒక్కరికి బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ ఊహించలేని విధంగా జనాలు తండోప తండాలుగా వచ్చి కేసిఆర్ భారీ మహాసభను ఊహించలేని విధంగా విజయవంతం చేశారని, ప్రజలు రాబోవు రోజుల్లో మరల బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కే పగ్గాలు అప్పచెప్పుతారని ఆయన జోష్యం చెప్పారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన అశేష ప్రజానీకానికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే

**- గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయి - పాలకుల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి - సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28 నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేది ప్రజలను పోరాటాలలో పాల్గొనేలా చైతన్యం చేసేది ఒక్క ఎర్రజెండా తప్ప ఇతర పార్టీలు కాదని సిపిఎం మాజీ ఎమ్మెల్సీ, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం భువనగిరి సుందరయ్య భవనం నుండి వందలాది మందితో ప్రారంభమైన ప్రజా సమస్యల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి అందరు గమనించారు. అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు రావాల్సిన వాటాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయి పేద ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాధత్తం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని, దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని, పహల్గామ్‌లో జరిగిన దాడి కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగానికి సంబంధించిన నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని వారు అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న ఇచ్చిన హామీలను మర్చిపోయి పరిపాలనను కొనసాగిస్తున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు.గ్రామాలలో అనేకమంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న ఇప్పటివరకు మంజూరు చేసి ఇచ్చిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే చిన్న నీటి ప్రాజెక్టులకు బస్వాపూర్ రిజర్వాయర్, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, గంధమల్ల, శివన్నగూడెం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం ద్వారా సాగునీరు అందుతుందని. ప్రజలకు మెరుగైన వైద్యం జిల్లాలో కరువైందని జిల్లా కేంద్రం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక అందుబాటులో ఉన్న ఎయిమ్స్ పూర్తిస్థాయి వైద్యం అందక గాంధీ ఉస్మానియా లాంటి ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉందని, అదేవిధంగా వరి పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు నష్టాల బారిన పడ్డారని వారికి నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించిన వారికి కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఇంది రమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ,సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం,ఎండి పాషా, బొల్లు యాదగిరి,గంగదేవి సైదులు,మద్దెల రాజయ్య, గడ్డం వెంకటేష్,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్,కోట రామచంద్రారెడ్డి,రాగీరు కిష్టయ్య, బల్గూరి అంజయ్య, గోశిక కరుణాకర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, దొంతగాని పెద్దులు,ధోనూరి నర్సిరెడ్డి,మంగ నరసింహులు, కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు దూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, గాడి శ్రీనివాస్, పోతరాజు జహంగీర్, ర్యకాల శ్రీశైలం, కొల్లూరి ఆంజనేయులు, మునుకుంట్ల లెనిన్, దుబ్బాక జగన్, ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పల్లె మధుకృష్ణ, వడ్డేబోయిన వెంకటేష్ కవిడే సురేష్,వనం రాజు,లావుడియా రాజు,గంటెపాక శివ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల మహిళ గిరిజన డిగ్రీలో ప్రవేశాల కోసం మే5 లోపు దరఖాస్తు చేసుకోవాలి:ప్రిన్సిపల్ శ్రీవాణి.

ఏటూరునాగారం 28 ఏప్రిల్ తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా ఏటునాగారం లో ఉన్న మహిళా గురుకుల గిరిజన డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం మే 5 లోపు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ . డి. శ్రీవాణితెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన గిరిజనేతర విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న బీఎస్సీ బి జెడ్ సి ,ఎంపీసీఎస్ ఎంపీసీ బీఏ(హెచ్ ఇ పి),బీకాం (జనరల్ ) బీ కాం (సి ఎ )ఎం బి జెడ్ సి గ్రూపులలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కొరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు .కళాశాలలో విద్యార్థులకు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ స్పోర్ట్స్ అవకాశాలతో పాటు విద్యా కోర్సులు ఉన్నత విద్యాభ్యాసం కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఫోన్ నెంబర్లను 8332864686,9441884065 సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ప్రారంభించిన జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ గాయత్రీ దేవి



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28 రాయికోడ్ మండల్ సింగీతం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తాత్కాలికంగా అద్దె భవనంలో ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ గాయత్రీ దేవి మరియు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు రాయికోడ్ వీరబద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిషెట్టి పటేల్,సీనియర్ నాయకులు శశికాంత్ పటేల్ సిద్దన్న పటేల్ బస్వరాజు పటేల్ కేదార్ నాథ్ పటేల్ రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విధర్షన్ రెడ్డి,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్ నాయకులు రాజు కురుమ, రఫిక్,సింగీతం మాజీ సర్పంచ్ అంబన్న,బాలయ్య, వీరేశం, వివిధ గ్రామాల పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆటో.. బైక్ యాక్సిడెంట్ లో ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు






బోథ్, ఏప్రిల్ 28,తెలంగాణ పత్రిక : మండల కేంద్రంలోని సాయి నగర్ దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో ఆటో బైక్ ఢీ కొని ఒకరు మృతి చెందినట్లు సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బోథ్ నుండి ధన్నూర్ వెళుతున్న మోటార్ సైకిల్ అదిలాబాద్ నుండి బోథ్ కు వస్తున్న ఆటో ఢీ కొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న ముసుకు రాకేష్ రెడ్డి, ముద్దం రాజు లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు గాయపడ్డ వారిని అంబులెన్సులో బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం నిర్మల్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో ముసుకు రాకేష్ రెడ్డి మరణించినట్లు తెలిపారు.

## గ్రామ యువ నాయకులు దత్తు పాటిల్ జన్మదిన వేడుకలను ఘనంగా

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28 రాయికోడ్ మండల కేంద్రంలో హుల్గెరా గ్రామ యువ నాయకులు దత్తు పాటిల్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని దీవించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ మండల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీమ్ పటేల్ యూత్ ప్రెసిడెంట్ అంజి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కాయితిశంకర్‌కు డాక్టరేట్ అవార్డు ప్రధానం




రాయికల్ ఏప్రిల్ 29(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టటానికి చెందిన కాయితి శంకర్ కు లండన్ లోని మెక్సికో టొలాసా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును యూనివర్సిటీ అధికారులు ఆదివారం మహారాష్ట్ర నాసిక్ రాయల్ హోటల్ లో అందించి ఘనంగా సత్కరించారు కాయితి శంకర్ పాత్రికేయునిగా ,అంబేద్కర్ వాదిగా సమాజం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఉపాధి హామీ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం,కుల వివక్షలకు వ్యతిరేకంగా గత పది సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు చేస్తూ జగిత్యాల జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసినందుకు నిరుపేద సమాజానికి సేవలు చేసినందుకు గాను ఈ అవార్డు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు .కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయడం పట్ల సమతా సైనిక్ ధళ్ నాయకులు మెట్టు దాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డి.లింగన్న మాల,సంజయ్ స్తూరే, ఉయ్యాల శోభన్,కోట శంకర్,నరేందర్, పల్లెరవి,దళిత ఉద్యోగ సంఘాల నాయకులు రాయికల్ అంబేద్కర్ సంఘం నాయకులు చెంగలి గంగాధర్,బాపురపు నర్సయ్య,గుర్రం రత్నాకర్ ,చింతకుంట సాయికుమార్,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి, ,నాయకులు కొంఢ్ర గంగాధర్,చెలిమెల మల్లేశం దామెర రాజయ్య ,బలిజ రాజారెడ్డి, చింతకుంట గంగాధర్,బొల్లం విజయ్ , ,అంబేద్కర్ సంఘాల నాయకులు నర్సాపురం రవీందర్, మార్వాడీ సుదర్శన్,బోయిని అశోక్,ప్రమోద్ మరియు రాయికల్ ప్రెస్ క్లబ్ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శి, ప్రెస్ క్లబ్ జేఏసి నాయకులు తదితరులు అభినందించారు. ఈ అవార్డు అందించిన ,ఇండియా కో ఆర్డినేటర్ రమేష్, బిగాన్ కోర్ డాక్టర్ కట్ట బొమ్మన్ కాయితి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధి దారుడికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



నార్సింగి ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తి శివునూరు మధిర గ్రామమైన సరోజిని నగర్ కు చెందిన మేకల సాయి కిరణ్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా చాంద్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు లబ్ధి దారుడి తండ్రి అయిన మేకల కృష్ణ కు అందజేశారు.ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే రోహిత్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని, పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. చెక్కును మంజూరు చేయించి నందుకు మేకల కృష్ణ ఎమ్మెల్యే రోహిత్, చెక్కు మంజూరుకు సహాయ సహకారాలు అందించిన చాంద్ పాషా, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు, చందూ యాదవ్, షేక్ రుక్కుద్దీన్, మేకల కార్తీక్ యూత్ అధ్యక్షుడు మైలారం సిద్ది రాములు, పాపయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి




తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 28 అశ్వారావుపేట:- శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు నూతన రెవెన్యూ చట్టం భూభారతి పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆర్డీవో డి మధు ,జిల్లా మండల స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం దమ్మపేట మండలం మల్లారం రైతు వేదిక నందు భూభారతి కార్యక్రమంపై గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన రెవెన్యూ చట్టంలోని అంశాలపై వివరణ ఇచ్చారు..

## షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరలకు ఇచ్చిన అక్రమ పట్టాలను రద్దు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28: ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కి షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో 1/59,1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులకు ఇప్పగూడెం (జడ్) ప్రభుత్వ భూమిలో ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల పరిధిలో వలస లంబాడీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు నిలుపుదల చేయాలని చట్ట బద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, కుమ్మ సురేష్, ఎట్టి కన్నయ్య, ఎట్టి సుగుణ, కుర్సం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్గి రాజుకోకుండా జాగ్రత్త పడదాం... సామాజిక కార్యకర్త యారవ సురేష్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28: ఎండాకాలం వచ్చిందంటే అగ్ని ప్రమాద సంఘటనలు భయాందోళనలు కలిగిస్తాయని సామాజిక కార్యకర్త యారవ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన లో తెలుపుతూ వేసవి కాలంలో గాలి, దమ్ము ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని, ఇండ్ల మధ్యలో, ఖాళీ స్థలాల మధ్యలో చెత్త పోసి మంట పెడితే చుట్టుపక్కల గడ్డివాములు ఉంటే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి వచ్చింది అంటే అగ్ని ప్రమాద సంఘటనలు చూస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో ఈ మధ్య జరిగిన గడ్డివాము దగ్ధం చాలా కలచివేసిందని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని మండల, పట్టణ ప్రజలను కోరారు.

## మాల బంజర గ్రామ శాఖ సిపిఎం పార్టీ మాజీ శాఖ కార్యదర్శి సూర్యం మృతి



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక:సుజాత నగర్ మండలం మాల బంజర గ్రామ సిపిఎం పార్టీ మాజీ శాఖ కార్యదర్శి గడిదేసి సూర్యం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి పార్థివదేహాన్నికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ పార్టీ జెండా కప్పి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మద్దెబోయిన గోవర్ధన్ పూలదండ వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కున్సోత్ ధర్మ మాట్లాడుతూ గడదేశి సూర్యం గత 40 సంవత్సరాల నుంచి మన ప్రియతమ నాయకులు అమరజీవి కాసాని అయిలయ్య నాయకత్వంలో అనేక కూలీ పోరాటాలు నిర్వహించడంలో సూర్యం గారు ముందున్నారు పార్టీ చెప్పిన పని తప్పకుండా చేసినటువంటి నాయకుడు సూర్య తుది శ్వాస వరకు పార్టీ తోనే ఉన్న నాయకుడు సూర్య అని ఆయన చనిపోవడం చాలా బాధాకరమని వారికి కుటుంబ సభ్యులు సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాత్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ నర్రా శివరామకృష్ణ కొండె కృష్ణ శాఖ కార్యదర్శి తగరం రమేష్. శాఖ కార్యదర్శి లిక్కి నాగరాజు ప్రముఖ లాయర్ గడిదేసి కాంతయ్య గారు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రాయింగ్ బుక్స్ రీడింగ్ బుక్స్ పంపిణీ...



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో సోమవారం సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో వేసవికాలంలో విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్,రీడింగ్ బుక్స్ ఇవ్వడం జరిగింది,ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ బోట్ల సంపత్, సంఘమిత్ర ఆర్గన సెక్రెటరీ కంతుల శంకర్ నీ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో నవోదయ కోచింగ్, నవోదయ బుక్స్ పంపిణీ చేస్తామని, విద్యార్థులకు ఏ అవసరాలు ఉన్న సాధ్యమైన వరకు నెరవేరుస్తామని, అదేవిధంగా ఈ ఉచిత ట్యూషన్ లను ఇలాగే కొనసాగిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన పెద్ద శివనూర్



మెదక్ జిల్లా చేగుంట మండల్ ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివ నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన చేగుంట ఎంపీ ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద శివనూర్ గ్రామంలో పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నం ఆంజనేయులు ముదం నాగరాజ్ తలారి మహేందర్ అప్పల శ్రీనివాస్ ఎర్ర సిద్ధ రాములు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ సభ్యత్వంతో ప్రత్యేక గుర్తింపు



రాయికల్ ఏప్రిల్ 28(తెలంగాణ ప్రతిక)దేశంలోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, పార్టీలో సభ్యత్వం తీసుకున్న వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని నిజామాబాద్ అడ్ హాక్ కమిటీ సభ్యులు సోమ నారాయణ రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో సభ్యత్వం తీసుకున్న దండుగుల గంగు, దండుగుల మల్లేష్,శివరాత్రి రజిత ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అధిష్టానం ప్రత్యేక గుర్తింపునిస్తుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లారపు రాజేశం,పల్లికొండ రాజేశం,టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు విస్కీ బాటిళ్లా?

# కాంగ్రెస్ కండకావరమా అధికారమదమా?

**- బీఆర్ఎస్ సభ సక్సెస్ పై ఎందుకంత అక్కసు?- వరంగల్ లో బీఆర్ఎస్ జనసునామీతో కాంగ్రెస్ సర్కారులో వణుకు - పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ లవి ఓర్వలేని విమర్శలు- పాలన చేతకాక విపక్షంపై నోరు పారేసుకుంటున్నరు- అవినీతి, అరాచకం కాంగ్రెస్ కవచకుండ లాలు- మీరా అవినీతి గురించి మాట్లాడేది?- పీసీసీ అధ్యక్షుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలి- బీఆర్ఎస్ రజతోత్సవ సభ బ్లాక్ బస్టర్ హిట్- ఇక కాంగ్రెస్, బీజేపీల ఖేల్ ఖతం- సభ జరగకుండా సర్కారు కుట్రలు, కుతంత్రాలు- కాంగ్రెస్ ప్రభుత్వ నక్కజిత్తులను చిత్తు చేసిన గులాబీ సైన్యం- కేసీఆర్ స్పీచ్ తో కాంగ్రెస్ నేతలకు మైండ్ బ్లాక్- ఎన్నికలెప్పుడు జరిగినా ఇందిరమ్మ హింసారాజ్యానికి చరమగీతంమళ్లీ కేసీఆర్ సంక్షేమ రాజ్యానికి ప్రజల స్వాగతంఓరుగల్లుకు వేలాదిగా తరలి వెళ్లిన నిజామాబాద్ జిల్లా ప్రజలుసబ్బండ వర్గాలకు, పార్టీ నేతలు, శ్రేణులకు నా పాదాభివందనాలు- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-28 వరంగల్ - ఎల్కతుర్తి లో నిన్న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో విస్కీ బాటిళ్లే కనిపించాయని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు విస్కీ బాటిళ్లా?. సభా ప్రాంగణమంతా ఇసుకేస్తే రాలనంతగా క్రిక్కిరిసిన లక్షలాది మంది ప్రజలు నీకు కనిపించలేదా?. నీకు కంటి చూపు మందగించిందా?. లేక కాంగ్రెస్ కండకావ రమా?అధికార మదమా? అని ఆయన ఒక ప్రకటనలో నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ సభ సక్సెస్ పై కాంగ్రెస్ కు ఎందుకంత అక్కసు? అని మండిపడ్డారు. వరంగల్ లో బీఆర్ఎస్ జనసునామీతో కాంగ్రెస్ సర్కారులో వణుకు మొదలైందని ఆయన అన్నారు. వరంగల్ సభ ద్వారా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలకు బీఆర్ఎస్ భయాన్ని పరిచయం చేసిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే ఏం చేయాలో తెలియక మతి చలించి పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఓర్వలేని విమర్శలకు దిగి తమ డొల్లతనాన్ని బయట పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. పాలన చేతకాక విపక్షంపై నోరు పారేసు కుంటున్నరని, సీఎం రేవంత్ కు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించే స్థాయి లేదని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అరాచకం కాంగ్రెస్ కవచకుండలాలని ఆయన ఎద్దేవా చేశారు. అలాంటి కాంగ్రెస్ అవినీతి బురదమడుగులో మునిగితేలుతున్న మీరు కేసీఆర్ ఫ్యామిలీని ఆడిపోసుకుంటున్న తీరు చూస్తుంటే వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు పోయినట్టుందని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. పీసీసీ అధ్యక్షుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా వరంగల్ -ఎల్కతుర్తి లో నిన్న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ హిట్ అని జీవన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక కాంగ్రెస్, బీజేపీల ఖేల్ ఖతం అని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన వ్యాఖ్యా నించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సంబురం అనగానే కాంగ్రెస్ పార్టీ కండ్లలో నిప్పులు పోసు కుందని, వరంగల్ సభ జరగకుండా సర్కారు పెద్దలు కుట్రలు, కుతంత్రాలు చేశారని ఆయన మండిపడ్డారు. అడుగడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు విధించారని, సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి వచ్చే దాదాపువెయ్యికి పైగా వాహనాలను హుస్నాబాద్ దాటిన తర్వాత కొత్తపల్లి నుండి యూ టర్న్ చేసి తిరిగి వెనక్కి మళ్ళించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ల పేరుతో స్వయంగా పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపడం సర్కారు దమననీతికి నిదర్శనమని ఆయన ధ్వజ మెత్తారు. ఆర్టీవో స్థాయి అధికారులను అడుగడు గునా పెట్టి వాహనాలు చెక్ చేయించారని, స్కూల్ బస్సులు అద్దెకిచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారని జీవన్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపన్నాగాన్ని, సహాయ నిరాకరణ తో సభను విచ్ఛిన్నం చేసే కుట్రను తెలంగాణ ప్రజలు అడ్డుకున్నారని ఆయన అన్నారు. సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సభ జరగకుండా చేయాలన్న కాంగ్రెస్ సంకుచిత బుద్ధి తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల ముందు పారలేదన్నారు. తండోపతండాలుగా తరలివచ్చిన సబ్బండ వర్గాలు, బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ జెండా పవర్ చూపించారని జీవన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్



ప్రభుత్వ నక్కజిత్తులను, అప్రజాస్వామిక ఎత్తుగడలను గులాబీ సైన్యం చిత్తుచేసి వరంగల్ పోరుగడ్డకు పోటెత్తిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ స్పీచ్ తో కాంగ్రెస్ నేతలకు మైండ్ బ్లాక్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలెప్పుడు జరిగినా ఇందిరమ్మ హింసారాజ్యానికి ప్రజలు చరమగీతం పాడటం, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సంక్షేమ రాజ్యానికి స్వాగతం పలకడం ఖాయమని వరంగల్ సభ చాటి చెప్పిందని ఆయన అన్నారు. ఓరుగల్లుకు వేలాదిగా తరలి వెళ్లిన నిజామాబాద్ జిల్లా ప్రజలకు, సబ్బండ వర్గాలకు, పార్టీ నేతలు, శ్రేణులకు నా పాదాభివందనాలు అని పేర్కొన్న జీవన్ రెడ్డి రజతోత్సవ సభ విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి మనిషిలో మానవత్వం, ఔదర్యం అనే కొన్ని విలువలు ఉండాలి

**- శిరీష (యుఎస్ఏ)**

కల్లూరు, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):ప్రతి మనిషిలో మానవత్వం, ఔదర్యం అనే కొన్ని విలువలు ఉండాలని శిరీష (యుఎస్ఏ) అన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు ఆఫీస్ నందు జరిగిన లబ్ధిదారుల పరిచయ కార్యక్రమంలోముఖ్య అతిథిగా శిరీష (యుఎస్ఏ), వారి తండ్రి శివప్రసాద్, గౌరవ అతిథిగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ పాల్గొన్నారు. పరిచయ కార్యక్రమంలో శిరీష మాట్లాడుతూ మనం పుట్టుకతో ఏమి తీసుకు రాలేదు వెళ్ళేటప్పుడు ఏమి తీసుకుపోలేము, ఎంత సంపాదించినా తినగలిగినంత మాత్రమే తింటాము, మిగిలిన దాన్ని ఆకలితో ఉన్నవారికి పెట్టాలి, నా అభిప్రాయం ప్రకారం ఎంత సంపాదించాము అని కాదు సమాజానికి మనవంతు ఎం చేశాము అనేది ముఖ్యం అన్నారు. అతితక్కువ సమయంలో ఇంత మందికి సహాయం అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. సహాయం చేయటం ఒక ఎత్తు, ఆ సహాయం ఆపదలో ఉన్నవారికి అందించటం చాలా ముఖ్యం, అలాంటి వారికి ఆర్థిక సహాయాన్ని అధించే విదంగా తోడ్పడిన వరకా రామారావుకి మా అభినందనలు అని అన్నారు. అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ ఒక వేదిక, ఈ వేదిక ఉద్దేశ్యం సమాజంలో చదువుకునే టాలెంట్ ఉన్న వ్యక్తులు వారి ఆర్థిక పరిస్థితి వారి చదువుకు అడ్డంకి కాకూడదు, అలా ఎవరైతే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారికి మా స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందిస్తుంది అన్నారు. ఈ 2024-25 సంవత్సరం దాదాపు 40 మందికి సహాయం అందించటం జరిగిందని, వచ్చే ఏడాది 2025 - 26 సంవత్సరానికి మెడిసిన్, ఐఐటి, ఎన్ఐటి, ఉన్నత చదువులు చదువుకునే మరో 100 మందికి ఆర్థిక సహాయం అందిస్తామని మా స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున హామీ ఇస్తున్నాము అన్నారు. ఇంకో విషయం ఏంటంటే సహాయం




పొందిన వారు తిరిగి సమాజానికి మీరు కూడా మానవత్వంతో సేవ చేసే గుణం కలిగి ఉండాలి అని సూచించారు. మేము సహాయం చేయగలిగిన వారిమీ మాత్రమే, కానీ దాన్ని నడిపించే సేవా భావాలు కలిగివున్న వ్యక్తి వరకా రామారావు మాకు దొరికినందుకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. లబ్ధిదారులు సహాయం అని వచ్చిన వెంటనే వారి ఆర్థిక పరిస్థితిని ఇంటికి వెళ్లి తెలుసుకొని మాకు కళ్ళకు కట్టినట్లుగ వారి సమాచారాన్ని మాకు అందించటం వలన ఇంతమందికి సహాయాన్ని అందించాము, ఇది కేవలం రామారావు, వాలంటీర్లు వలన మాత్రమే సాధ్యమైందని తెలిపారు. రానున్న కాలంలో కల్లూరును ఉద్యోగుల హబ్‌గా తయారు చేయాలని శ్రీవ్యాల్, వరకా రామారావు లకి సూచించారు. దానికి మా సహాయ సహకారాలు మీకు ఎప్పుడు ఉంటాయని చెప్పారు. లబ్ధిదారులు ధాతల దాత్రుత్వానికి హర్షాన్ని వ్యక్తం చేస్తూ ధాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, మేక రాజేష్, రామ్మోహన్, ఉబ్బన నాగరాజు, బివి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

## భూ సమస్యలు ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం వరం

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28 :సామాన్యులకు చట్టాలు అనుకూలంగా ఉండాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూభారతి చట్టం రైతులకు వరం అన్నారు.భూభారతి పై రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని,భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.భూభారతి చట్టంలో వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తూ భద్రత నిచ్చేందుకు ప్రభుత్వం



అనేక అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూభారతి చట్టం రైతుల భూములకు భరోసా కల్పిస్తుందన్నారు.ధరణిలో పరిష్కారం కాని భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు.ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే ప్రతి ఒక్కరి భూమికి రానున్న రోజుల్లో ప్రభుత్వం భూధార్ కార్డులు అందిస్తుందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి అధికారులు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను సులభతరంగా పరిష్కరిస్తారని అన్నారు.ఇక పై భూ సమస్యలనేవి ఉండవని అన్నారు.ప్రభుత్వం రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి రెండు అప్పీల్ వ్యవస్థ ఉంటుందని ఆర్డీఓ పరిధిలో కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించుకునేందుకు ఈ చట్టం లో అవకాశం ఉ ందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి, సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభతో ముధోల్ కాంగ్రెస్లో మరోసారి బయటపడ్డ వర్గ విభేదాలు...

**- సోషల్ మీడియా వేదికగా మాజీ ఎమ్మెల్యే మిట్టల్ రెడ్డిని విమర్శిస్తున్న నారాయణరావు పటేల్ వర్గీయులు - బీఆర్ఎస్ సభకు కాంగ్రెస్లో వర్గపోరుకు లింక్ ఏంటి?!?**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం (కుబీర్) ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ముధోల్ నియోజకవర్గం లో మాత్రం వర్గ పోరు ఏమాత్రం తగ్గటం లేదు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో గత లోక్సభ ఎన్నికలకు ముందు విట్టల్ రెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఇక అప్పటికే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ తో వర్గ పోరు మొదలైంది. మొదట్లో కాంగ్రెస్లోకి విట్టల్ రెడ్డి రాకను నారాయణరావు పటేల్ వర్గీయులు వ్యతిరేకించకపోవటంతో అంతా బాగానే ఉంది అనుకున్నారు. కానీ రోజు రోజుకు విట్టల్ రెడ్డి పార్టీలో పెత్తనం చెలాయించేలా ప్రవర్తించడంతో పాటు ఆయన వర్గీయులకు మాత్రమే నామినేటెడ్ పదవులు వచ్చేలా కృషి చేయడంతో ముందు నుంచి పార్టీలో ఉన్న నారాయణరావు పటేల్ వర్గీయులు ఒక్కసారిగా అగ్గిమీద గుగ్గిలమయ్యారు. విట్టల్ రెడ్డి పార్టీలో చేరి చిచ్చు పెడుతున్నారు అంటూ మండిపడ్డారు. దీంతో పార్టీ అధిష్టానం సూచనలతో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిరిచ్చినట్టు వార్తలు రావటంతో అందరూ సైలెంట్ అయిపోయారు. ఇటీవల కొన్ని సమావేశాల్లో కూడా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొనడంతో అంతా స్తబ్దుగా ఉంది అనుకుంటున్న తరుణంలో... మొన్న బీఆర్ఎస్ నిర్వహించిన వజ్రోత్సవ సభతో మళ్లీ ముధోల్ కాంగ్రెస్ లో వర్గ పోరు తెరమీదకు వచ్చింది. అసలు బీఆర్ఎస్ నిర్వహించిన సభకు ముధోల్ కాంగ్రెస్ లో వర్గ పోరుకు సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం... ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా చేపట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామస్థాయి నుండి ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేయడం జరిగింది.




ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణ కోసం ఎంపిక చేయడం జరిగింది. ఇందిరమ్మ కమిటీల్లో ఆయన వర్గీయులకు సైతం స్థానం కల్పించుకున్నారు విట్టల్ రెడ్డి. ఇంతవరకు అంతా బాగానే ఉన్నప్పటికీ కథ ఇక్కడే అడ్డం తిరిగింది. ఇక మొన్న బీఆర్ఎస్ వజ్రోత్సవ సభ నిర్వహించడంతో ఆ సభకు విట్టల్ రెడ్డి సిఫారసు చేసిన ఇందిరమ్మ కమిటీలోని సభ్యులు సైతం బిఆర్ఎస్ కండువా కప్పుకొని హాజరవ్వడం జరిగింది. దీంతో ఒక్కసారిగా ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి తీరుపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. విట్టల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకే వెన్నుపోటు పొడుస్తున్నారంటూ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పరోక్షంగా బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ సోషల్ మీడియా వేదికగా అధిష్టానాన్ని కోరారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

## 111 ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుడిసె వాసులకు న్యాయం చేయాలి

**- గుడిసె వాసులపై తప్పుడు సమాచారంతో కేసులు పెట్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి -డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్**



నర్సంపేట ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ కా లనీ 111 ప్రభుత్వ భూమిలో దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారు గుడిసెలు వేసుకున్న స్థలమునం సందర్శించిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు. అనంతరం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి గణిపాక అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న దళితుల మీద గూర్రపు రమాదేవి తప్పుడు సర్వే నెంబర్లతో వారిపై కేసు పెట్టిన బైరుభవాని పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ఇమ్మడి బాబు డిమాండ్ చేసారు. ఎన్టీఆర్ నగర్లో 111 ప్రభుత్వ భూమి లో సుమారు 500 మంది గుడిసెలు వేసుకుంటే ఆ భూమి మాది అంటూ గుర్రపు రమా దేవి రెవెన్యూ అధికారులకు తప్పుడు సర్వేనెంబర్ ఇచ్చి గుడిసె వాసులపై కేసులు పెట్టించి వారిని కటకటాల పాలు చేసిన గుర్రపు రమాదేవి భైరు భవాని మాటలు నమ్మి తప్పుడు సమాచారం ఇచ్చిన111 ప్రభుత్వ భూమిని రెవెన్యూ వాళ్లు సర్వే చేసి తప్పుడు సమాచారం ఇచ్చి న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిబిఆర్పి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఆర్పి డివిజన్ మహిళా కమిటీ అల్లం రాజక్క గండికోట సమ్మక్క డిబిఆర్పి నర్సంపేట మండల ఇన్చార్జి కొలెపాక మొగిలి బాదావత్తు సక్రు పిట్టలేలేంద్ర ముని గాల దేవయ్య మాలోతు విజయ్ దామెర యెల్ల బాయ్ డి సి బాబా దామెర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరలకు ఇచ్చిన అక్రమ పట్టాలను రద్దు చేయాలి

**ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28 ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కి షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో 1/59,1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులకు ఇప్పగూడెం (జడ్) ప్రభుత్వ భూమిలో ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల పరిధిలో వలస లంబాడీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ



పత్రాలు నిలుపుదల చేయాలని చట్ట బద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, కుమ్మ సురేష్, ఎట్టి కన్నయ్య, ఎట్టి సుగుణ, కుర్సం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య నగర్ రెసిడెన్షియల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మోడల నరసింహసాగర్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 28, (తెలంగాణ పత్రిక) శేర్లింగంపల్లి మండలం గచ్చిబౌలి పరిధిలో అంజయ్య నగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఎన్నికలు తేదీ 27.04.2025 (ఆదివారం)నాడు అంజయ్యనగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించడం జరిగింది. ఈ అసోసియేషన్ ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థి మోడల నరసింహసాగర్, (బాణం గుర్తు) తన సమీప అభ్యర్థి ఇనాయతు ల్లాఖాన్ పై196 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించారు ఈ ఎన్నికలలో మొత్తం పోలైన ఓట్లు 660 గెలుపొందిన అభ్యర్థి మోడల నరసింహసాగర్,కి పోలైన ఓట్లు 428, ఈ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థికి పోలైన ఓట్లు 232 ఈ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో మన సాధారణ ఎన్నికల మాదిరిగా నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థి మోడల నరసింహసాగర్, కి కాలనీ ప్రముఖులు, కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు 1) మోడల నరసింహ సాగర్, (అధ్యక్షులు) 2) ప్రవీణ్ గుప్త (జనరల్ సెక్రెటరీ) 3) ఆత్మారావు (ట్రెజరర్) గెలుపొందారు..

## కొత్తపల్లిలో డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28: కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి సంఘ చైర్మన్ సంఘ సభ్యులు అందరు కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి అంగరంగ వైభవంగా అలంకరించి వీధుల గుండా డీజే ఆటపాటలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పుప్పల దత్తాత్రి ఉపాధ్యక్షులు గంగారం కార్యదర్శి సాయిలు సభ్యులు గణేష్ దేవదాస్ గ్రామ పెద్దలు మాజీ సంఘ అధ్యక్షులు నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక సభలకు వేదికా నిలిచిన వరంగల్‌సభ

### మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం – సోమవారం రోజు మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... 60 సంవత్సరాల తెలంగాణ కలను సహకారం చేసింది కే సీ ఆర్ దేశంలోనే తెలంగాణ ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపింది కే సీ ఆర్ లక్షలాదిగా వచ్చిన ప్రజలు... సభను విజయవంతం చేసిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు..25 సంవత్సరాల బీ ఆర్ ఎస్ పార్టీని.... కే సీ ఆర్ ను మూడు భాగాలుగా చూడ వచ్చు..ఒకటి 14 ఏండ్ల పాటు తెలంగాణ అంతా తిరిగారు.... ఆణువణువూ క్షుణ్ణంగా తెలుసు కున్న వ్యక్తి..రెండు.... 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ను అన్ని రంగాల్లో దేశాన్ని అగ్రభాగాన నిలపడం జరిగింది. మూడు.... ఇప్పుడు 16 నెలలో ప్రజల తరపున ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం. కే సీ ఆర్ కి ప్రజల కష్టసుఖాలు తెలిసిన కాబట్టే ఆడపిల్లలకు పెళ్లి బాధ్యత ఎంత ముఖ్యమో తెలుసు కనుక కల్యాణ లక్ష్మి పథకం..సభ కు ప్రజలు సైకిల్ పై ఎడ్ల బండ్ల పై పాదయాత్ర గా, ఆటోలలో వచ్చి విజయవంతం చేశారు..మీడియా మిత్రులు కూడా అన్ని రకాల ప్రసార మధ్యమాలలో విజయవంతంగా ప్రచారం చేశారు.... అందరికి కృతజ్ఞతలు..మేనిఫెస్టో లో పెట్టని సంక్షేమ పథకాలు అమలు చేశాము..ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర విజయవంతంగా పోషిస్తాము.. వరంగల్ జిల్లాలో ఈ సభ ను పెట్టడం.. అక్కడి రైతులు సభ కు సహకకరించిన 1200 ఎకరాలు ఇచ్చిన వారికీ ప్రత్యేక ధన్యవాదములు.. ఈ సభలో ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే మ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... చారిత్రాత్మక సభలకు వేదికగా వరంగల్ నిలిచింది... సభ సక్సెస్ చేసిన అందరికి కృతజ్ఞతలు.. సభ ను విఫలం చేయాలనీ చూసిన రేవంత్ ప్రభుత్వానికి... చెప్పపెట్టు గా విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు.సభ ను విజయవంతం అయ్యింది... దీనికి దేవుని ఆశీస్సులు ఉన్నాయి.. నిన్న ఎన్నడూ కూడా డ్యూటీలు చేయని ఆర్టీవో లు నిన్న రోడ్ల పై డ్యూటీ లు చేసి చెకింగ్ లు చేశారు...స్కూల్ బస్సులకు ఫైన్ లు వేయటం... వరంగల్ స్కూల్ యజమానులు స్వచ్ఛందంగా... బస్సులు ఇస్తే వారికీ ఇబ్బందులు చేశారు..ప్రజలను చెకింగ్ పేరుతో నడిపించారు... నా నియోజకవర్గం లో ఒక్క స్కూల్ యజమాని బస్సు ఇవ్వకుండా చేశారు అంటే ఎంత ఇబ్బంది పెట్టారో చూడండి..కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు సభ లు పెడతారు... కానీ ఇలా చెడగొట్టే పని చేయటం కరెక్ట్ కాదు..బీ ఆర్ ఎస్ పార్టీ ఏనాడూ ఎవరు సభ పెట్టుకున్న ఇబ్బంది పెట్టలేదు...ఒక మాట చెప్పాలంటే పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారు... 2000 మంది పోలీసులను ఇస్తా అని చెప్పి మోసం చేశారు.. 500 మంది పోలీసులను కూడా ఇవ్వలేదు..వరంగల్ రోడ్డు వెంట మేము ట్రాఫిక్ డ్యూటీ చేశాము.ఇప్పుడు మీరు చేసే డ్యూటీ అధికార పార్టీ కోసమేనా.... సాయంత్రం 5 గంటల వరకే ట్రాఫిక్ జాం అయ్యింది... పోలీసులు మా ఫోన్ లు కూడా లిఫ్ట్ చేయలేదు... సెట్ లో చేప్పమని అన్న కూడా స్పందన లేదు... పోలీసులు ఎక్కడ కూడా డ్యూటీ చేయలేదు... సభ వద్దకు వచ్చే జనాలను కట్టడి చేశారు... ఆపారు... సభ వేదిక వద్ద ఇద్దరు మహిళా కానిస్టేబుల్ లు ఒక హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు..2000 మంది పోలీసులకు డబ్బులు కట్టాం... మేము సీ సీ కెమెరాలు పెట్టాము... పోలీసులు ఎక్కడ ఏ డ్యూటీ చేశారు... చూశాము...ప్రజలు బారికేడ్ లు తన్నుకొని వచ్చి ఇబ్బందులకు గురి చేశారు... అంటే పోలీసుల వైఫల్యం చూడవచ్చు.. రైతులు మాకు బ్రహ్మండంగా సపోర్ట్ చేశారు. వారికీ కృతజ్ఞతలు..పొంగులేటి, సీతక్క, జూపల్లి వాళ్ళు కే సీ ఆర్ సభ పూర్తి అయ్యి 5 నిమిషాలు కాకముందే ప్రెస్ మీట్ పెట్టారు... సిగ్గుండాలి...మేము పార్టీ పుట్టిన రోజు సభ పెట్టుకుంటే దానిలో కూడా వ్యతిరేకం మాట్లాడటం సిగ్గు ఉండాలి భవిష్యత్తు లో మీ పరిస్థితి ఏంటో తెలుసుకోండి... ఒక మంత్రి అంటాడు.. మేము కుట్ర చేస్తే అంత జనాభా వస్తారా అని... జనాలు రాలేదు అని మరొకరు అన్నారు... వారిలో వారికే పొంతన లేదు... రైతుల అనుమతి తీసుకున్న సభ కు సంబంధించిన 1210 ఎకరాల భూమిలో మీ హోల్డింగ్ లు పెట్టడం సిగ్గు శరం ఉండాలి... సభ విషయం లో అధికారులకు ఫోన్ లు చేసి హుకుం జారీ చేశారు... బుద్ధి ఉండాలి... ఫారెస్ట్ అధికారులకు 200 ఎకరాల్లో చెట్లు కొట్టామని కంప్లైంట్ చేశారు... ములుగు రోడ్ వద్ద బస్సుల్లో వెళ్తున్న వారిని ఆర్టీవో వాళ్ళు ఆపి ఎండలో నిల్చోబెట్టారు... టోల్ గేట్ ల వద్ద కావాలని ఆపారు... కారకులు నాకు దొరకలేదు లేదంటే కొట్టుడే ఉండు... మేము ఎక్కడ ఈ విధంగా ఎవరి కి ఇబ్బంది చేయలేదు. .ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సందడి... 120 ఎకరాల్లో సభ ఏర్పాటు చేశాము.. కే సీ ఆర్ సూచనలతో సభను నిర్వహించాం...సభ కోసం రైతులు భూములు ఇచ్చారు.ప్రభుత్వం మేము పర్మిషన్ కోసం అప్లై చేసి 10 రోజులు గడిచినా పర్మిషన్ రాలేదు... పర్మిషన్ ఇవ్వకుంటే కోర్టు ద్వారా పర్మిషన్ తెచ్చుకున్నాం. సభ నిర్వహణలో పోలీసుల సహకారం (2000 మంది పోలీసుల కోసం) కోసం కమిషనర్ గారు డబ్బులు కట్టించున్నారు.. కానీ 200 మంది కూడ పోలీసులు రాలేదు... మేము బారికేడ్ లు పెట్టమని చెప్పిన దగ్గర కాకుండా వారు ఎక్కడెక్కడో పెట్టి మమ్ములను ఇబ్బందులకు గురి చేశారు..సాధారణంగా ఆర్టీవో వాళ్ళు ఆదివారం డ్యూటీ చేయరు... కానీ నిన్న ఆదివారం అయినా రోడ్డు పైకి వచ్చి డ్యూటీ చేశారువరంగల్ లో భూపాలపల్లి లో ఎన్నడూ లేని విధంగా జాబ్ మేళా... బస్సులు పెట్టి... భోజనం పెట్టారు...మా సభ ను ఫెయిల్ చేయాలనీ.. కానీ జనం తరలి వచ్చారు కావాలని హసన్ పర్తి వద్ద ట్రాఫిక్ జాం చేస్తే అక్కడి నుండి ప్రజలు నడుచుకుంటూ వచ్చారు.. కోట్ల మంది చూసే క్రికెట్ కూడా కాదు అనుకొని నిన్న కే సీ ఆర్ ని టీ వీ లలో చూశారు..విలేకరులకు మీకు భోజనాలు ఏర్పాటు చేసిన కూడా పోలీసులు ఏవి రాకుండా చేశారు.. సభకు సహకరించి రైతులు భూములు ఇచ్చారు...వారికోసం కాలువలు, రోడ్లు అన్ని సెట్ చేసే బాధ్యత మాదే... మీ పొలాల గట్లు కూడా మేము చూసుకుంటాం.. సతీష్ బాబు కి, వారి క్యాడర్ కు ప్రత్యేక ధన్యవాదాలు... వాలంటీర్ గా పని చేసిన వారికీ, ఇతరు లకు అందరికి వ ధన్యవాదములు... కే సీ ఆర్ మీద ప్రేమను ఈ విధంగా చూపించిన అందరికి ధన్యవాదములు...ఏ ఒక్క పోలీస్ సహకరించకున్న మా కార్యకర్తలు కష్టపడి ఏ ఒక్క ఇబ్బంది లేకుండా పని చేసిన అందరికి ధన్యవాదములు... ఇంట్లో ఫంక్షన్ చేసిన కొన్ని పొరపాట్లు జరుగుతాయి... ఇక్కడ కూడా కొన్ని పొరపాటు జరిగితే క్షమించాలి..

## ఆక్యూపంక్చర్ థెరపీలో మరో ముందడుగు

### సుగుణారావు కి పలువురి అభినందన



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ స్థానం సంపాదించుకున్న హీలర్. సుగుణా రావు మరో సర్టిఫికెట్ అందుకోవడంతో, ఆయనను పలువురు అభినందించారు. సికింద్రాబాద్లోని వెస్ట్ మారేడుపల్లి మహర్షి యోగ సెంటర్లో, ఆదివారం ప్రముఖ ఆక్యుపంచరిస్ట్, ట్రైనర్, డా.రవీందర్ రాజు ఆధ్వర్యంలోని స్పర్శ ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెస్సర్ %డ% యోగ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎక్స్ట్రా ఆర్డినరీ వెస్సెల్స్' (ఇ.ఒ.వి) కోర్సును పూర్తి చేసి సర్టిఫికెట్ అందుకున్న, కొత్తగూడానికి చెందిన ప్రముఖ హీలర్ జి.సుగుణారావును పలువురి అభినందనలు అందుకున్నారు. అభినందించిన వారిలో ప్రముఖ ప్రకృతి కవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమ వ్యవస్థాపకులు జయరాజు, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, స్టెప్ తెలంగాణ మేనేజర్ డా. బత్తుల కృష్ణయ్య, మన్ కి బాత్ మొక్కలరాజశేఖర్, నవభూమి పత్రిక స్టేట్ బ్యూరో తుమ్మలపల్లి ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, ఎ .జి. ఎం గోనె శ్రీకాంత్, ఖైరో ప్రాక్టర్ కమలరాణి , కృతి ఆశ్రమం సభ్యులు కేహెచ్ ప్రసాద్, డాక్టర్ వెంకట్, సాగర్, శంకర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, అంబేద్కరిస్ట్ తుంపురు శివ లు ఉన్నారు ఈ కోర్సు ద్వారా ఒరిజినల్ ఛీ, రెంటల్ ఎనర్జీ, కిడ్నీ ఎనర్జీ, మింగ్ మెన్, ఇన్ వెజిల్స్, యాంగ్ వెజిల్స్, లోయర్ బ్యాక్ పెయిన్, నీ డయగ్నోసిస్, ఫింగర్ డయాగ్నోసిస్, టోనిఫికేషన్స్, సెడేషన్స్ ల పై ట్రీట్మెంట్స్ పద్ధతులను నేర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన అందరికీ సుగుణ రావు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

#### అధికారుల అలసత్వం,లోకల్ ఎమ్మెల్యే ల రాజకీయాలతో: పేద ప్రజలకు శాపం

## అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూమ్స్ అందక






సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక : అధికారుల అలసత్వం,లోకల్ ఎమ్మెల్యే ల రాజకీయాలతో వెస్ట్ మారేడ్ పల్లిలో అక్రమంగా డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లలో ఉంటున్న వారిని అధికారులు ఖాళీ చేయించారు.ఓల్డ్ మారేడ్ పల్లి లో మొత్తం 22 బ్లాకుల్లో 468 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం నిర్మించింది. ఇందులో తొలివిడతగా 2022లో 273 మందికి ఇళ్లను కేటాయించింది. 49 మంది అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అక్రమించి నివాసం ఉంటున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం అందగా. కలెక్టర్ ఆదేశాల మేరకు ఓల్డ్ మారేడ్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద అధికారులు ఎంక్వైరి నిర్వహించారు. ముందస్తు భద్రత కోసం భారీగా పోలీసు బలగాలు, అగ్నిమాక వాహనాలు,ఆంబులెన్స్ లను సిద్ధంగా ఉంచారు. సికింద్రాబాద్ ఆర్డీఓ సాయి రామ్ ఆధ్వర్యంలో అధికారులు ఎంక్వైరీ చేసి 16 ఇళ్లకు తాళాలు వేశారు. మిగతా వారి పేర్లు రెండో విడత లబ్ది దారుల జాబితో ఉన్న నేపథ్యంలో త్వరలోనే వారికి ఇళ్ల కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ ఆర్డీ ఓ సాయి రామ్ పేర్కొన్నారు.15 రోజుల్లోనే ప్రక్రియ పూర్తి మొత్తం 190కి పైగా ఇళ్లను లబ్దిదారులకు అందేలా చూస్తామన్నారు. మొండా మార్కెట్ కార్పొరేటర్ దీపక మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలు కావస్తున్నా ఇంకాతొలివిడద లబ్దిదారుల జాబితా విడులై మూడేళ్లు కావస్తున్నా ఇప్పటికీ రెండో విడత ఇళ్ల కేటాయింపు జరగకపోవటం పట్ల అసహనం లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఉత్తరమండలం డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ పర్యవేక్షణలో భారీ గా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## తొర్రూర్ లో వరి దాన్యం కొనుగోలు కేంద్రం -ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి



తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):–తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ లో జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని,పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కర్ చారి,మండల మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాదిరెడ్డి,ప్యాక్స్ చైర్మన్ చామ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,డీసీఎంస్ అధికారులు,నాయకులు ముత్యాల రాజశేఖర్,సంరెడ్డి బలవంత్ రెడ్డి,అనీల్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

#### కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

### 60 లక్షల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



రాయికోడ్ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక ) కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు మంచి వరం లాంటిదని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జి అంజయ్య పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదికలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, తాసిల్దార్ విజయ్ కుమార్, ఇతర నాయకులతో కలిసి 60 మంది లబ్ధిదారులకు 60 లక్షల 60 వేల తొమ్మిది వందల అరవై రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్సోమవారం రాయికోడ్ లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, సి డి సి మాజీ చైర్మన్ శశికాంత్ పాటిల్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం యేసయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్,బాషిత్ పటేల్, ఆర్ రాజు, భీమేష్, ఎం శివకుమార్, డాక్టర్ వెంకటేశం,ఎండి రఫీక్, డైరెక్టర్ జీ విఠల్, ఒగ్గు శ్రీనివాస్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్స్ లను జారీ చేయాలి

### వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఏప్రిల్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం గ్రామంలో, వికలాంగుల, వృద్ధుల గ్రామ అధ్యక్షుడు కార్యదర్శి బొద్దుల బిక్షపతి, బొల్లం లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మానుకోట జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై, వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో వికలాంగులకు, వృద్ధులకు ఎలాంటి న్యాయం జరగలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై, ఓట్లు వేసి అధికారాన్ని ఇచ్చి, రేవతి రెడ్డి ని సీఎంగా ప్రజలు చేశారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన వివిద ప్రభుత్వ శాఖల్లో చేయూత పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వివిధ రకాల పింఛన్ల దారులు దరఖాస్తులు చేసుకున్నారు. నేటికీ మంజూరు కాలేదు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి పై ఎంతో నమ్మకంతో, ఎన్నో ఆశలు పెట్టుకొని, తెలంగాణ ప్రజలు, కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో చెప్పిన విధంగా పెంచి, కొత్త పెన్షన్ల కోసం సైడ్ ఓపెన్ చేసి, కొత్త పెన్షన్ లు మంజూరు చేసి, అర్హులైన అందరికీ కొత్త పెన్షన్లు అందే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, మానుకోట జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు.

## విద్యార్థిని అభినందించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి పూర్తి చేసి ఇటీవల విడుదలైన ఫలితాల్లో 1000 మార్కులకు గాను 969 మార్కులు సాధించి టాపర్గా నిలిచిన కృష్ణవేణికి, సంగారెడ్డి జిల్లా వాసులు అభినందనలు తెలిపారు. అలాగే టాపర్గా నిలిచిన కృష్ణవేణికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అభినందించారు. సంగారెడ్డిలో నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రి కృష్ణవేణి ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో శాలువతో అభినందించి స్వీట్లు తినిపించి సత్కరించారు. అమ్మాయిలు టాపర్లుగా నిలవడం సంగారెడ్డి జిల్లాలోని ఎక్కువ ఉన్నారని వారు తెలిపారు. ఇలా స్త్రీలు విద్యార్థినిలు ముందంజలో వెళ్తుంటే అందరికీ సంతోషంగా ఉంటుందని విద్యార్థులకు అందరికీ టాపర్లకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు మునుముందు కలెక్టర్గా ,డాక్టర్లుగా ఎదగాలని ఆమె సూచించారు.

## కవులు సామాజిక చైతన్యపు రచనలు చేయాలి జిల్లా ఎస్పీ



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక: జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తికి చెందిన ప్రముఖ పద్య కవి ఆకుల శివరాజలింగం రచించిన కొన్ని పుస్తకాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ చదివి పరవశించి ఆనందంతో కవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాహిత్యం సమాజ హితాన్ని కోరుతుంది కాబట్టి కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని కోరారు. ఆకుల శివరాజలింగం దాదాపు మూడున్నరు దశాబ్దాలపాటు హిందీ భాషోపాధ్యాయులుగా పనిచేశారని తన విశ్రాంత సమయంలో అటు విద్యార్థులకు ఉపయోగపడే రచనలే గాక తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో చక్కటి రచనలు చేశారని కొనియాడారు. సంగీతంలోను మంచి ప్రవేశమున్న ఆయన పలు భజన కీర్తనలు,హరికథలు రాసి తెలంగాణ వాగ్గేయకారుడుగా బెంగుళూరు తెలుగు సంఘం వారిచే అవార్డ్ ను అందుకున్నారని తెలిపారు. ఆకుల శివరాజలింగంను స్పూర్తిగా తీసుకొని వర్తమాన కవులు రచనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఉమామహేశ్వర భజన మండలి సభ్యులు, టి.వెంకట్ రాములు, వై.నగేష్ యాదవ్, నరేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### 25 ఏళ్ళ బిఆర్ఎస్ రజతోత్సవ సభసూపర్ డూపర్ గ్రాండ్ సక్సెస్

# తెలంగాణాకు రక్ష బిఆర్ఎస్‌యే

**- నిన్న జరిగిన సభ సమ్మక్క సారక్క జాతర,మహాకుంభ మేళాను తలపించింది- తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ కు కేసీఆర్ భరోసా అని జనాలకు అర్థం అయ్యింది- ఓర్వలేక నే కాంగ్రెస్ మంత్రులు సభ పై అవాకులు చెవాకులు- 420హామీలతో గద్దెనెక్కిన మీ కాంగ్రెస్ ప్రభుత్వం పై జనం తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి- చొప్పదండి నియోజకవర్గం నుండి సభకు వేలాది గా తరలి వచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు:సుంకె రవిశంకర్‌మాజీ ఎమ్మెల్యే**

గంగాధర తెలంగాణ పత్రిక 28 ఏప్రిల్: చొప్పదండి నియోజకవర్గం కేసీఆర్ సారథ్యంలో నిన్న జరిగిన బిఆర్ఎస్ రజోత్సవ సభకు చొప్పదండి నియోజకవర్గం నుండి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు రాత్రంతా కేసీఆర్ గారి ప్రసంగం, ఆ జన ప్రభంజనం, అయిన మాట్లాడుతున్నప్పుడు ప్రజల్లో వచ్చిన స్పందన తెల్లవారిందాకా జనం కళ్ళల్లో ఇంకా మెదులుతూనే ఉన్నాయి.. సమ్మక్క సారక్క జాతర,మహాకుంభమేళాను తలపించే జన సందోహం నడుమ కేసీఆర్ ఇచ్చిన అద్భుత సందేశం,కార్యకర్తలకు ఇచ్చిన గొప్ప ధైర్యం, మనసులో మెదులుతున్నాయి. ఎండను సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన జనం చూస్తుంటే కేసీఆర్ గారి పై ప్రజల్లో ఎంత విశ్వాసం ప్రేమ ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కెసిఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప శక్తి అని మరో మారు రుజువయ్యింది. ఆయన ఒక్క పిలుపునిస్తే తెలంగాణ కదిలింది. సబ్బండ జనాలు కేసీఆర్ పేరు కీర్తిస్తుంటే సంతోషంతో మది పులకించింది.. ప్రత్యర్థుల గుండెల్లో వణుకు మొదలైంది. కెసిఆర్ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభ దేశవ్యాప్తంగా మరో మారు సంచలనం రేపింది.. సభకు లక్షలాది మంది తరలి రాగా, సభకి రాని వాళ్ళు అక్కడి జన సందోహాన్ని టీవీలలో,సోషల్ మీడియాలో చూసినవాళు తాము ఎందుకు ఇంత గొప్ప మహాసభను మిస్ అయ్యామా అని మదన పడుతున్నారు.. అధికార పక్షమా.. ప్రతిపక్షమా అని కాదు. ప్రతి ఒక్కరు టీవీలకు అతుక్కుపోయారు. తెలంగాణ సమాజం మొత్తం బిఆర్ఎస్ రజతోత్సవ సభను తమ పనులు పక్కన పెట్టి మరి చూశారంటే అతిశయోక్తి కాదు.. తెలంగాణకు కెసిఆర్ అంటే ఒక బావోద్వేగం. కాంగ్రెస్ పాలనా చూస్తే నా కండ్ల ల్లో నీళ్లు వస్తున్నాయి అన్నప్పుడు, సభలోఉన్న ప్రతి ఒక్కరి కండ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇది అంతం కాదు, ఆరంభం మాత్రమే. ముందు ముందు ఇంకా చాలా ఉంది.. కేసీఆర్ సృష్టించే సునామీ ముందు కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోక తప్పదు. నేడు గ్రామాల్లో రచ్చబండల దగ్గర ఒకటే చర్చ, పంటచేలలో మహిళలలో ఒకటే చర్చ, కేసీఆర్ సభ తండోపతండాలుగా జనం వచ్చింద్రు మనం కూడా పోతే మంచిగుండు అంటూ ముచ్చటిస్తున్నారు. అప్పుడే బాగుండే పెద్ద సారూ అంటూకేసీఆర్ గారి పేరు కీర్తిస్తున్నారు. ఎంతైనా కేసీఆర్ కేసీఆరే..!! సభలు నిర్వహించాలన్న అభివృద్ధి చేయాలన్న ఆయన వల్లే సాధ్యం అయింది అంటూ గ్రామ పెద్దలు చర్చించుకుంటున్నారు. నిన్నటి సభతో పాపం కాంగ్రెస్ వాళ్లకు కంటిమీద కునుకు లేకుండా చేసిందు కేసీఆర్ కాంగ్రెస్ అనే చెరసాలలో చిక్కుకున్న తెలంగాణను విముక్త పరిచేందుకు గులాబీ దళపతి బైలెల్లిండని ఆనందం వాళ్ళ ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. వారి చర్చల్లో స్పష్టంగా వినిపించింది.. ఏర్పాట్ల విషయంలోనూ



అద్భుతంగా చేశారని వాదన వినిపించింది. కాంగ్రెస్ పని ఇక కతమైనట్టే అనే సంతోషం వాళ్ళ ముఖాల్లో కనిపించింది.. నాటినుండి నేటి వరకు కేసీఆర్ గారి నాయకత్వంలో గులాబీ జెండాని నమ్ముకుని ఉన్న ఎందరో గులాబీ కార్యకర్తలకు ఈ సభ ఎంతో సంతోషాన్ని-భరోసా ను ఇచ్చింది.

## ఇచ్చోడలో ఫేక్ సర్టిఫికెట్ కలకలం

**- అసలు తప్పు మిసేవా నిర్వాహకులదా-రెవిన్యూ యంత్రంగానిదా-ఉద్యోగాలు పొందిన వారు తమ గ్రామవాసులు కాదంటున్న స్థానికులు-ఎస్.బీ అధికారుల ఎంక్వైరీలో తేలిన ఫేక్ సర్టిఫికెట్ల - ఇవేనా ఇంకా ఉన్నాయా...??**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 28 :- ఇచ్చోడ మండలం లోని ఇస్లాంనగర్‌లో నివాసం ఉంటున్నట్లు ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల కోసం మే ఇలా చేస్తే దేశభద్రత ఎలా కావాలి.... ఫేక్ సర్టిఫికెట్లతోనే వీలు ఉద్యోగాల్లో చేరితే మన దేశ భవిష్యత్తు ఏం కావాలి...వివరాల ప్రకారం:- ఆదిలాబాద్ జిల్లాలో ఫేక్ సర్టిఫికెట్స్ తో ఆర్మీలో ఉద్యోగాలు పొందడం కలకలం రేపుతున్నాయి. ఫేక్ నివాస ధ్రువీకరణ పత్రాలతో జిల్లాలో 15 మంది ఉద్యోగాలు సాధించినట్లుగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక జిల్లా అంటూ పక్క రాష్ట్రాలకు చెందిన వారికి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఇచ్చోడ మండలం లోని ఇస్లాంనగర్ లో నివాసముంటున్నట్లుగా పదుల సంఖ్యలో సర్టిఫికెట్లు పొందడం ఒక్కసారిగా గ్రామస్తులను ఉలిక్కిపడేటట్లు చేసింది. ఇండో టిబిటెన్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో పలువురు అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అంకిత్ పటేల్, బిపిన్ యాదవ్, జైనులు అబ్దిన్, అతుల్ కుమార్, హబీబ్ ఖాన్, సూరజ్ ఖాన్, వికాస్ యాదవ్, ఇలా ఉద్యోగాలు సాధించిన వారి పేర్లు ఉన్నారు. ... అయితే డీటీ తాసిల్దార్ రామారావు గతంలో ఆయన ఇచ్చాడ మండలంలోని రెవెన్యూ శాఖలో 23 ఆగస్టు 2024 వరకు



ఆ శాఖలో పనిచేశారు ఆయన బదిలీపై అదిలాబాద్ సివిల్ సప్లయర్ లో పనిచేస్తున్నారు అయితే ఆయన యొక్క సంతకం ను ఫోర్జరీ చేసి డూప్లికేట్ సర్టిఫికెట్లను తయారు చేసినట్లు నా యొక్క డీటీ తాసిల్దార్ సోమవారం రోజున ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ స్కాం వెనుక ఎవరైనా ఉన్నాగాని వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఉన్నత అధికారులను కోరడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....

## ప్రజావాణి కార్యక్రమంలో 09ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

### - -వనపర్తి జిల్లా రావుల గిరిధర్ ఐపీఎస్

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 09 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్'ల యొక్క ఎస్సైలకు, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,



శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 09 ఫిర్యాదులు, 02.భూ ఫిర్యాదులు, 02, పరస్పర గొడవల ఫిర్యాదులు, 05- భార్య భర్తలు ఫిర్యాదు లు ఉన్నాయి.

## ఆర్ జి 1 ఏరియాలో 16 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేసిన ఆర్ జి 1 ఏరియా ఇంచార్జ్ జీయం గోపాల్ సింగ్



గోదావరిఖని:ఏప్రిల్ 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈ రోజు ఆర్ జి 1 జియం కార్యలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన NCWA ఉద్యోగుల డిపెండెంట్స్ 16 మందిలో 12 మంది పురుషులు, 4 గురు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్ జి 1 ఇంచార్జ్ జీయం గోపాల్ సింగ్ చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని ఇంచార్జ్ జీయం గోపాల్ సింగ్ మాట్లాడుతూ సింగరేణి సి%ఉ%ఎం.డి శ్రీ ఎన్. బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగుతుందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే అన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరిత గతిన అవుతుందని అన్నారు. వీరికి ఆర్జి -1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఉద్యోగములో చేరబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని, అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి, తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సిఎంఒఎఐ అధ్యక్షులు కోల. మల్లేష్, ఏఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీ రంగు శ్రీనివాస్ సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, నాయకులు రాజు, సంకె అశోక్, సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల

## అవకతవకల పై ఎం.పీ కి వినతిపత్రం



చేర్యాల,ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చమల్ల కిరణ్ కుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వాటి అవకతవకలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఇందిరమ్మ ఇల్లు మంజూరైన అర్హులకు రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున సదా బైనమా పేపర్లతోటి ఇల్లు నిర్మించుకోవడానికి మంజూరు ఇవ్వాలని అలాగే పాత ఇల్లు గ్రామపంచాయతీలో గాని చేర్యాల మున్సిపాలిటీలో గాని ఇంటి నెంబర్ ఉంటే ఇళ్ల పక్కన ఉన్న వారి సొంత జాగాలో ఇల్లు నిర్మించుకొనుటకు అనుమతి ఇవ్వడం లేదని వారి హౌస్ నెంబరు ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఆ ఇంటి నెంబర్ తోటి ఖాళీ స్థలాన్ని ధ్రువీకరణ చేసుకొని ఇల్లు మంజూరు ఇవ్వాలని చాలామందికి ఇంటి రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున మంజూరైన ఇళ్లను కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు ఇల్లు రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున ఇల్లు క్యాన్సల్ చేస్తామని అంటున్నారని ఇదే విషయమై ఎంపీ చమల్ల కిరణ్ కుమార్ రెడ్డి కి తెలుపగా సిద్దిపేట కలెక్టర్ కు ఫోన్ ద్వారా లబ్ధిదారులందరికీ డాక్యుమెంటేషన్ లేనివారికి వారి కాలుస్తాలాలలో ఎలా అయితే అర్హులు అవుతారో చూడాలని కలెక్టర్ ను కోరడం జరిగినది ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ప్రతి వ్యక్తికి న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరడం అయినది ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగా రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాజా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలగల దుర్గయ్య, తాటిపాముల పరుశరాములు ,తుమ్మ కుమార్ పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరుల స్మారక భవనం ప్రారంభం

### మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 28: జిల్లా పోలీస్ కార్యాలయంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవన పున నిర్మాణం ప్రారంభ కార్యక్రమానికి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,యం.యల్.సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవనాన్నీ నూతన హంగులతో తీర్చి దిద్దినందుకు జిల్లా పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనా రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్



రెడ్డి, సిఐలు రాఘవ రావు, రాజశేఖర్ రెడ్డి, ఆది రెడ్డి,రాజశేఖర్,కొండల్ రెడ్డి,ఆర్.ఐ సంతోష్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

నర్సంపేట ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) నాటు సారా నియంత్రణలో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలను నిర్వహించగా నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో ఏలేటి కృష్ణ తండ్రి సారయ్య అనే వ్యక్తి నాటుసారా అమ్ముతూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడినాడు. అతడు గతంలో తాసిల్దార్ ఎదుట బైండోవరై ఉన్నందున బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నాటుసారా అమ్మినందున అతడిని నర్సంపేట తహసిల్దార్ ఎదుట హాజరుపరచగా, తహసిల్దార్ రాజేష్ అతనికి 50వేల జరిమానా విధించగా అతను చలానా రూపంలో చెల్లించడం జరిగింది. ఇట్టి దాడులలో ఎస్సై శార్వాణి సిబ్బంది పాల్గొన్నారు.బైండోవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలునాటు సారా తయారు చేస్తూ,అమ్ముతూ పట్టుబడిన వారిని వారి ప్రవర్తన మార్చుకోమని హెచ్చరిస్తూ బైండోవర్ చేయడం




జరుగుతుంది అయినప్పటికిని పద్ధతి మార్చుకోకుండా తిరిగి అదే నేరాలకు పాల్పడినట్లయితే ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుంది అని తహసిల్దార్ రాజేష్ హెచ్చరించడం జరిగింది ఆర్ నరేష్ రెడ్డి ఎక్సైజ్ సీఐ నర్సంపేట

## వికలాంగులకు సామూహిక భవనం నిర్మించాలని కలెక్టర్ కు వినతి




చేర్యాల,ఏప్రిల్28 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి జరగగా చేర్యాల కొమురవెల్లి,మద్దూరు,దూల్మిట్ట మండలాల వికలాంగులకు చేర్యాల పరిధిలో సామూహిక భవనం నిర్మించాలని కోరుతూ నాలుగు మండలాల వికలాంగులు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాలుగు మండలాలలో వికలాంగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారని ప్రతినెల చేర్యాలలో వికలాంగుల సమావేశాలు జరుపుకుంటున్నామని తెలిపారు. చేర్యాల పరిధిలో వికలాంగులకు సామూహిక భవనాన్ని నిర్మించమని ప్రభుత్వం ను కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక గౌరవ అధ్యక్షుడు పర్వతం మల్లయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి అనిల్ కుమార్,ఎన్ పి ఆర్ డి ఇండియా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,చేర్యాల మండల అధ్యక్షురాలు మేకల అండాలు,విహెచ్పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు మోటం గణేష్,మోటం శ్యామల,ఎన్ పి ఆర్ డి ఇండియా సభ్యుడు సింగారపు యాదగిరి,టీవీవి సంఘం సభ్యులు మాచర్ల రాజు,ఎం.మమత,ఆలేటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## - బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం పట్ల మాజీ ఎంపీ నామ కృతజ్ఞతలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 28) వరంగల్ ఎల్కతుర్తి లో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి పాల్గొనడం బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించిందన్నారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశా నిర్దేశ్యం ఈ సభలో చెప్పిన మాటలు ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన ద్వారా రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన చరిత్రాత్మక కృషిని ఈ సభ ద్వారా గుర్తు చేసుకోవటం జరిగింది అన్నారు. ఈ సభ విజయానికి కారణమైన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు, ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సభ విజయవంతం కావడమే కాదు, భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి ఒక్కరి అభిలాష స్పష్టమైందని సభ విజయ వంతానికి శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పని చేసిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగం, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రజల అభిమానం తో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతామన్నారు.

# ప్రభుత్వము దళితులకు ఇచ్చిన హామీలు అమలుపరచాలి



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. ప్రభుత్వం ఎన్నికల ముందు దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దళితులపై తరచుగా దాడులు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అలాగే పట్టించుకోకుండా ఉంటే ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నిసార్లు ధర్నాలు చేసినా రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దళితులను విమర్శించడం సరికాదని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళితుల సమస్యలు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాస్తారోకోలు కాదు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



గుండాల, తెలంగాణ పత్రిక : గుండాల మండల పరిధిలోని బండ కొత్తపల్లి గ్రామానికి చెందిన గంగాపురం రామకృష్ణ ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ద్వాపకృష్ణారెడ్డి ప్రోద్బలంతో యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గద్వాల ఉపేందర్ మృతుడి కుటుంబానికి5000/-లను సోమవారం స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.

# భక్తులతో కిక్కిరిసిన వేములవాడ క్షేత్రం



వేములవాడ,ఏప్రిల్,28,తెలంగాణ పత్రిక. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో పలువురు సిబ్బంది లడ్డు కౌంటర్లు, కళ్యాణ కట్ట, కొబ్బరి కాయలు కొట్టు స్థలము, క్యూ లైన్లు మొదలగు ప్రదేశాల్లో పర్యవేక్షించారు.

# అంగన్వాడి సెంటర్ లో ప్రీస్కూల్ డే



అంగన్వాడి సెంటర్ లో ప్రీస్కూల్ డే వరంగల్ జిల్లా ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండలంలోని ధర్మారం సెక్టార్ గొర్రెకుంట జడ్పీహెచ్ఎస్ ఆవరణలో సోమవారం రోజు అంగన్వాడి సెంటర్లో ప్రీస్కూల్ డే ను అంగన్వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించినారు . సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో ఈ ప్రీస్కూల్ డే ప్రోగ్రాం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో 15 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ లేదళ్ల బాలు, మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్. అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎం అనిత కుమారి, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురాలు ఏం. స్వరూపారాణి, పద్మ ,కోమలత ,రాహెల,ఎమ్మెల్య, జ్యోతి ,ప్రియాంక పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.సూపర్వైజర్ మాదవి మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి సెంటర్ లోకి పంపియ్యాలని పిల్లలకు మంచి భవిషత్ ను పిల్లలకు అందిస్తామని,ప్రభుత్వం పిల్లలకు ఆటవస్తువులు,పండ్లు,గ్రుడ్లు,సమతుల ఆహారం అందిస్తున్నారని అన్నారు.

# కెసిఆర్ మాటలకు గురిగింజ గుర్తొస్తుంది

**- కుక్కల వెంకన్న యన్ ఎస్ యు ఐ సూర్యాపేట జిల్లా నాయకులు**

మఠంపల్లి, ఏప్రిల్28(తెలంగాణ పత్రిక)పదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనటం హాస్యాస్పదంఅని యన్ ఎస్ యు ఐ సూర్యాపేట జిల్లా నాయకులు కుక్కల వెంకన్న అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శాఖలను ఇష్టానుసారంగా వాడుకొని తెలంగాణ వనరులను కొల్లగొట్టిన కేసీఆర్ నేడు నీతి వాక్యాలు వల్లించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.కమిషన్లకు బ్రాండ్ అంబాసిడర్ కెసిఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ కమిషన్ కాళేశ్వరం, కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథఇవన్నీ గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఈ పాపాల ఫలితమే గత ఎన్నికల ఫలితం అన్నది కెసిఆర్ గుర్తుంచుకోవాలి.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం అన్న పదాన్ని అపహాస్యం చేసింది సాక్షాత్తు గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలన గ్రామం నుంచి నగరం వరకు పోలీసు శాఖను ఇష్టానుసారంగా వాడుకొని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత కెసిఆర్ దే గ్రామాల సర్పంచులతో పనులు చేయించి ఏడాదిన్నర బిల్లులు చెల్లించకుండా అనేకమంది సర్పంచుల ఆత్మహత్యలకు కారణమైంది ఎవరన్నది తెలంగాణ ప్రజలకు తెలియదా స్వయానా గత కేసిఆర్ పాలనలోనే ఓ సర్పంచ్ బిల్లుల కోసం ఆత్మహత్య చేసుకుంటూ మాట్లాడిన మాటలే రుజువులు. ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా తాకట్టు పెట్టి తెలంగాణ సొంత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి.. వందల ఎకరాల భూస్వాములకు, గుట్టలకు, పుట్టలకు చెరువులకు వ్యవసాయయేతర భూములకు ఇటుక బట్టీల భూములకు




రోడ్లకు రైతుబంధు పేరుతో అప్పనంగా ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసి తెలంగాణను దివాలా తీయించిన ఘనత కేసీఆర్ ది అన్నది ఇంకా ప్రజలు మర్చిపోలేదు మిగులు బడ్జెట్ తో ఇచ్చిన రాష్ట్రాన్ని 9 ఏళ్లలో అప్పుల రాష్ట్రంగా మార్చి తెలంగాణ ప్రజానీకంపై అన్ని రకాల చార్జీలు పెంచి వారి జీవనాన్ని అస్తవ్యస్తం చేసిన ఘనత కూడా గత బిఆర్ఎస్ పాలన లోనేవాక్ స్వాతంత్రపు హక్కును కూడా ప్రజలు కోల్పోయేలా చేసిన మీ నిరంకుశ పాలనను తెలంగాణ ప్రజానీకం ఎప్పటికీ మరువది కేసీఆర్ కెసిఆర్ కుటుంబ పాలన, బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు భరించలేకే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఫామ్ హౌస్ కు పరిమితం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే నిరుపేదలకు మధ్యతరగతి కుటుంబాలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా నిజమైన అర్హులకే పథకాలు చేరవేస్తున్న ప్రజా పాలన కు వస్తున్న ఆదరణ చూడలేకే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తన అక్కసునువెలిబుచ్చారని. అమరుల త్యాగాలను తుంగలో తొక్కి, జయశంకర్ సార్ ను పక్కకు నెట్టి, గద్దర్ అన్నను అవమానించి, పదేళ్లపాటు తెలంగాణ ప్రజానీకాన్ని అన్ని విధాల అణచివేసిన మీ కుతంత్రపు పాలనను ప్రజలు ఎన్నటికీ క్షమించరు కేసీఆర్ గుర్తుంచుకోఅని అన్నారు.

# మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

**- 305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక) సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ ఉల్లాసవంతంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పనసమ్మర్ క్యాంప్ నిర్వహణ పై జిల్లా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పత్రిక ప్రకటన విడుదల చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉ ంటుందన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉ ండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడేన్స్ ఇస్తారని , సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారువిద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామన్నారు సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను



తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలనికలెక్టర్ పేర్కొన్నారు.

# మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలి

పినపాక, ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలి ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి హెచ్ పి డీజిఎం వి మదన్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు పెహల్గాం అమరులకు నివాళులర్పించారు మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలనీ కోరుతూ సోమవారం నాడు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి హెచ్ పి డీజిఎం వి మదన్ నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితినీ గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వేతనాలు పెరగక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేటి తరుణంలో వేతనాల పెంపు అనివార్యం అని రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను, మక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి, సివిల్ మేస్త్రిలను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి,ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు






చెల్లించాలి ,కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు పిఎఫ్ లెక్కలు చూపాలి పెండింగ్ పెన్షన్ అమలు చేయాలి రక్షణ పరికరాలు యూనిఫామ్ ఇప్పించాలి అదేవిధంగా రేపు అనగా మంగళవారం సాయంత్రం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) మరియు హెచ్ఎంఎస్ సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న చలో జిఎం ఆఫీస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కాంట్రాక్ట్ కార్మికులను కోరారు. ఈ మేరకు ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు కూడా ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు టెర్రరిస్టుల దాడిలో అమరులైన పెహల్గాం మృతులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, సంజీవ రావు , ఆర్ లింగయ్య, తోడేటి వీర భద్రం, ,లక్ష్మీనారాయణ, నాగేష్, సాంబయ్య, ఆనంద్, చలపతి, కృష్ణ, వై వెంకన్న, జాన్, దేగల సతీష్, నాగేశ్వరరావు, ఏలియా, టీకియా, నరసింహారావు, వెంకటయ్య, అరుణ, శ్రీలత, దుర్గ మరియు రైల్వే కాంట్రాక్ట్ రైల్వే కార్మికులు కె రవికుమార్, కే గురుమూర్తి, కె వీర్రాజు, వి శంకర్, ఎం సాంబశివరావు, ఎం వెంకటేశ్వర్లు, ఐ గోపి, జి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత గోరంట్ల శ్రీను మృతి

**-ఆటో బులోరో డీ.**
**-నాలుగు రోజుల క్రితం కుమారుడి వివాహం**
**-పచ్చ తోరణం ఆరకముందే ప్రమాద రూపంలో పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబం.**

పినపాక, ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక) సోమవారం తెల్లవారు జామున వేములవాడ వెళ్తున్న క్రమంలో తాడ్వాయి అడవిలో రంగాపురం వైపు వొస్తున్న గుర్తుతెలియని బొలెరో వాహనం డీ కొనడం తో గోపాలరావుపేట కు చెందిన కాంగ్రెస్ నేత గోరంట్ల శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు.వివరాలు ఇలా ఉన్నాయి గోపాలరావుపేట గ్రామానికి చెందిన గోరంట్ల శ్రీను కుమారుడి వివాహ అనంతరం మొక్కు చెల్లింపు కొరకు ఈ రోజు (సోమవారం)తెల్లవారు జామున బయల్దేరారు. తాడ్వాయి అడవిలో అతి వేగంగా వస్తున్న బులెరో వాహనం డీ కొట్టింది.శ్రీను తలకు తీవ్రంగా దెబ్బ తగలడంతో అధిక రక్త స్రావం తో శ్రీను అక్కడికక్కడే మృతి చెం దారు. ఘటనా స్థలం నుండి ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం పరార్ కాగా పలువురికి గాయాలయ్యాయి.గోరంట్ల శ్రీను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అనుచరుడు. రాజకీయ జీవితంలో



సుదీర్ఘకాలం పాటు పాయం వెంట ప్రయాణించారు.కాగ మృతుడి భార్య కూడా 10 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు కుమారులు విగత జీవులుగా మిగిలారు. కుమారుడి వివాహం అయిన నాలుగు రోజులకే రోడ్డు ప్రమాద రూపంలో శ్రీను అకాల మరణం చెందడంతో ఆ కుటుంబంలో,గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సింగిల్ విండో ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 28 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో మరియు సంఘం గ్రామంలో అకాల వర్షం కారణం వలన ఐకెపి,సింగిల్ విండో కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని,బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు డిమాండ్ చేశారు. అయినా మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాలలో ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం తడిసి ముద్దయిందని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా ధాన్యం



తడవకుండా ధాన్యానికి రక్షణ ఏర్పాటు చేయాలని,ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని లారీల కొరత లేకుండా ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వ మధ్యన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్య తీసుకోవాలని, కొన్ని కేంద్రాలలో లేబరు ఇబ్బంది అధికంగా ఉన్నదని అధికారుల పర్యవేక్షణలో సమస్యలు పరిష్కారం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని, ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మీడియాతో మాట్లాడినారు.

# దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలి...

**- దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలి...**
**- అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలి,**
**- కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ సిపిఐ (ఎం-ఎల్) కేంద్ర కమిటీ నాయకులు,**






ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రికములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ మరియు అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలోదేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వ దాడులు అత్యాకాండను తక్షణమే ఆపాలని, అడవులను అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసీల పై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జికే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, 1/70, పేసా, అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలని, ఆదివాసీల భూమి హక్కును, జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును, పోరాడే హక్కును కాలరాయణాన్ని నిరసిస్తూ కామ్రేడ్ బొర్ర ఆనంద్ తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ పల్లెబోయిన స్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు అధ్యక్షతన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా సిపిఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ హాజరై ఈ క్రింది విధముగా ప్రసంగించారు.నాడు బ్రిటిష్ తెల్లదొరలు అటవీ ఖనిజ సంపదలను దోచుకొని వెళ్తుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారు. భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదను వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొట్టారు. నాడు బ్రిటిష్ వారి దాస్యికాన్ని కొమురం భీం, బీర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించారు. ఎదిరించారు. వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ తుపాకి గుళ్ళకు గుండెలొడ్డారు. ఉరికొయ్యలను గేలి చేశారు. మర తుపాకుల్ని మట్టి కరిపించారు. వారి అమరత్వం ఆదివాసులను గిరిజనులను చైతన్యపరిచింది. పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుమికేలా వారి రక్తాన్ని మరిగించింది. పోరాడనిదే దాస్య సంకెలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించింది. దోపిడి, పీడనలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను, అక్రమ కేసులను, జైలు గోడలను బద్దలు గావించింది. ఫలితంగా తెల్లదొరల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయింది. దానినే ఈ నల్ల దొరలు స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిడవిల్లపోతుందని గొప్పలు పలికారు. అవన్నీ నీటి మీది మూటలుగానే మారాయి. బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా బడా నిరంకుశ పాలకులు, కార్పొరేట్లకు ఈ దేశాన్ని కుళ్ళు గుత్తగా అమ్మడం మొదలుపెట్టారు. పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారు. ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ, ఒక జాతిని వేరొక జాతి, ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారు. కులం, మతం వికృత రూపం దాల్చింది. దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలించాయి. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఫాసిజం రూపంలో విజృంభిస్తుంది. నేడు దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుళ్ళు గుత్తగా దొంగిలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను, ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతున్నాయి. వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం, ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమార్చున్నాయి. ఈ క్రూరమైన హత్యాకాండను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాము. అలాగే దీనిని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘన కింద మరియు పౌర హక్కుల ఖననం కింద ప్రత్యేక విచారణ చేపట్టి మోడీ-షా లను దోశులుగా విచారించి, శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసి ప్రజలు జల్, జంగిల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారు. కానీ బ్రిటిష్ వారు బదలాయించిన అధికారాన్ని చేతబట్టిన బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆధాని, అంబానీలతో చేతులు కలిపి ఈ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నది ఖనిజ సంపదలను దోచుకుంటున్నది దీనిని ప్రశ్నించే గొంతులను కలలను నలిపివేస్తున్నది. వారిపై ఉక్కు పాదం మోపుతున్నది. మేధావులను, ఉద్యమకారులను, ప్రగతిశీల శక్తులను తమ కిరాయి గుండాల చేత చంపుతున్నది. మణిపూర్ అస్సాం, పంజాబ్ ,కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండ కు పోనుకుంటున్నది. దేశాన్ని కొల్లగొడుతున్నది. అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీలకు, ఉద్యమాలకు ప్రతి ఒక్క పౌరుడు బాసటగా నిలబడాల్సిన తరుణం ఆసన్నం అయింది. మొత్తం మధ్య భారతంలోని ఖనిజాలను మైనింగ్ పేరుతో, ఓపెన్ కాస్ట్ పేరుతో , విమానాశ్రమాల పేరుతో, పర్యాటక కేంద్రాల పేరుతో, ఆదివాసీ సమూహాలను అడవుల నుండి, గూడాల నుండి గెంటివేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి. బడా కార్పొరేట్ సంస్థల నుండి అడవులలోని అపారమైన సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను, వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉందని పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయి.ఆదివాసీల పోరాటాల మూలంగా షెడ్యూల్ 5 షెడ్యూల్ 6 లో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తున్నది. ఆదివాసీల హక్కులకు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి.1/70 చట్టం, పేసా, అటవీ హక్కుల చట్టం 2006, ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాల పైగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారు. ఆదివాసులు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు పూర్తి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నాయి. ఆదివాసులను నిర్వాసితులను చేస్తున్నాయి. అలాగే పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చాయి. ఇటు కార్మికుల ఐక్యతను చీల్చి నీరుగార్చేందుకు వారి శ్రమను దోపిడీ చేసేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా తెచ్చింది. రైతులు కార్మికులు ప్రజలు ఆదివాసీలు జీవించే సాధారణ సైతం కాలరాస్తున్నాయి.పాలకులు అధికారం చేపట్టి ముందు ప్రమాణం చేసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. రాజ్యాంగాన్ని పూర్తి ఉల్లంఘిస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారు. దేశాన్ని వల్లకాడుగా చేసేందుకు పూనుకుంటున్నారు. అందువల్లనే నేడు మద్యభారతంలో ప్రత్యేకించి చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధం హత్యాకాండలకు తెగబడుతున్నారు. ఆపరేషన్ కగారు పేరిట సాగుతున్న ఆదివాసి జాతి హననానికి పూనుకుంటున్నారు. ఇలాంటి పాలకవర్గాల నీతి బాహ్యమైన, దుర్మార్గమైన చర్యలను కుట్రలను ప్రతి ఒక్క పౌరుడు ఖండించాలని కోరుతున్నాము. అలాగే మధ్యభారతంలో స్వేచ్ఛ సౌభ్రాతుత్వం, లౌకికవాదం, దోపిడీ, పీడనలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు ప్రగతిశీల శక్తులు ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాం. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల మూలంగా ఆదివాసులకు, పేదలకు లక్షలాది ఎకరాల భూమిని సాధించిపెట్టిన ఘనత విప్లవకారులదే, దున్నేవాడికే భూమి నినాదంగా కర్తవ్యాన్ని చేపట్టి వ్యవసాయక విప్లవాన్ని నిర్సుగా చేసుకుని ఈ దేశం నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని విజయవంతం చేసేందుకు విప్లవ పార్టీ నడుము కట్టింది. దేశంలో విప్లవకార్లు, నక్సలైట్ అన్న పదం లేకుండా చేస్తానని మోడీ- షాలు ప్రతినబూనుతున్నారు. నాడు బ్రిటిష్ దొరల పోకడను, నేటి మతఛాందసవాదులైన మోడీ- షాలు అనుసరిస్తున్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. సర్వమత సమ్మేళనం జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును అణచివేస్తున్నారు. ఈ విధానాలను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, రైతులు, కార్మికులు ప్రతిఘటించాలని కోరుతున్నాం. నాడు బ్రిటిష్ వారు సైన్యాన్ని దించి ఆదివాసులను, గిరిజనులను తుద ముట్టించినట్లుగా నేడు మోడీ- షాలు స్వాతంత్ర దేశంలో ఆదివాసి గూడాల సమీపంలో లక్షలాదిమంది పోలీసులను, సరిహద్దు భద్రతా దళాలను దింపింది. అక్కడ క్యాంపులు పెట్టి ఆదివాసుల మనుగడను వారి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నది. అడుగడుగున సోదాలు, హత్యలు, దాడులు, వేధింపులు అక్రమ అరెస్టులు ఎన్కౌంటర్ల పేరిట ఆదివాసులను చంపుతున్నది. గత సంవత్సర కాలంగా వందలాది మంది ఆదివాసీలను సైనిక బలగాల చేత హత్యగావిస్తుంది. ఆదివాసి జాతి హననానికి పూనుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని, లేనియెడల దేశంలోని ప్రజాస్వామిక మేధావి, విద్యార్థి, ఉద్యోగుల నిరసనను ఎదుర్కోక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అలాగే ములుగు జిల్లాలోని కర్రెగుట్టపై మోహరించిన కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తు తన ఉపన్యాసాన్ని ముగించారు.ఈ సదస్సును ఉద్దేశించి కామ్రేడ్ బొక్కల భాస్కర్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ ప్రసాద్ అన్న ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు, కామ్రేడ్ కిమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కామ్రేడ్ మొగిలి ప్రతాపరెడ్డి ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ ఆరేల్లి కృష్ణ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు,ఇప్టు రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, కర్నాటి సమ్మయ్య రైతుశ్వారాజ్య వేదిక నాయకులు,దేవేందర్ విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్ పి ఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య,దళిత బహుజన రాజ్యాధికార సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధివాసులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండిస్తూ తమ ఉపన్యాసాలు ఇవ్వటం జరిగింది.సదస్సు అనంతరం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి ములుగు ప్రభుత్వ హాస్పిటల్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రెండు రైతుకూలీ సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.విప్లవాభి వందనాలతో...కామ్రేడ్ పల్లెబోయిన స్వామి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు,

## సింగిల్ విండో ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి...

**- నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.**
**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 28.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షం కారణం వలన ఐకెపి,సింగిల్ విండో కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని,బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అయినా మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాలలో ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం తడిసి ముద్దయిందని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా ధాన్యం తడవకుండా ధాన్యానికి రక్షణ ఏర్పాటు చేయాలని,ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని లారీల కొరత లేకుండా ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వ మధ్యన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్య తీసుకోవాలని, కొన్ని కేంద్రాలలో లేబరు ఇబ్బంది అధికంగా ఉన్నదని అధికారుల పర్యవేక్షణలో సమస్యలు పరిష్కారం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని, ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మీడియాతో మాట్లాడినారు.

## వీణవంక,చల్లూరు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 28 వీణవంక మండలంలోని వీణవంక, చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు తో కలిసి సోమవారం అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించడం జరిగింది. ఇన్ వార్డులో చికిత్స తీసుకుంటున్న పేషంట్లతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. అదేవిధంగా ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ, ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని లేబర్ రూమ్ లను సందర్శించి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కానుపు లన్నీ గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి



సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదేవిధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ వరుణ,డాక్టర్ సుచిత్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని


**- తాసిల్దార్ వరందన్**

గొల్లపల్లి ఎప్రిల్ 28(తెలంగాణ పత్రిక)వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని రవీందర్ స్వచ్ఛంద సంస్థ గొల్లపల్లి నల్ల గుట్ట ఎక్స్ రోడ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ వరంధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన రవీందర్ స్వచ్ఛంద సంస్థ ను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, చెవుల మద్ది శ్రీనివాస్, అంకం భూమయ్య తాడురి సత్యనారాయణ , పేనాలఅశోక్, చిర్ల గంగాధర్, వేల్పుల రాజేష్, శ్రీనివాస్,సింహాచలం




సత్యనారాయణ, మహంకాళి చంద్రశేఖర్,గంగాధర్ మధుసూదన్, లక్కకుల వెంకటేష్,సంగేమ్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**- ప్రజావాణికి 53 దరఖాస్తులు.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల



నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖలజిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తే సాయి ఎక్సలెంట్ స్కూల్ లక్ష్యం

- ఏకలవ్య సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి..
- విద్యార్థిని అభినందించిన సీఐ ఇంద్ర సేనారెడ్డి..



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జూలూరుపాడు ఏప్రిల్ 28 పిల్లల బంగారు భవిష్యత్తే తల్లిదండ్రుల లక్ష్యం. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తుంటారు. రోజురోజుకూ ఆంగ్ల మాధ్యమానికి ఆదరణ పెరుగుతుండటంతో ఆ దిశగా చదివించాలని ఆశపడుతుంటారు. ఇందుకు చక్కటి వేదికగా నిలుస్తోంది జూలూరుపాడులోని సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇక్కడ నిరుపేదల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. అన్ని సదుపాయాలు కలిస్తూ ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. విద్య తోపాటు అన్ని సదుపాయాలు ఉన్నాయిజూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో బోధ. ప్రజ్ఞ తేజ అనే విద్యార్థి ఏకలవ్య సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ ఇంద్ర సేనా రెడ్డి బి. ప్రజ్ఞ తేజని మరియు తల్లిదండ్రులైన బి.కృష్ణని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్ లో నవోదయ , గురుకులం, మరియు ఏకలవ్య లో సీట్లు అత్యధిక స్థాయిలో సీట్లు సాధించినందుకు స్కూల్ మేనేజ్మెంట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్.హుస్సేన్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,జిల్లా స్థాయిలో పేరు గడించినందుకు విద్యార్థి ,విద్యార్థినిలుకు,మరియు తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మరియు నాగరాజు అభినందనలు తెలియజేశారు.

## భూభారతి చట్టంతో భూ వివాదాలకు చెల్లుచీటీ

- సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు అవకాశం
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-28 రైతు ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం రెంజల్, ఎడపల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ, 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. ధరణిలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. దీంతో హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల వరకు పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునే వెసులుబాటు లభిస్తోందని, హైకోర్టు స్టే తొలగిన మీదట ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్దిష్ట కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్ పై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. భూ వివాదాలు, ఆక్రమణలకు తావు లేకుండా భూ కమతాలకు ఆధార్ తరహాలోనే భూధార్ నెంబర్ ను కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయంలో వెళ్లే, అసైన్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాదీ భూముల వివరాలతో కూడిన రికార్డులను కూడా నిర్వహిస్తారని తెలిపారు. భూముల రికార్డులకు సంబంధించి ఏవైనా పొరపాట్లు ఉంటే, రైతులు ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలంలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే, జూన్ మాసాలలో గ్రామ వారీగా సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు భూభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ డీ వేణు

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక) ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు.శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు, 779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ అమ్మ పేరు మీద ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మ 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

- తక్షణమే మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతియుత చర్చలు జరిపాలి.
- సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. నిరసన ధర్నా





పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక) ఆదివాసుల అనగం రాజ్యాంగ విరుద్ధమని,కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగాపెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు అనంతరం ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.చత్తీస్ ఘడ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని మరిపిస్తుందన్నారు.ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారని వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలన్నారు.అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ అధిపతులు అంబానీ, ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలను వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని, శాంతియుత వాతావరణ కోసం ప్రభుత్వం చొరవ చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్ ఐ రాజేశం కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి,గుండేటి మల్లేశం పైడిపల్లి రమేష్, బి బచ్చయ్య, బాలకృష్ణ, బాబు రాయమల్లు ఎస్ ప్రసాద్ పెరిక మొండయ్య ఆర్ మల్లయ్య నారాయణ వసంత్, గుండు రాజయ్య,బి ఆనంద్ సమ్మెట తిరుపతి, ఎస్ లలిత రాజేశ్వరి కోడిపుంజుల పోచయ్య, సాగర్ సమ్మయ్య.తదితరులు పాల్గొన్నారు.

## సగంలోనే నిలిచిపోయిన గంజి వాగు వంతెన పనులు

- గంజి వాగు పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం





బోయినపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,28)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపెల్లి గ్రామ గంజి వాగు వద్ద పది నెలలుగా అసంపూర్తిగా ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. స్తంభంపెల్లి గ్రామంలో గంజి వాగు వద్ద హై లెవెల్ వంతెన పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగింది ప్రతి వర్షాకాలంలో స్తంభంపెల్లి గ్రామ మరియు పరిసర ప్రాంతాలు దాదాపుగా చొప్పదండి మరియు వేములవాడ రెండు నియోజకవర్గాల 30 గ్రామాల ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు భక్తులు గర్భిణీలకు మరియు నిత్యం మార్కెట్ కి వెళ్లే రైతులకు స్కూలుకు వెళ్లే విద్యార్థులకు రోడ్డు మరమ్మతులో ఉ ఒడటం వల్ల ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రతి వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికి నీటి ప్రవాహం పెరగడం వలన రాకపోకలు నిలిచిపోతాయి సంబంధిత అధికారులు వచ్చి ప్రమాదం జరిగే అవకాశం ఉండడం వలన రాకపోకలను నిలిపివేయడం జరుగుతుంది ఒక్కొక్కసారి వారం నుండి 10 రోజుల పాటు గ్రామాలనుండి బయటకు వెళ్లలేక ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు దీని వలన అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మరియు ముఖ్యంగా గర్భిణీలకు స్కూల్ పిల్లలకు తీవ్రమైన ఇబ్బంది జరుగుతుంది తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు కూడా సరిగా లేకపోవడంతో మరియు కనీసం ప్రమాద సూచికలు కూడా పెట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నవి మళ్లీ వర్షాకాలం మొదలైతే ప్రతి సంవత్సరం లాగే ఈ వర్షాకాలం కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది గతంలో కూడా పలుసార్లు అధికారులకు వినతి పత్రాల ద్వారా ప్రజావాణిలో ఈ విషయాన్ని తెలియజేయడం జరిగింది.సగంలోనే ఆగిపోయిన గంజివాగు వంతెన నిర్మాణం గురించి ఏప్రిల్ 16న స్తంభంపెల్లి గ్రామస్తులు అందరూ కలిసి పాదయాత్రగా కలెక్టర్ ఆఫీస్ కు చేరుకొని దరఖాస్తు ఇవ్వడం జరిగింది అలాగే ఈ రోజు కూడా బైక్ ర్యాలీ గా కలెక్టర్ కార్యాలయం కు చేరుకొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వంతెన నిర్మాణం తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని స్తంభపెల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమం లో స్తంభంపెల్లి మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి కరుణాకర్, మాజీ ఉ పసర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఢీలపెల్లి వెంకటేశ్వరరావు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తునికి తిరుమలేష్, గౌడ సంఘం అధ్యక్షుడు పులి లక్ష్మణ్, నాయి బ్రాహ్మణ సంఘం ఉప అధ్యక్షుడు తంగళ్ళపల్లి ఆంజనేయులు, రెడ్డి సంఘం అధ్యక్షులు వచ్చే లింగారెడ్డి,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అక్కెనపెల్లి శేఖర్, రజక సంఘం నాయకులు కోడూరు చందు, మారుపాక తిరుపతి, కొప్పుల మధు,అమ్ముల శ్యామ్,రాధ అజయ్,కొప్పుల కిరణ్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చిలుముల రమేష్, శాలివాహన సంఘ అధ్యక్షుడు రాచర్ల రాజేష్, కళ్యాణ్, అజయ్, మనోజ్, విజయ్, సురేష్, మోహన్ దాస్, రాములు, మహేష్, అంజయ్య, శంకర్ , పరశురాములు, భూమయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జన్మదినోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న వేములవాడ టౌన్ సిఐ




వేములవాడ,ఏప్రిల్,28, తెలంగాణ పత్రిక.పుట్టినరోజు సందర్భంగా వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ శ్రీ రాజరాజేశ్వర స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ సి.ఐ కి స్వామి వారి కండువా అందజేయగా, అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందించారు. వీరితోపాటు ఆలయ పరిశీలకులు ఎన్ రాజేందర్, జి గిరిబాబు, మరియు ప్రోటోకాల్ సిబ్బంది ఉన్నారు.

## కాశ్మీర్ లో ఉగ్రదాడికి నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

- మేస్త్రి యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో.....



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28కాశ్మీర్ పహల్గాంలో యాత్రికుల పై జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల మేస్త్రీ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో దాడిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తూ క్యాండిల్ ప్రదర్శన నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాశ్మీర్లో భారతీయులు లపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను కఠినాతి కఠినంగా శిక్షించాలని.మతం పేరుతో మారణ హోమం చేస్తున్న ఉగ్రవా దాన్ని మనమందరం సంఘటితంగా తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల మేస్త్రి యూనియన్ అధ్యక్షులు దూదే నాయక్,ఉ పాధ్యక్షులు శివ,క్యాషి యర్ నారాయణ,వైస్ క్యాషియర్ గజేందర్,చిన్న నాగిరెడ్డి,ఇమామ్,మధు,శేఖర్,శంకర్,శేషారావు,రాములు,తుకారాం,కిషన్, సురేష్,సభ్యులు పాల్గొన్నారు.

## కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,ఏప్రిల్,28, తెలంగాణ పత్రిక. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆలయ ఈఓ కె.వినోద్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర సరస్వతి స్వామి వారిని దర్శించుకొనెందుకు శృంగేరి వెళ్లిన నేపద్యంలో కొల్లూరు శ్రీ మూకాంబిక అమ్మవారి దర్శనము చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ట్రస్టు చైర్మన్ శాలువతో సత్కరించి ప్రసాదం అందజేసిన అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అన్నదాన భవన్ ను పరిశీలించి వేములవాడ రాజన్న ఆలయం లో నూతనంగా నిర్మించబోవు నిత్యాన్నదాన సత్రం కూడా ఈ మాదిరిగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆర్కిటెక్, చీఫ్ ఇంజనీర్ స్థాపతి , ఆలయ అధికారులకు సూచనలు చేసినారు.

## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు వెంటనే ఇవ్వాలి



**- కె అనిల్ రెడ్డి, టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)చంద్రుగొండ : అర్హులైన జర్నలిస్టులందరకు అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో అన్నపరెడ్డిపల్లి చంద్రుగొండ మండలాలకు చెందిన జర్నలిస్టులకు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా మహాసభలకు జర్నలిస్టులను సిద్ధం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామిశెట్టి సైదయ్య, సంఘం సభ్యులు నేరెళ్లకుంట సుధాకర్ రావు, కుంజా వెంకటేష్, బొగ్గుల శివ నాగిరెడ్డి, ఎస్ కే జాఫర్, ఆకుల శివ, ఈలప్రోలు వీర రాఘవులు, గుడిమెట్ల రమేష్, రబ్బాని, ఎండి పాషా, తాలూరి రామదాసు, ప్రసాద్, శ్రావణ్ తదితరి పాత్రికేయు మిత్రులు పాలుగోన్నారు.

# డ్రైనేజీ నిర్మాణంలో అధికారులకు కాసుల పంట!

**- విస్తరణలో భాగంగా ఒకపక్క 53 మరోపక్క 50 అడుగులా !**
**- కాసులు ఇస్తే కొలతలు మారుస్తున్న అధికారి యంత్రాంగం ?**
**- అంతా మాదే అంటూ పనులు జరిపిస్తున్న ప్రైవేటు వ్యక్తులు!**
**- విపక్షపాతం పనికిరాదంటూ ప్రజల మండిపాటు ?**
**- మంత్రులు చెప్పిన బుద్ధి మార్చుకొని అధికారులు !**










అశ్వారావుపేట ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు అక్రమ సంపాదన కోసం అనేక అడ్డదారులతో కూకటంలో కీలక పాత్ర వహిస్తూ ఉంటారు ముఖ్యంగా ప్రభుత్వ పనులు అయితే ఇక చెప్పనక్కర్లేదు. పనులు జరిగే సమయంలో బడా బాబులు కాసులు కురిపిస్తే వారికి న్యాయం జరిగేటట్లు అధికారులు, కాంట్రాక్టర్లు సైతం వారికి భజనలు చేయటం సర్వసాధారణమే అని తెలుస్తుంది. పట్టణంలోని అభివృద్ధి పనులు కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను వినియోగించి అభివృద్ధి బాట వేసేందుకు కోనసాగుతున్న సమయంలో కొందరు అధికారులు అనేక రకాలుగా నిర్మాణ పనులు తమకు తోచిన విధంగా నిర్వహిస్తూ కాసులు కురిపించుకుంటున్నారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచనలను ఇచ్చినప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేకుండా పోవడం ఓ చర్చనీయాంసంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని ఆర్ అండ్ బి నిధులతో కోట్ల రూపాయలను వినియోగించి పట్టణ అభివృద్ధిలో భాగంగా రహదారి ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణాలను కొనసాగించడం జరుగుతుంది. ఇటువంటి నిర్మాణాలను విస్తరణ లో భాగంగా ఎక్కడ కూడా కొలతలు తగ్గించకుండా ఉండేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వ ప్రైవేటు భూములను సైతం ఒకే రకం కొలతలతో పనులు నిర్మించేందుకు పక్కా ప్రణాళికను రూపకల్పన చేయటం కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడినప్పటికీ సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను మందలించి నిర్మాణంలో భాగంగా కొలతలను తగ్గించకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని పనులలో నాణ్యతను కోల్పోకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని సూచనలను చేసినప్పటికీ కొందరు అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి తమకు నచ్చిన రీతిలో కొలతలను పెట్టి డ్రైనేజీ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు ఒకపక్క అనుకూలంగా ఉన్న ప్రదేశంలో 52 అడుగులు తీసుకోవడం జరుగుతుందని అటువంటి కొన్ని ప్రదేశాలలో 49 నుండి 50 అడుగులు మేరకు తీసుకోవటం జరుగుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికారులు ముడుపులకు దాసోహం పడి 52 అడుగులు నిర్మాణాలకు పట్టణంలో ప్రజలందరూ సహకరిస్తే కొందరికి మాత్రం 49 నుండి 50 అడుగులు మేరకు నిర్మాణం పనులు కొనసాగించడం సబబు కాదని తీవ్రంగా ఖండిస్తున్నారు.

### డ్రైనేజీ నిర్మాణంలో ఒకపక్క 52 అడుగులు మరోపక్క 50 లేనా !

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని ఆర్ అండ్ బి శాఖ నిధులతో కోట్ల రూపాయల పనులు ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి పనులలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు ఇటువంటి సందర్భంలో ప్రధాన రింగ్ రోడ్డు నుండి మూడు వైపులా కిలోమీటర్ మేరకు రెండు వైపులా డ్రైనేజీలు పనులను కొనసాగిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో రోడ్డు విస్తరణతో పాటు డ్రైనేజీ నిర్మాణానికి రోడ్డు సెంటర్ పాయింట్ నుండి 52 అడుగుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇటువంటి సందర్భంలో రోడ్డుపై ఉన్న చిరు వ్యాపారస్తుల తో పాటు భవనాలను సైతం తొలగించేందుకు రంగం సిద్ధం చేసి పనుల నిర్మాణాన్ని కొనసాగించారు. ఇటువంటి సందర్భంలో పట్టణానికి చెందిన కొందరు బడా బాబులు తమ అధికార బలంతో 50 అడుగుల విస్తరణతో పనులను జరిపించేందుకు అధికారులతో మలాకాత్ అయ్యి పనులు జరిపించడం మండలంలో చర్చనీయాంసంగా మారింది పనులు 52 అడుగుల విస్తరణలో కొనసాగించాలని ప్రతిపాదం చేసినప్పటికీ కొందరు అధికారులు మాత్రం బడా బాబులు కాసులకు కక్కుర్తి పడి ఇలాంటి పనులు కొనసాగిస్తున్నారని నిరుపేదలను మాత్రం పక్షపాతం లేకుండా రోడ్డు పనుల్లో భాగంగా ఖాళీలు చేయించి పనులు విస్తరణ జరిపించారని బడా బాబుల భవంతులు వద్ద మాత్రం 50 అడుగులు మేరకు డ్రైనేజీ నిర్మాణాలు కొనసాగించడం సభము కాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రివర్యులు చెప్పినా మారని అధికారి యంత్రం !

పట్టణంలోని కోట్ల రూపాయల ఆర్ అండ్ బి పనుల లో ఎలాంటి పక్షపాతం చూపి రాదని డ్రైనేజీ నిర్మాణంలో వంకర్లు లేకుండా ప్రతి చోటా కూడా నిర్మాణానికి కావలసిన కొలతలు కచ్చితంగా పాటించాలని సాక్షాత్తు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొందరు అధికారులు బడా బాబులతో ములకాత్ అయ్యి ఇటువంటి కొలతలు తీస్తున్నారని ఇటువంటి కొలతలు తక్షణమే నిలుపుదల చేసి రోడ్డు విస్తరణ పూర్తి స్థాయిలో డ్రైనేజీ నిర్మాణాలు కొనసాగించాలంటూ లేకుంటే మంత్రి తుమ్మల నాగేశ్వరావు కలవడం జరుగుతుందని పట్టణం ప్రజలు కొందరు మీడియా ముఖంగా తెలపడం జరిగింది ఇప్పటికైనా అధికార యంత్రాంగం ధోరణి మార్చుకొని రోడ్డు నిర్మాణానికి 52 అడుగులు విస్తరణ కొనసాగించాలంటూ పట్టణ వాసులు కోరుకుంటున్నారు.ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి శాఖ డివిజనల్ ఇంజనీర్ ప్రకాష్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా జంగారెడ్డిగూడెం రూట్ నందు నిర్మాణం జరుగుతున్న పనులలో 52 అడుగులు నిర్మాణం కొనసాగుతుందా లేక 50 అడుగుల నిర్మాణం కొనసాగుతుందా అని వివరణ కోరగా నేను విధి నిర్వహణలో చేరింది కొత్త అని పూర్తిగా పరిశీలన చేసిన పెమ్మటే మీడియాకు బదులిస్తాను అని చెప్పటం కోసం మెరుపు!

## బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వ జాప్యమెందుకు..?

**- ఉపాధి హామీ పనులలో మరణించిన కుటుంబాలను ఆదుకోండి.!**
**- సంబంధిత వివరాలతో నాలుగు వారాల్లో వివరణ ఇవ్వండి..!!**
**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ నుండి వివరణ కోరిన జాతీయ హ్యూమన్ రైట్స్ కమిషన్.**

హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రికహుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా జనవరి నేల 30 న కూలి పనికి వెళ్లి మట్టి తవ్వుతున్న క్రమంలో పైన ఉన్న పెద్ద పెద్ద బండ బండరాళ్లు మీద పడి కందారపు సరోజ, (45)అన్నాడి మమత, (28)తల్లి కూతురు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు,ఇంద్రాల రేణుక,మరో ఇద్దరూ తీవ్ర గాయాలు కాగా, ఇంద్రాల స్వరూప, కాలు నుజ్జు నుజ్జు కావడంతో కాలును వైద్యులు పూర్తిగా తొలగించారు . ఈ ఘటనలో , నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో నేషనల్ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరాచారి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా కోరుతూ ప్రమాదం జరిగిన మరుసటి రోజున ఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం బాధితులను ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు కలిసి పరామర్శించి, సంఘటన వివరాలు తెలుసుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో లెటర్ రెడ్ లెటర్ ద్వారా హుస్నాబాద్ ఆర్ డి ఓ, ను ఫిబ్రవరి నెలలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందేలా చూడాలని నేరుగా కలిసి కోరారు, జిల్లా కలెక్టర్ ,డిఆర్డిఎ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు ద్వారా చనిపోయిన కుటుంబనికి 25 లక్షల రూపాయలు గాయపడిన కుటుంబాలు 10లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ఉద్యోగం, ఇప్పించాలని కాలును కోల్పోయిన ఇంద్రాల స్వరూప వికలాంగుల పెన్షన్ తో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వినతి పత్రం పంపించడం జరిగిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడంతో ఫిబ్రవరి నెల 13న (%ఎ=జ% న్యూఢిల్లీ కమిషన్) కి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని హ్యూమన్ రైట్స్ కమిషన్ న్యూఢిల్లీ కి మెయిల్ ద్వారా కంప్లైంట్ చేయడం జరిగిందని అన్నారు.హ్యూమన్ రైట్స్ కమిషన్ న్యూఢిల్లీ ఈనెల 17న సిద్దిపేట జిల్లా కలెక్టర్ ని నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని కోరింది, రోజు వారి కూలి చేస్తేనే గాని జీవితం గడవని నిరుపేద కుటుంబానికి చెందిన వారు తల్లిని కోల్పోయి అనాథగా మారిన పిల్లలు, కాలును కోల్పోయి మంచానికే పరిమితమైన ఇంద్రాల స్వరూప, ప్రమాదంలో గాయపడిన కుటుంబాలను ఇప్పటికైనా స్పందించి, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని సిద్దిపేట జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎన్జీవో పక్షాన డిమాండ్ చేస్తున్నామని భూ శంకరాచారి తెలిపారు.



## మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ఆవిష్కరించినజిల్లా ఎస్పీ

**- మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూల అందరి సామాజిక బాధ్యత**

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక: జిల్లా పోలీసుకార్యాలయంలో వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది అని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు. ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశభవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారు అదోవ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్'కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. వనపర్తి జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. అలాగే మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికార, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, డా.ఎ.శ్రీనివాసులు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, అమర్, పాలకవర్గ సభ్యులు, అహమద్, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్, ఆర్. రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్, మహేష్,రెడ్ క్రాస్ సభ్యులు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంతో రైతులకు మేలు



**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



భీమారం-మేడిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక లో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టినహహూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హహమాట్లాడుతూహహరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునేహహఅవకాశం ఉందని అన్నారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్హహచేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగాహహమ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోహహకోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారిహదివాకర్ రెడ్డి మేడిపల్లి మండల్ తహసీల్దార్ వసంతహహఎంపీడీవో. రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- 139వ మేడేను జయప్రదం చేయండి.**
**- హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్**



డోర్నకల్, ఏప్రిల్ 28(తెలంగాణ పత్రికహమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139వ మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన గోడ పత్రికలను సోమవారం హమాలీల ఆధ్వర్యంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లొ ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 139వ మే డే లో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ ఫెడరేషన్ జిల్లా నాయకులు సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈకార్యక్రమంలో సురేష్ లింగన్న, రామ్మూర్తి ఉప్పలయ్య, వెంకన్న, బి టి సి రవి, వెంకటేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడ్గుల లింగన్న.**




డోర్నకల్ ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక)ఆదివాసుల అననం రాజ్యాంగ విరుద్ధమని,కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు నిర్వహించాలని సిపిఐ ( యం యల్)న్యూడెమోక్రసి ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా దంతాలపల్లి మండలంలో సీపీఐ (యం యల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ,ప్రజా సంఘాలు, మిడతపల్లి తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక దంతాలపల్లి మండల అధ్యక్షులు,బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్ల శ్రీను నిరసన తెలిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చత్తీస్ ఘడ్- తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని మరిపిస్తుందని ఆయన అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆయన అన్నారు. వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ అధిపతులు అంబానీ ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు.కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని .ఉడ్గుల లింగన్న.డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం-ఎల్) మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహారించడం సరికాదని, శాంతియుత వాతావరణ కోసం ప్రభుత్వం చొరవ చూపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్న, డివిజన్ నాయకులు జక్కుల యాకసాయిలు, కొమ్ము నరేష్ బి ఎస్ పి మండల అధ్యక్షులు,వల్లపు సాయిలు, నాగనబోయిన సంపత్, వెంకన్న, మందడి వెంకట్ రెడ్డి, అలువాల అన్వేష్ అంబేద్కర్ సంఘం మండల కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# నో సింగిల్ డెత్ ఇన్ సిరిసిల్ల...

**- నినాదంతో నేత కుటుంబాలకు అండగా నిలుస్తామని ప్రకటించిన మిషన్ ఫర్ ద పూర్ చారిటబుల్ ట్రస్ట్**




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక)కూడు పెట్టలేని నేత ఉపాధి నుంచి ఇతర శిక్షణ నైపుణ్యాలను నేర్పించి ఆ కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం శిక్షణ ఇవ్వడానికి సిరిసిల్లలో మిషన్ ఫర్ ది పూర్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. ట్రస్ట్ సభ్యులు గుంటుక మహేష్, కోడం ఆంజనేయులు, గంట్యాల సురేష్, గోనె ఎల్లప్ప, చిమ్మని ప్రకాష్, కొండ ప్రతాప్ లతో కలిసి వడ్డేపల్లి రామకృష్ణ సిరిసిల్ల లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో దీనికి సంబంధించి వివరాలు వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఆకలి చావులతో, నేత కార్మికులు ఉపాధి లేక యువకులు, మధ్య వయస్కులు బలవన్ మరణాలకు పాల్పడుతూ పిల్లలు, తల్లిదండ్రులను అనాధలుగా చేసి తనువులు చాలిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనికి పరిష్కార మార్గంగా యువకులు, ఉపాధి లేని వారి తల్లిదండ్రులకు ప్రత్యామ్నాయ ఉపాధులను శిక్షణ ఇప్పించాలని సామాజిక దృక్పథంతో తమ ట్రస్ట్ ఏర్పడిందన్నారు. దీంట్లో భాగంగా 10వ తరగతి, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులకు 18 నుండి 24 సంవత్సరాల వయస్సు గల వారికి స్త్రీ పురుష భేదం లేకుండా ఉపాధి అవకాశాలకు మార్గదర్శకులుగా అవకాశాల కల్పనకు దారి చూపించాలన్న లక్ష్యంతో స్టైఫెండ్, ట్రైనింగ్, ఫుడ్ అలాగే షెల్టర్ ఇస్తూ నాలుగు నెలల కాలానికి ఉచితంగా పేద నేత కుటుంబాలకు అండగా ఉంటామని వెల్లడించారు. నేత పవర్ లూమ్ కార్మికులు ఏ కులం వారైనప్పటికీ స్థానికులు అయినట్లయితే తమకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులకు కూడా నేత పని, పవర్ లూమ్ కార్మిక వృత్తుల నుండి ఇతర వ్యవసాయ, వ్యవసాయేతర సంబంధ ఉపాధి మార్గాలలో జీవనోపాధి కల్పించడానికి తోడ్పడతామన్నారు

# ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ ఆలయానికి 5 వేల ఒక వంద 16 రూపాయలు విరాళం అందజేసిన పెద్ద లింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసిన సోమారం పేట గౌడ కులస్తులు.



# పారిశుద్ధ్య కార్మికుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య

వెల్దుర్తి, ఏప్రిల్ 28, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంఆర్థిక ఇబ్బందులు తాళ్ళలేక ఓ పారిశుద్ధ్య కార్మికుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారంనాడు మండల కేంద్రమైన వెల్దుర్తిలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన ముల్క శేకులు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుడిగావిధులు నిర్వహిస్తున్నాడు తెచ్చిన అప్పులు తీర్చలేక తరచూ ఇంట్లో గొడవలు కావడంతో మనస్థాపనతో తెల్లవారుజామున పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పోలీసులు సంఘటన స్థలం కుచేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ మార్చురీకి తరలించామని వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు



# ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి





**- డిఎస్పీ చంద్రభాను**
**- ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బూస్రాయి గోత్తి కోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిన ఆళ్లపల్లి పోలీసులు**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 28( తెలంగాణ పత్రిక)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు ఈ రోజు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూస్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ గారు మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎల్లవేళలా ముందుంటారని,ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరం ద్వారా అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు..

**- సమాచారం ఇవ్వడంలో అలసత్వం ఎందుకు : ఆజాద్ అధికార్ సేన (ఏఏఎస్) జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్**



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక)అధికారులు జవాబుదారీ తనం కోల్పోతున్నారు. ప్రజలకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉత్తరం ద్వారా అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ( ఏఏఎస్ ) ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్ మాట్లాడుతూ... ఓ కీలక విభాగం యొక్క సమాచారం కోసం పౌర సమాచార అధికారికి సహా చట్టం 2005 అనుసరించి 18/02/25 వ తేదీన పోస్ట్ ద్వారా సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోగా సంబంధిత గడువులోగా సమాచారాన్ని ఇవ్వనందున, 09/04/25 వ తేదీన సెక్షన్ 19(1) ప్రకారం పోస్ట్ ద్వారా అప్పీలు చేయగా. అప్పిలేట్ ఆఫీసర్,( ఐడి ఓసి ) నవభారత్ అను చిరునామాకు పంపగా కనీసం దరఖాస్తు కూడా పరిశీలించకుండా అదే పోస్టు పై ( ఇన్ సఫిసెంట్ అడ్రస్)అంటూ తిరిగి పోస్ట్ పంపడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమాచారం దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ఆర్థిక నష్టంతో పాటు సమయం వృధా కలిగించినందున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు పోస్ట్ ద్వారా పిర్యాదు చేశారు.

# లారీలో పట్టుబడిన 30 కేజీల గంజాయి..

**- లారీ తో పాటు.. ముగ్గురు వ్యక్తుల అరెస్ట్..**
**- పట్టుకున్న గంజాయి విలువ 15 లక్షలు లారీ విలువ 20 లక్షలు.**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం ఐటిసి కంపెనీ పార్కింగ్ యాడ్ లో లారీలోంచి 30 కేజీల గంజాయిని హైదరాబాద్ కు చెందిన ఎస్ టి ఎఫ్ బి టీం ఎక్సైజ్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు.ఐటిసి పేపర్ మిల్లు కోసం అవసరమైన మూడు సరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్ ఎక్కించుకొని భద్రాచలం తీసుకువచ్చాడు.ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై నాగరాజు మిగతా సభ్యులు కలిసి ఐ టి సి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా అందులో 30 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.డ్రైవర్ శివ తో పాటు గంజ్ ఒరిస్సా కు చెందినటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రాచలంలో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ 20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.డ్రైవర్ శివ గంజాయిని తీసుకొచ్చిన అర్జున్ మరో వ్యక్తి ప్రహ్లాదును గంజాయిని, లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. గంజాయి పట్టుకున్నటువంటి ఎస్టిఎఫ్ బీ టీం ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి, బీ టీం ఇంచార్జ్ ప్రదీప్ రావులు అభినందించారు...

# ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గజ్జల శ్రీకాంత్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదో మహాసభలలు ఖమ్మం జిల్లా కేంద్రంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు విపి సాను, ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ హాజరైనారు, వారి సమక్షంలో నూతనంగా రాష్ట్ర కమిటీ 61 మందితో రాష్ట్ర కార్యవర్గం 15 మందితో ప్రకటించారు. ఈ కమిటీ లో కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా గజ్జెల శ్రీకాంత్ , రాష్ట్ర కమిటీ సభ్యులుగా కంపెల్లి అరవింద్ , నాగుల శ్రీజ లకు అవకాశం దక్కింది.



# నేడే ఎత్తోండలో బుద్ధుని విగ్రహావిష్కరణ, జయంతి ఉత్సవాలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28. కోటగిరి మండలంలోని ఎత్తోండా గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని మండల మాల సంఘం అధ్యక్షుడు దండు భూమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు అంబేద్కర్ వాదులు బహుజన బిడ్డలందరూ హాజరై జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బైరి నరేష్ హాజరైతున్నారని ఆయన పేర్కొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## చలివేంద్రం ప్రారంభం



**- గోల్డెన్ జిమ్ ఆధ్వర్యంలో...**

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28 పోతంగల్ మండల కేంద్రంలోని అంగడి బజార్లో క్రీస్తు శేషులు పబ్బ సాయన్న లాలవ్వ గార్ల జ్ఞాపకార్థంతో గోల్డెన్ జిమ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సామాజిక సేవ కార్యకర్త ఎం.ఏ.హకీమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ ఎం.ఏ. హకీమ్ మాట్లాడుతూ.... ఎండాకాలం ఎండలు అధికంగా ఉండటంతో మహారాష్ట్ర నుంచి వచ్చి పోయే ప్రయాణికులకు, వృద్ధులకు పశువుల కాపరులకు అంగడికి వచ్చే ప్రజలకు ప్రయాణికులకు స్వేద తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించడం చాలా మంచి ఆలోచన అని అన్నారు. పబ్బ శేఖర్ సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఆయన చిన్న వయసులోనే సేవ కార్యక్రమాలు అలవాటు పడుతూ వారి పెద్ద మనసుల కు ఆత్మ శాంతి కలగాలని క్రీస్తు శేషులు పబ్బ సాయన్న లాలవ్వ గారి జ్ఞాపకార్థంతో కార్యక్రమాలు చేపట్టడం చాలా గర్వంగా ఉందన్నారు. యువకుల కొరకు పోతంగల్ చెక్పోస్ట్ సమీపంలో గోల్డెన్ జిమ్ ఏర్పాటు చేసి యువకులు నుంచి మన్ననలను పొందుతూ యువకులకు ఆదర్శవంతంగా నిలిచిన వ్యక్తి పబ్బ శేఖర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ జిమ్ వ్యవస్థాపకులు పబ్బ శేఖర్ మాజీ ఎంపీటీసీ రాములు సుధాం లక్ష్మణ్ నవీన్ మోహన్ ఫిరాజి గంగారం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు కొండంత మేలు..

**- భూధార్ తో రైతుల భూములకు రక్షణ..**
**- భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం..**
**- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 28. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, భూముల పరిరక్షణ ధ్యేయంగా, భూ వివాదాలు లేని దిశగా, తెలంగాణ రాష్ట్రం నూతన ఆర్ ఓ ఆర్ చట్టాన్ని భూ భారత్ ను ఏప్రిల్ 14న ప్రవేశపెట్టిందని, నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కోనసాగుతుందని, రైతులకు భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంతో కొండంత ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం భూ భారతి ఆర్ ఓ ఆర్ నూతన చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కార్యక్రమంలో రైతు సోదరులను ఉద్దేశిస్తూ, కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ...ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ, 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. ధరణిలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదన్నారు. దీంతో హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల వరకు పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునే



వెసులుబాటు లభిస్తోందని, హైకోర్టు స్టే తొలగిన మీదట ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. కాగా, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. భూ వివాదాలు, ఆక్రమణలకు తావు లేకుండా భూ కమతాలకు ఆధార్ తరహాలోనే భూదార్ నెంబర్ ను కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని



తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాదీ భూముల వివరాలతో కూడిన రికార్డులను కూడా నిర్వహిస్తారని తెలిపారు. భూముల రికార్డులకు సంబంధించి ఏవైనా పొరపాట్లు ఉంటే, రైతులు ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలంలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అర్జీలను మండల తహసిల్దార్ కు అందజేయాలని సూచించారు.అనంతరం సమీపంలో ఉన్న చల్లూరు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల ముచ్చటించారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తూ, త్వర త్వరగా కొనుగోలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ గాజుల మేరీ, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు సునీల్, సతీష్, రషీద్, ప్యాక్స్ డైరెక్టర్లు సమ్మిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సమ్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గెల్లు మల్లయ్య యాదవ్, హుజురాబాద్ ఏడి ఈ సునీత,మండల తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్,ఎంపీడీవో శ్రీధర్,ఏవో గణేష్, ఏపీవో గట్టు స్వామి, ఏపీఎం కొమురయ్య, డిటి నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవి, నరసయ్య, ఏ ఎస్ ఓ రాజు, ఏఈవోలు సంగీత, గౌతమి, రాకేష్, అచ్యుత్, శ్రవణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, రైతు సంఘం నాయకులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## గొర్రెల దొంగలను కఠినంగా శిక్షించాలి



**- తుర్కయాంజాల్ మున్సిపాలిటీ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ**

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):- తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామంలో సోమవారం తెల్లవారు జామున ఉదయం 3 గంటల ప్రాంతంలో రాసూరి శ్రీశైలం కురుమ గొర్రెల మంద వద్ద వారి కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ రాసూరి నవీన్,అల్లుడు రావుల శ్రీకాంత్ లు మంద వద్ద కాపలాగా నిద్రిస్తుండగా గుర్తు తెలియని దుండగులు బొలెరో వాహనం లో 10 మంది వచ్చి కత్తులతో దాడిచేసి సుమారుగా 60 నుండి 70 గొర్రెలను ఎత్తుకెళ్లారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ రాసూరి నవీన్ ఒక ప్రైవేట్ హాస్పిటల్ అత్యవసర విభాగం లో చికిత్స పొందుతున్నాడు.ఇదే గ్రామంలో వారం క్రితం కోశిక నరసింహ 30 గొర్రెలను ఎత్తుకెళ్లడం గమనార్హం.ఇలా వరుస సంఘటనలు జరగడంలో పోలీస్ ల యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది,ఇప్పటికైనా దోషులను తొందరగా పట్టుకొని శిక్షించి పోలీస్ వ్యవస్థ పైన సామాన్యులకు విశ్వాసం కలిగించే విధంగా రక్షణ కలిగించాలని,బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లపంగి రాజు,కోహెడ సెక్టార్ అధ్యక్షులు శీలం అంగదు కుమార్,2 వార్డు అధ్యక్షులు ఏర్పుల రవి కుమార్,సీనియర్ నాయకులు డా.యడవల్లి శ్యామ్,ఆలె మల్లేష్,సుబ్బురి రాఘవేందర్,నెలకంటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి...

**- ఆపరేషన్ కగార్ ఆపివేయాలని,కర్రెగుట్ట మోహరించిన కేంద్ర సైనిక బలగాలని రౌండ్ టేబుల్ సమావేశం.పాల్గొని ప్రసంగించిన అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక)ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ఆపేయాలని, కర్ర గుట్టను చుట్టుముట్టిన కేంద్ర సైనిక బలగాలు వెనక్కి రావాలని మావోయిస్టు పార్టీతో చర్చలు కొనసాగించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రాజకీయ పార్టీలతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసింది.ఈ సమావేశం కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర రావు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు,కాంగ్రెస్ పీసీసీ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు,సిపిఐ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కామ్రేడ్..సలివిడి శ్రీనివాస్,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్.లిక్కి బాలరాజు,టీజేఎస్ రాష్ట్ర నాయకులు మల్లె రామనాథ%శీ%, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్,ఐలు జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్,ఆల్ ఇండియా ట్రైబల్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వర్ రావు, బీసీ సంఘం నాయకులు సైదుబాబు,ఎఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ తుపాకుల నాగేశ్వర్ రావు తదితరులు ప్రసంగిస్తూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చకా మావోయిస్టు పార్టీని ఆపరేషన్ కగార్ పేరుతో అంతం చేస్తామని మార్చి 2026 నాటికల్లా నక్సల్స్ లేకుండా చేస్తామని ప్రకటిస్తూ ఆదివాసి ప్రాంతాలలో ఆదివాసి ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ నూతన అటవి సంరక్షణ నియమాలు పేరుతో కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకి ఆదివాసీల ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తా ఉంది.ఆదివాసి ప్రాంతాల్లో 89 రకాల ఖనిజ సంపద ఉన్నదని వాటిని స్వాధీనపరచుకోవడం కోసం దాడులు,అత్యాచారాలు,ఎన్కౌంటర్లు కొనసాగిస్తా ఉంది.280 కిలోమీటర్ల వైశాల్యం కలిగిన కర్రెగుట్టను టార్గెట్ గా చేసుకుని 25 లక్షల సైన్యం జల్లెడ పడుతుందని వారు అన్నారు.తక్షణమే కర్రెగుట్ట కు పోయిన సైన్యం వెనకకు



రావాలని,శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టుల తోటి కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగించాలని ప్రజాస్వామికంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు జె.సీతారామయ్య,వై గోపాలరావు,పృధ్వి,మోతుక్రి మల్లికార్జునరావు,మంజుల, ఎట్టి ప్రశాంత్,అలీముద్దీన్,ప్రణయ్,కిరణ్, బుచ్చయ్య దొర, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు బిల్లు కట్టమంటే దాడి....

**- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విద్యుత్ సిబ్బంది**
**- ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా ఒత్తిడి చేసిన కాంగ్రెస్ నాయకుడు**
**- మనో వేదనలో ఏఈ**

- నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 28కరెంట్ బిల్లు కట్టాలని అడిగినందుకు విద్యుత్ సిబ్బందిపై అండ్ వినియోగదారుడు దాడి చేశాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన విద్యుత్ సిబ్బందిని మెండోరా మండల కాంగ్రెస్ నాయకుడు ఒకరు పరోక్షంగా బెదిరించి ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా చేశాడు. దీంతో విద్యుత్ సిబ్బంది తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. బిల్లులు వసూలు చేయాలని కంపెనీ పైనుంచి ఒత్తిడి చేస్తుండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉందని, తరచూ బాల్కొండ నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు చోటు చేసకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..కరెంటు బిల్లు కట్టమంటే దాడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విద్యుత్ సిబ్బందిఫిర్యాదు వెనక్కి తీసుకునేలా ఒత్తిడి చేసిన కాంగ్రెస్ నాయకుడుమనో వేదనలో 8కరెంట్ బిల్లు కట్టాలనిఅడిగినందుకు విద్యుత్ సిబ్బందిపై అండ్ వినియోగదారుడు దాడి చేశాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన విద్యుత్ సిబ్బందిని మెండోరా మండల కాంగ్రెస్ నాయకుడు ఒకరు పరోక్షంగా బెదిరించి ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా చేశాడు. దీంతో విద్యుత్ సిబ్బంది తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. బిల్లులు వసూలు చేయాలని కంపెనీ పైనుంచి ఒత్తిడి చేస్తుండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉందని, తరచూ బాల్కొండ నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు చోటు చేసకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..ఈనెల 26వ తేదీన మెండోరా లో బిల్లులు వసూలు చేసేందుకు ఏఈతోపాటు లైన్ మెన్, అసిస్టెంట్ లైన్ మెన్ వెళ్లారు. ఓ వినియోగదారుడి ఇంటికి వెళ్లిన వారు పేరుకుపోయిన బకాయిలను కట్టాలని కోరారు. ఈ క్రమంలో తీవ్ర అసహనానికి లోనైన వినియోగదారుడు బిల్లు కట్టకపోతే కనెక్షన్ తొలగిస్తారా? అంటూ దాడికి దిగాడు. తాము పై అధికారుల ఆదేశానుసారం నడుచుకుంటామని విద్యుత్ సిబ్బంది తెలుపగా, వెంటనే కనెక్షన్ పునరుద్ధరించాలని ఏఈ చేయిని పట్టుకుని వినియోగదారుడు లాగడంతోపాటు లైన్ మెన్ గల్లా పట్టుకున్నాడు.విషయం తెలుసుకున్న మండలంలోని విద్యుత్ సిబ్బంది అందరూ పోలీస్ స్టేషన్ కు చేరకున్నారు. ఏఈతో సహా సిబ్బంది అంతా చర్చించుకొని పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించి రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. సదరు వినియోగదారుడు సైతం ఎదురు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చిన మండలానికి చెందిన నాయకుడు వినియోగదారుడిపై విద్యుత్ సిబ్బంది ఫిర్యాదు చేయకుండా ఒత్తిడి చేశాడు. తాము వద్దని చెప్పినా ఫిర్యాదు చేస్తే మీరు దొరకక పోరు.. అప్పుడు మీ సంగతి చూస్తాం.. అంటూ బెదిరించడంతో విద్యుత్ సిబ్బంది వెనక్కి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది.

### మనోవేదనలో ఏఈ, సిబ్బంది...

బిల్లులు కట్టాలని అడిగినందుకు వినియోగదారుడు దాడి చేశాడని ఏఈ లైన్ మెన్ అసిస్టెంట్ లైన్ మెన్ తీవ్ర మనోవేదనకులోనవుతున్నారుఉన్నతాధికారులుయూనియన్లు



పట్టించుకోకవడం వల్లే ఈ పరిస్థితి ఉందని విద్యుత్ శాఖలో పని చేస్తున్న సిబ్బంది అంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలంలో ఉన్న ఒక గ్రామంలో బిల్లు అడిగినందుకు సిబ్బందిపై దాడి జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇదే నియోజకవర్గంలోని మెండోరా గ్రామంలో ఏఈ పై దాడి జరగడం చర్చనీయంశంగా మారింది. ప్రభుత్వాలు మారిన విద్యుత్ సిబ్బంది పై దాడులు జరగడం మానడం లేదు.

### నా దృష్టికి రాలేదు...
### - శ్రీనివాస్, ఏడీఈ

మెండోరాలో ఏఈ, సిబ్బంది పై దాడి జరిగిన విషయం తన దృష్టికి రాలేదని పెర్కిట్ ఏడీఈ శ్రీనివాస్ అన్నారు. పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారేమో గాని, తనకు మాత్రం రాతపూర్వకంగా ఇవ్వలేదని తెలిపారు. సబ్ డివిజన్ లో రూ. కోటికి పైగా బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు వసూలు చేయాలని క్షేత్ర స్థాయిలో ఉన్న వారికి కఠినమైన ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. మెండోరా ఏఈ అంజాద్ పాషాతో మాట్లాడగా.. చిన్న గొడవనే, రాజీ అయిపోయింది. మరోసారి జరిగితే చూద్దాం అని చెప్పడం విశేషం.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం



**- చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్28(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన ఇందూరి రేణుక భాస్కర్ కు రూపాయలు 90000/- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు సోమవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సహాయనిధి నిరుపేదలకు ఓ వరం అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్న కేసీఆర్..!

**- కాంగ్రెస్ పార్టీపై కేసీఆర్ వ్యాఖ్యాలు ఉపసంహరించుకోవాలి..!!**
**- సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది**
**- సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభ లో తెలంగాణ కు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయంగా ఎదుర్కొనలేక ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి విమర్శించారు సోనియా గాంధీలేకపోతే తెలంగాణ వచ్చేది కాదని బల్లగుద్ది చెబుతున్నాననసోనియా గాంధీ తెలంగాణ ప్రదాత అందుకే సోనియా గాంధీ కి పాలాభిషేకం చేశామని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని కెసిఆర్ శాసన సభలో అనేక సందర్భాల్లో చెప్పారని కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కోసం మాట్లాడితే ఈ అంశాన్ని మాట్లాడకపోతే మంచిందని అన్నారు ప్రత్యక్షంగా తెలంగాణ ఉద్యమకారుడిగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడానికి ఎన్ని అష్టకష్టాలు పడ్డారో ప్రత్యక్షంగా మీకు తెలుసని యూపీఏ కూటమి మిత్రపక్షాలను ఒప్పించడంలో ఆంధ్రప్రాంత శాసన సభ్యులు ,పార్లమెంట్ సభ్యులు ఇబ్బంది పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు సోనియా గాంధీ సహకరించారని మంత్రి గుర్తు చేశారు.సోనియా గాంధీ లేకపోతే వందల కేసీఆర్ లు వచ్చిన తెలంగాణ ఏర్పడేది కాదని
అగ్గిపెట్టె రాజకీయాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించినట్టు కాదుతెలంగాణ కు సంబంధించి అనేక మంది అమరులయ్యారు..వారికి ఎందుకు శ్రద్ధాంజలి ఘటించలేదని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు శాసన సభ తిరస్కరించిన ఆంధ్రా నాయకులు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ కి నష్టం జరుగుతుందని తెలిసిన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలన్ అనే మాటలు కె సి ఆర్ వెంటనే ఉపసంహరించుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- 209 దరఖాస్తుల స్వీకరణ**



సిరిసిల్ల, ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక)ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 26, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ శాఖకు 13 చొప్పున, తహసిల్దార్ కోనరావుపేట, తంగళ్ళపల్లికి 11 చొప్పున, సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయానికి 8, ఎస్పీ ఆఫీస్, తహసిల్దార్ ముస్తాబాద్ కు ఏడు చొప్పున, ఆయా ఇతర శాఖలు, విభాగాలకు కలిపి మొత్తం 209 దరఖాస్తులు వచ్చాయి.ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని అందజేసిన టీజీ ఐ ఐ చైర్ పర్సన్...



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి కంది మండలంలోని బ్యాతోల్ గ్రామంలో భారతమ్మకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఎవరికీ ఆపద వచ్చినా సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. హాస్పిటల్స్ గాని ఏమన్నా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తామని పేద ప్రజలకు వైద్యం కోసం ప్రభుత్వం సాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ గౌడ్, పాల్గొన్నారు.

# ప్రజావాణికి 114 ఫిర్యాదులు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-28ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంచాల ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):-మంచాల మండల పరిధిలోని చీదేడ్ గ్రామానికి చెందిన సంగం మహేష్ కి 45000/- రూపాయల చెక్కు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిచారు.ఈ యొక్క కార్యక్రమములో యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర చరణ్,బస్సు కుమార్,హరి,ఎం ఎన్ ఆర్ యువసేన నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ ఏసిపి ని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు...



గోదావరిఖని:ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మంచిర్యాల జిల్లా, జైపూర్ ఏసిపి ఏ, వెంకటేశ్వర్లు ను సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆధ్వర్యంలో కలవడం జరిగింది, దళితులకు సంబంధించిన సమస్యలను ఏసిపి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కుల అహంకార ధోరణితో ఇప్పటికీ దళితులపై అనేక రకాలుగా ప్రత్యక్షంగా పరోక్షంగా దాడులకు దిగుతున్నారని వీటిని వెంటనే అదుపు చేసి రాజ్యాంగ పరిరక్షణ కల్పించాలని పేర్కొన్నారు.ఏసిపి ని కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్ ఉన్నారు.

# జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి గౌరవం...

**- మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 లభించిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, క్రాంతి కుమార్**





మందమర్రి, టౌన్ ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిల్లి రవికిరణ్, మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ లు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025ను అందుకున్నారు.ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయి. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు వీరిని అభినందించారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ, “ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజల వాస్తవ పరిస్థితులను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ అవార్డులతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు.

# అత్యాధునిక పద్ధతుల్లో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**- అన్నదాన సత్రం నిర్మాణనికి టెండర్లు పూర్తి, త్వరలోనే పనులు ప్రారంభం.**





వేములవాడ,ఏప్రిల్,28, తెలంగాణ పత్రిక.అత్యాధునిక పద్ధతుల్లో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యఅన్నదాన సత్రం నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.గత సంవత్సరం నవంబర్ 20 న శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన అభివృద్ధి విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.. రొజు రోజుకు పెరుగుతున్న రాజన్న భక్తుల సౌకర్యార్థం తిరుమల శ్రీ వెంగమాంబ అన్నదాన సత్రం తరహాలో వేములవాడ రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయి త్వరలోనే పనులు ప్రారంభం కానున నేపథ్యంలో కొల్లూరు మూకాంబిక అమ్మవారి సన్నిధిలో నిత్య అన్నదాన సత్యాన్ని,వంటశాల, డైనింగ్ హాల్, క్యూలైన్లను పరిశీలించారు.వారి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి,ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, అర్చకులు శరత్, సురేష్, శర్మ,ఏఈ రామకిషన్ రావు తదితరులు ఉన్నారు.

# హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి...







రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 28, (తెలంగాణ పత్రిక) కాశ్మీర్ పహల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు, వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్సుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు..

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, నివాళులు అర్పించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) చెన్నరావుపేట మండలం, పాపయ్యపేట గ్రామానికి చెందిన బూత్ అధ్యక్షులు కందాల చంద్రమౌళి తల్లి గారైన కందాల వీరలక్ష్మి భాయ్ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి వారి వెంట బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, సన్నిహితులు, పార్టీ నాయకులు తదితరులు వెళ్లి నివాళులు అర్పించడం జరిగింది.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వేజెండ్ల సాయి కుమార్

సత్తుపల్లి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణంలో గల డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు,నీడను కల్పించాలి : తహసిల్దార్ ఇంద్రకర్ అనిత

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28 ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం తాగునీరు వసతి, సేద తీరేందుకు నీడను ఏర్పాటు చేయాలని తాసిల్దార్ ఇంద్రకర్ అనిత ఆదేశించారు.సోమవారం రాజపేట మండలంలోని రేణిగుంట,నర్సాపురం, రాజాపేట గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు.రైతులు విక్రయించిన ధాన్యం బస్తాలను దిగుమతి చేసుకునే రైస్ మిల్ ను సందర్శించి యాజమాన్యంతో మాట్లాడారు.తగు సూచనలు ఇచ్చారు. తహసిల్దార్ వెంట జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులున్నారు.



# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించండి

**- ప్రజా దరఖాస్తుల వాట్సప్ నెంబర్91005 77132**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్– జిల్లా ప్రతినిధి( సాయన్న) ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక)ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.[illegible]తు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను నివేదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించి వివరాలను రిమార్కుల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాలన్నారు.హౌఅధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయార్థం ఏర్పాటు చేసిన



టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫోన్ కాల్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి, సమస్య నమోదుకు సంబంధించిన రసీదులను దరఖాస్తుదారులకు పంపించారు. ప్రజలు ఇంటినుంచే 91005 77132 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేసి, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రి ఏప్రిల్ 28 రాజపేట మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేయనుందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.సోమవారం రాజపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు.వరంగల్ లో జరిగిన 25వ, బిఆర్ఎస్ పార్టీ వార్షికోత్సవ సభకు రాజపేట మండలం నుండి అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలివచ్చారని రాజపేట మండల తరఫున కార్యక్రమ విజయవంతంలో భాగస్వామ్యం అయినందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను,15వ,ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను నీటితో నింపితే టిఆర్ఎస్ పక్షాన బీర్ల ఐలయ్యకు సన్మానం చేస్తామని మరొకసారి గుర్తు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని తమకు సమస్యలను ప్రజలు పరిష్కారం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, రాజు తదితరులున్నారు.కార్యక్రమ విజయవంతం కోసం కృషి చేసిన రాజపేట మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులకు, ప్రజాప్రతినిధులకు,మాజీ ప్రతినిధులకు,పెద్దలకు,పార్టీ ముఖ్య నాయకులకు, సట్టు తిరుమలేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి వికలాంగుల సదస్సును జయప్రదం చేయాలి



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 29 మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి అడివయ్యా తెలిపారు. సంగారెడ్డి లోని కేకే భవన్ లో సోమవారం ఆయన మాట్లాడుతూ వికలాంగుల చట్టాలు, అనుభవాలు, ప్రభుత్వం చేయాల్సిన కృషి అంశంపై సదస్సు జరుగుతుందని తెలిపారు. వికలాంగుల అందరూ సదస్సుకు హాజరుకావాలని అధిక సంఖ్యలో పాల్గొనాలని అడవి కోరడం జరిగినది.

# మరణించిన సిబ్బంది కుటుంబానికి చెక్ పంపిణి చేసిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:–28 తేది : 27-11-2024 రాథోడ్ ప్రతాప్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ 649, పోలీసు హెడ్ క్వార్టర్స్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. భద్రత ఎక్స్ గ్రేషియా రూపంలో గల చెక్కు 16,00,000/- ( పదహారు లక్షల రూపాయల) చెక్కును నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ చేతుల మీదుగా కీ॥ శే॥ రాథోడ్ ప్రతాప్ సింగ్ సతీమణి అయిన రాథోడ్ కౌసల్య కి చెక్కును అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి ఎ.ఆర్ కె. రామచంద్రరావు, ఎ.ఓ అనిసాబేగం, ఆఫీస్ సూపరింటెండే%శీ%ట్ వనజ, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకీల్ పాషా , డి.పి.ఓ సీనియర్




అసిస్టెంటు పి.రాజేశ్వర్ మరియు వారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగినది.

# తేమా, తూకంలో పొరపాట్లు జరగకుండా చూడాలి

**- దుబ్బాక పుర కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి.**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్28(తెలంగాణ పత్రిక):రైతులు దళారులను నమ్మవద్దు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధరకు విక్రయించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని దుబ్బాక పుర కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ 2, 3 వార్డులలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తేమ, తూకం విషయంలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. విపరీతమైన ఎండలు, అకాల వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మూలకు చేరిన తాలు యంత్రాలను తక్షణమే మరమ్మత్తులు చేయించి, వినియోగంలోకి



తీసుకురావాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని సిబ్బందిని కోరారు. ఈకార్యక్రమంలోమెప్మా సీఈవో సరిత, ఆర్పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి టవేరా...







**- బైక్ పై వస్తున్న ఇద్దరి మృతి**

**- బీఆర్ఎస్ వజ్రోత్సవ సభ నుంచి వస్తున్న టవేరా...**

**- సిద్దిపేటలో పనికి వెళ్లి బైక్ పై వస్తున్న బస్వాపూర్ గ్రామస్తులు**

నంగునూరు, ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక)సిద్దిపేట హనుమకొండ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య(35), బండోజు గణేశ్(36)అనే ఇద్దరు వ్యక్తులు సిద్దిపేటకు బైక్ పై పనికి వెళ్లి తిరిగి వస్తుండగా రాంపూర్ క్రాసింగ్ వద్ద వరంగల్ లో బీఆర్ఎస్ సభకు వెళ్లి తిరిగి సిద్దిపేట వైపు వస్తున్న టవేరా వాహనం ఎదురుగా వచ్చి ఢీకొంది. దీనితో బైక్ పై వస్తున్న తాడెం సారయ్య(35) అక్కడికక్కడే మృతి చెందాడు. బండోజు గణేశ్ తీవ్ర గాయాలతో కొన ఊపిరితో రహదారిపై పడిపోయాడు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్ఐ అసిఫ్, పోలీసులు అక్కడికి చేరుకొని తీవ్ర గాయాలై కొన ఊపిరితో ఉన్న గణేశ్ ను పోలీసులు తమ వాహనంలో ఆసుపత్రి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ఆసుపత్రికి వెళ్ళే లోపు గణేశ్ మృతి చెందాడు. చనిపోయిన తాడెం సారయ్య, బండోజు గణేశ్ ల మృతదేహాలను సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కెసిఆర్ కు అధికారం పోయిన గర్వం, తగ్గలేదు..

**- పేద మహిళలు తిరిగే ఉచిత బస్సును హేళన చేస్తావా.. సిగ్గుందానీకు ..?**

**- సోనియాగాంధీ కాళ్లు పట్టుకున్న సంగతి మర్చిపోయావా కేసీఆర్ ..?**

**- పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మంఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పీకలదాకా తాగి ఇన్ని రోజులు ఫామ్ హౌస్ లో గురకలు పెట్టిన పచ్చి తాగుబోతువి.. పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్న ఆంబోతువి.. నువ్వు కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడుతున్నావా..? తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ను విమర్శించే అర్హత ఉందా..? నీ కుటుంబానికి తప్ప రాష్ట్రానికి నువ్వు చేసింది ఏమిటి..? దేవుడి మీద ప్రమాణాలు చేసి అబద్ధాలు చెప్పింది ఎవరు.?. నీవు నీ కుటుంబ సభ్యులు మొత్తం కలిసి సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని తెలంగాణ అడిగింది ఎవరు..?పదేళ్లపాటు తెలంగాణను అడ్డంగా దోచుకుని తెలంగాణ ఆస్తులను తెగనమ్మి రెపో మాపో జైలులో చిప్పకూడు తినబోతున్న నీకు నీ కుటుంబ సభ్యులకు కొంచెమైనా ఇంకిత జ్ఞానం ఉందా?బీఆర్ఎస్ రజతోత్సవ ఉత్సవంలో భాగంగా వరంగల్ జిల్లాలో కేసిఆర్ ప్రసంగంపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. నాయకులు, ఎమ్మెల్యేలతో మొదలుకొని నీ కొడుకు, కూతురు, అల్లుడిని రాష్ట్రం మీద వదిలి అడ్డంగా దోచుకునేందుకు అనుమతులు ఇచ్చావు. ఫామ్ హౌస్ లో కూర్చుని మందు కొడుతూ కమిషన్ల సూట్ కేసులు అందుకున్నావు.. నువ్వు కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడడం విచిత్రంగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలన అడ్డగోలు దోపిడీకే సరిపోయిందని అన్నారు. ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన అమరవీరుల కుటుంబానికి గాని, తెలంగాణ పోరాట యోధులకు గాని ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక యువతను రోడ్డుపాలు చేసింది కేసీఆర్ కాదా ..అని ప్రశ్నించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, వారికి మూడు ఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి వారిని ఎంత మోసం చేశాడో అందరికీ తెలుసు అన్నారు. రాష్ట్రానికి ఉద్యోగాలు ఇవ్వలేదు గాని తన కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు ఇచ్చాడని, ఎంపీగా కవిత ఓటమిపాలు అయితే వెంటనే ఎమ్మెల్సీగా పోస్టు ఇచ్చి ప్రోత్సహించాడని ఎద్దేవా చేశారు. ఇక తండ్రి అధికారాన్ని చూసుకొని రెచ్చిపోయిన కొడుకు కేటీఆర్ డ్రగ్స్ మాఫియా కు లీడర్ గా మారారని ఆరోపించారు. ఫార్ములా రేసులో అడ్డగోలుగా



సంపాదించాడన్నారు. ఎక్కడపడితే అక్కడ భూములు ఆక్రమించాడని, ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల లీకేజీ తో 20 మంది విద్యార్థులు మరణానికి కెసిఆర్ కుటుంబం కారణమయ్యారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులను ఆగం చేసి, రేషన్ కార్డులు ఇవ్వకుండా నిరుపేదలను ఆగం చేసి ఇప్పుడు ఆరిందలా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. వరంగల్ ను ఇస్తాంబుల్ చేస్తానన్న కెసిఆర్ ఈరోజు సిగ్గు లేకుండా అక్కడ బహిరంగ సభ పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాళేశ్వరం అవినీతి కేసులో త్వరలోనే జైలు ఊచలు లెక్కపెట్టేందుకు మామ అల్లుళ్లు సిద్ధంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు. ఒక ఇంజనీరే 200 కోట్లకు పైగా అడ్డంగా దొరికిపోతే ఇంకా ఎన్ని వేలకోట్ల అవినీతి జరిగిందో వేరేగా చెప్పనక్కర్లేదని రాయల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత బస్సు అంత చులకనా, నిరుపేదల ప్రయాణ సాధనమైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చి పనులు చేసుకుని కూలీలు,చిరు ఉద్యోగులు, చిరు వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుంటే ఆ పథకాన్ని కూడా కేసిఆర్ హేళన చేసి మాట్లాడడం మహిళలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు..ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కెసిఆర్ పది ఏళ్లలో ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. నేరెళ్లలో దళిత యువకులను చిత్రహింస పెట్టడం,ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపడం,అంగన్వాడీ మహిళల మీద దాడులు,ఇసుక దందాలో వేలకోట్ల సంపాదన,పంచాయతీ బిల్లులకు ఎగనామం, నిరుద్యోగుల పట్ల మోసం,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో అడ్డగోలు కమిషన్ల దోపిడీ,ధరణి పేరిట విలువైన భూముల ఆక్రమణ, సాక్షాత్తు ఆయన కూతురు కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణంలో వందల కోట్ల దోపిడీ.. ఇవన్నీ పదేళ్ల పాలనలో కెసిఆర్ ఘనతలు అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, నిరుద్యోగులతో పాటు ఉద్యోగులను కూడా మోసం చేశారని అన్నారు..సోనియా గాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత కేసిఆర్ కు లేదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని వివిధ పథకాల ద్వారా అభివృద్ధి వైపు ముందుకు తీసుకొని పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ని ఏమైనా అంటే సహించేది లేదని,కెసిఆర్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు..

# మాజీ ఎంపిపి ఉప్పుల స్వామి సేవలు చిరస్మరణీయం

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఉప్పుల స్వామి 4వ, వర్ధంతి వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిగా మాజీ జడ్పిటిసి సభ్యులు పొన్నాల లక్ష్మయ్య హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మరియు ప్రవేటు హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ నిరంతరం పనిచేసే గొప్ప మానవత మూర్తి స్వామి అన్నారు. అదేవిదంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలానికి ఎంపిపి గా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టిపల్లి పద్మారెడ్డి,బీ ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు జాలిగాం శంకర్, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ ముంజ సంపత్, మైసంపల్లి పోలవేణి కుమార స్వామి, సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్, సిసిపల్లి మల్లేశం,కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాధర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచే హామీని అమలుపరచాలని కలెక్టర్ కి వినతి



కల్లూరు మండలం ఐకెపి వివోఏలు కల్లూరు ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) 10000 వేతనం ఇచ్చేందుకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని అట్టి హామీని అమలు పరచాలని పెండింగ్లో ఉన్న వేతనాలను ఖాతాలలో జమ చేయాలని ఐకెపి సిబ్బంది వేధింపులు ఆపాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలను వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని ,నాణ్యమైన ట్యాబ్ లను అందించాలని, బలవంతపు రుణాలను అంటగట్టే విధానాన్ని ఆపాలని, ఆర్ జి బి సభ్యుల వివరాలకు సమయాన్ని ఇవ్వాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అదనపు కలెక్టర్ కలెక్టరేట్లో శ్రీజకు వినతి పత్రాన్ని సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కల్లూరు మండలం వివోఏలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సీతామహాలక్ష్మి, ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా ఐకెపి వివో ఏల కన్వీనర్ వేము నాగమణి ,నాయకులు కుమారి కృష్ణకుమారి లలిత, ఫాతిమా, నీలవేణి, జ్యోతి ,షహనాద్ బేగం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన 1990-1991 బ్యాచ్ పదో తరగతి మీత్ర బృదాం



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 తెలంగాణ ప్రతినిధి: గుండెపోటుతో మృతి చెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు. డి.మహేష్ నెల రోజుల కిందట గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి (1990–1991) బ్యాచ్ విద్యార్థులు డి మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, రూ. 151500 రూపాయలు ఆర్థిక సాయాన్ని మృతుడి భార్య అనిత ముగ్గురు ఆడపిల్లలకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. జడ్పిహెచ్ఎస్ వనపర్తి బాలుర పాఠశాలలో చదివిన రోజులలో అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అతనికి ముగ్గురు ఆడపిల్లల ఒక్కొక్క ఆడపిల్ల పేరుమీద 50వేల రూపాయలు పోస్ట్ ఆఫీసులో డిపాజిట్ చేసి, ఆ డిపాజిట్'కి సంబందించిన బుక్కులను భార్య డి.అనిత. ముగ్గురు పిల్లలకి అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మిత్రులు ఆర్.వెంకటేష్ కె.శ్రీనివాస్, ఎస్.సిద్ధు, చందు డి.కిశోర్, మోహన్ సాగర్, కె.శ్రీధర్, ఉప్పాల బాస్కర్, వెంకటరమణ, జగదీశ్ రెడ్డి, అంజి, మహేష్, జిలాని ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## భారత్ సమ్మిట్ సూపర్ సక్సెస్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 28): ఈ సదస్సు తెలంగాణ గొప్పతనాన్ని చాటిందితెలంగాణ ప్రభుత్వం సమ్మిట్ నిర్వహించడం గొప్పగా భావిస్తున్నాం ప్రపంచ శాంతి,ప్రపంచ న్యాయం,వాతావరణ మార్పులు, టెర్రరిజం అంశాలపై లోతుగా చర్చలు రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజల బాధలను క్లుప్తంగా వివరించారుఈ యొక్క భారత్ సమ్మిట్ తెలంగాణ లో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి ఖమ్మం జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు మీ భూక్యా సురేష్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు

### బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 28ఏప్రిల్ 30వ తేదీ న అక్షయ తృతీయ సందర్భంగా సామూహిక వివాహాలు జరిపే సాంప్రదాయం ఉన్నందున బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని పెళ్లిళ్ల సీజన్ ఉన్న కారణంగా బాల్య వివాహాలు జరిపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు తెలిపారు. జిల్లా ప్రజలు సహకరించాలని గ్రామాలలో 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరంలో లోపు బాలురకు వివాహాలు జరిపిస్తే ఇట్టి విషయాన్ని చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ 1098 నెంబర్ కి కాల్ చేసి తెలియజేయవలసిందిగా కోరారు ముఖ్యంగా బాల్య వివాహాలకు పురోహితులు .మత పెద్దలు. టెంట్ హౌస్ ఫంక్షన్ హాల్స్ ఈ విషయంలో జాగ్రత్త వహించి బాల్యవివాహాలు సమాచారాన్ని 1098 కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 సెక్షన్ 11 ప్రకారం బాల్యవివాహాలు జరుపు తల్లిదండ్రులు, వివాహాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరు శిక్షార్హులన్నారు. ఈ చట్టం ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష తో రెండు లక్షల జరిమానా విధించబడుతుందన్నారు. జిల్లా ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మీ వంతు సహకారాన్ని అందించగలరని కోరారు.

## మంచ్య తండాలో చలివేంద్రం ప్రారంభం

మఠంపల్లి, ఏప్రిల్ 28(తరంగాలు)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజల అవసరాల మేరకు చలివేంద్రనీ సోమవారం ఓయూ జేఏసీ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర నాయకుడు సపవట్ సుమన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు భూక్య రాముడు, పానుగోతు నాగేశ్వరావు, బోజ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్వేషనేత్రం దినపత్రిక

## తెలుగు సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం





తెలంగాణ పత్రిక, నల్లగొండ ఏప్రిల్ 28:అన్వేషనేత్రం 2025 తెగులు విశ్వావసు నామ సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆఫీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో అన్వేషనేత్రం పత్రిక ముందు అడుగులో ఉంటుందని, ప్రజా గొంతుకగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక అన్వేషనేత్రం అని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప అక్క మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక అన్వేషనేత్రం అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల ఆధార అభిమానాలు పొందుతూ మరింత ముందుకు కొనసాగాలని అన్నారు. ఈ సందర్భంగా అన్వేషనేత్రం ఎడిటర్ సాల్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజా అవసరాలను సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని కుల మతాలకు అతీతంగా నిత్యం పేద ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా సేవకుడు ప్రజల మనిషి ఎమ్మెల్యే వేముల వీరేశం కు క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా గాయకురాలు భూభారతి కళాకారుల జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే సతీమణి నిరంతరం పాటే ప్రాణంగా పేద ప్రజల అభివృద్యే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వేముల పుష్ప అక్కకు ఉగాది సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సందర్భంగా అభినందనలు తెలిపారు. పన్నాల రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , లింగాల వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నకిరేకంటి అంజయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,నల్లబెల్లి యాదగిరి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు,శ్యామ్ కుమార్ ఐ.ఎన్టియుసి నాయకులు,సీత సంజీవ విద్యుత్ 327 నకిరేకల్ సబ్ డివిజన్ సెక్షన్ లీడర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపుదలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టండి :టి యు సి ఐ పిలుపు




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం– ఏప్రిల్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాద్ జిల్లా, బడా బాబులకు అనుకూలంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పని గంటల పెంపుదలను, అదేవిధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను అన్ని రంగాల కార్మికులు మేడే సందర్భంగా, ఐక్యంగా ఉద్యమించి వాటిని తిప్పి కొట్టాలని, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా నాయకులు. కొత్తగూడ, గంగారం మండలాల నిర్మాణ బాధ్యులు ల్యాదల్ల రాజు, కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలో మేడే 139 వ పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా, ల్యాదల్ల రాజు మాట్లాడుతూ.. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవుల్లో, కేవలం 7 కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత తగిన వేతనాలు అందుతున్నాయి. తప్ప మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవన భద్రత లేదని ఆరోపించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి, మిగతా 29 చట్టాలను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి, అమలు చేయాలని చూస్తుందని అన్నారు. దీనివల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లివింగ్ వేతనాల సాధనకై, కనీస పెన్షన్ కై కార్మికులు పోరాడాలని అన్నారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం కార్మికులు పోరాడాలని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను నిలుపుదల చేసే విధంగా, పని గంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ.. కార్మిక వర్గం 139 వ మేడేను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు కంగాల పాపన్న, సహాయ కార్యదర్శి చిద్రబోయిన పాపన్న, టియుసిఐ నాయకులు శిరబోయిన గిరి, బొబ్బల కృష్ణ, మియ్యబోయిన రవి, భయ్యా శ్రీను, బోనగిరి ప్రభాకర్, శేశిందర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గమ్ ఉగ్రదాడి తీవ్ర విచారకరం

## తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ యూనిట్ అధ్యక్షులు డాక్టర్ భూపేందర్ రాథోడ్




సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక :జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ విభాగం,జుడా,టి.యన్.జి.ఓ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపేందర్ రాథోడ్ మాట్లాడుతూ అభం శుభం తెలియని, విదేశీయులు,పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని,భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ యూనిట్ అధ్యక్షులు డాక్టర్ భూపేందర్ రాథోడ్ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్ కుమారి, ప్రిన్సిపాల్ కత్తుల ఇందిర, డాక్టర్ శేషాద్రి, డాక్టర్ సునీల్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం గాంధీ యూనిట్ ప్రతినిధులు డాక్టర్ అబ్బయ్య, డాక్టర్ మురళీధర్,డాక్టర్ రవి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ మదన్, డాక్టర్ సుబోధ్, డాక్టర్ రాజేష్ , డాక్టర్ వెంకట మణి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ రజని వివిధ శాఖల అధికారులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి శేఖర్, డాక్టర్ వసంత్, డాక్టర్ కృష్ణ నాయక్, డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ సుధీర్,డాక్టర్ సందీప్ కుమార్,డాక్టర్ బ్రహ్మేశ్వర,డాక్టర్ అనిల్, డాక్టర్ నాజిం, డాక్టర్ మీనాక్షి, డాక్టర్ సరిత, డాక్టర్ నవీన్, జూడ ప్రతినిధులు డాక్టర్ అజయ్, నర్సింగ్ ఆఫీసర్ ల సంఘం వైద్యులు నాయకులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థి విభాగం,వైద్య విద్యార్థులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## బాల్య వివాహాల నివారణ బాధ్యత లను మత పెద్దలు చేపట్టారు



వరంగల్ జిల్లా ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ మరియు బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న ఒక సంస్థ ( %హూనాూ=జు చీ+హూ%) బాల్య వివాహాల నివారణ కోసం మత పెద్దలతో అవగాహనా ప్రచారాన్ని ప్రారంభించింది. ఎన్జీవో. వరంగల్ హనంకొండ జిల్లాల కోఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ, మత పెద్దల నుండి లభించిన సహకారం మద్దతు అపారమైనది. ఈ అక్షయ తృతీయకు జిల్లాలో ఒక్క బాల్య వివాహాలు జరగవు.అక్షయ తృతీయ, పెళ్ళిళ్ల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశంలోని వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలలో అతిపెద్ద పౌరసమాజ సంస్థల నెటవర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్( జే ఆర్ సి )ద్వారా, బాల్య వివాహాల నిరోధానికి వివిధ మతాల పూజారులకు నిర్వహిస్తున్న అవగాహన ప్రచారం విశ్రుతంగా విజయవంతమైందని, అందుకు అన్ని మత పెద్దలు మద్దతు తెలిపారు. పండిట్, పాద్రి, పాస్టర్, పూజారి లేకుండా బాల్య వివాహాలు జరగవు అని భావించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారంతో వారిని అనుబంధించాలని నిర్ణయించినట్లు సంస్థ తెలిపింది. దీని సానుకూల ఫలితాలు చూస్తుంటే ఈ అక్షయ తృతీయ నాడు జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగదని ఆశిద్దాం. నేడు జిల్లాలోని అన్ని దేవాలయాలు, మసీదుల ముందు ఎక్కడ బాల్య వివాహాలు చేయరాదు అని స్పష్టంగా రాసి ఉన్న బోర్డులు ఉన్నాయి. 2030 సంవత్సరం నాటికి దేశం నుంచి బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో జేఆర్సి 'బాల్య వివాహ రహిత భారత ప్రచారాన్ని'నిర్వహిస్తుండటం గమనార్హం. జేఆర్సి అనేది చట్టపరమైన జోక్యాల ద్వారా బాలల హక్కులను పరిరక్షించడానికి సంరక్షించడానికి దేశంలోని 416 జిల్లాల్లో పని చేస్తున్న 250 కంటే ఎక్కువ పౌర సంస్థల నెటవర్క్. ఇది గత సంవత్సరాల్లో రెండు లక్షలకు పైగా బాల్య వివాహాలను ఆపింది ఐదు కోట్ల మందికి పైగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రమాణం చేసింది. జే ఆర్ సి వ్యవస్థాపకుడు భువన్ రిభూ రాసిన వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్ పుస్తకం ఆధారంగా ఈ సంస్థ రూపొందించబడింది. అలాగే వ్యూహం ఆధారంగా బాల్య వివాహాలను అంతం చేయడానికి చిట్కా పాయింట్ సూచించబడింది. ఎన్జీవో .వరంగల్ హనంకొండ కోఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ, దేశంలో పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా అవసరమైన అవగాహనా కొరవడింది. ఇంకా బాల్య వివాహాల నిషేధ చట్టం పి సి జి ఎ , 2006 ప్రకారం ఇది శిక్షర్హమైన నేరమని చాలా మందికి తెలియదు. ఇందులో ప్రమేయం లేదా ఏదైనా రూపంలో సేవలు అందించడం వలన రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇందులో పెళ్ళి బృందం, అమ్మాయి తరపు వాళ్లే కాకుండా క్యాటరర్, డెకరేటర్, మీఠాయి, తోటమాలి, బ్యాండ్ వాయించేవాడు, కల్యాణ మండపం యజమానితో పాటు పెళ్లి జరిపించే పండిట్, మౌలిలు కూడా నేరంలో భాగస్వాములుగా పరిగణించి శిక్ష, జరిమానా విధించవచ్చు. అందుకే వివాహాలు నిర్వహించే అతి ముఖ్యమైన తరగతి కాబట్టి మత పెద్దలు, అర్చక వర్గంలో అవగాహనా కల్పించాలని నిర్ణయించుకున్నామని ఆమె చెప్పారు. బాల్య వాహహమంటే పిల్లలపై అత్యాచారం తప్పమరొకటి కాదని వారికీ వివరించాం. వైవాహిక సంబంధాలలో కూడా పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయితో లైంగిక సంబంధం.లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో)చట్టం ప్రకారం లైంగిక సంబంధం కలిగి ఉండడం అత్యాచారం. ఈ విషయాన్ని గ్రహించిన పండితులు, మౌలిలు ఈ ప్రచారాన్ని మద్దతు ఇవ్వడమే కాకుండా బాల్య వివాహాలు జరగనివ్వబోమని శపధం కూడా చేయడం సంతోషించదగ్గ విషయం. పూజారి వర్గం బాల్య వివాహన్ని నిరాకరిస్తే, ఈ నేరాన్ని రాత్రికి రాత్రే దేశం నుండి తొలగించవచ్చు. ఈ ప్రచారంలో వారి అపారమైన సహకారం మద్దతుతో మేము మునిగిపోయాము. దీన్ని దృష్టిలో ఉంచుకుని బాల్య వివాహాల నుంచి విముక్తి, (వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్) అనే లక్ష్యాన్ని త్వరలో సాధిస్తామని నమ్ముతున్నాం.

## ఆత్మకూరులో50 పడకల ఆసుపత్రికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28 ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కల్లు గీత సంగం చైర్మన్ కేశం నాగరాజు గౌడులు ఆసుపత్రి నిర్మాణ పనులకు స్థలాన్ని పరిశీలించారు వారితోపాటు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నారాయణ్ పూర్లో మనిషి కళేబరాలు లభ్యం



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–ఏప్రిల్ 28 :–బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం లోని నారాయణ్ పూర్ గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో నిర్మల్ ఘాట్ రోడ్డు వద్ద మనిషి కళేబరాలు లభ్యమయ్యాయి. పుర్రె భాగము నడుము భాగము రెండు కాళ్ల భాగము క్రింది దవడభాగం చేతి ఎముకలు మొదలగు కళేబరాలు లభించాయి. వెంటనే పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

## ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారమే పోలీసు గ్రీవెన్స్ డే లక్ష్యం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 28: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## సహకార సంఘాలను బలోపేతం చేస్తాం

ఎల్లారెడ్డి,ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక):సహకార సంఘాలను బలోపేతం దిశగా అధికారులు పాలకవర్గాలు సమిష్టి కృషితో పనిచేయాలని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ అన్నారు. సోమవారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పీఏసీఎస్లో నిర్వహించిన అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. సహకార బ్యాంకులు అంటే భయపడేవారని,నేడు రైతులు నిర్భయంగా రుణాలు పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు.రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి సహకార సంఘ సభ్యులు రైతులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. సీడీసీ చైర్మన్ ఈర్షద్, సహకార సంఘం మానిటరింగ్ అధికారి సాయిలు,భూమయ్య,సీఈఓ బైరయ్య,డైరకర్లు,గ్రామస్థులు ఉన్నారు.



## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు



కామారెడ్డి, ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ స్థాయి పురస్కారాన్ని గోదావరిఖని లో కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలో తలసేమియా వ్యాధితో 200 ల మంది బాధపడుతున్నారని వారు చికిత్స నిమిత్తమై హైదరాబాద్,నిజామాబాద్ కు వెళ్లడం జరుగుతుందని వారి ప్రాణాలను కాపాడాలంటే 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం అని,వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలులను ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని,ఈ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సురభి శ్రీధర్,సహకరిస్తున్న రక్తదాతలకు,మీడియా ప్రతినిధులకు,కృతజ్ఞతలు తెలియజేశారు

## "మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి"

### -డిపిఎం రవీందర్ రావు,సురేష్ కుమార్



ఎల్లారెడ్డి,ఏప్రిల్ 28(తెలంగాణ పత్రిక):మహిళలను ఆర్థిక స్వేచ్ఛ కోసం స్వయం ఉపాధి పథకాలతో ప్రోత్సహిస్తున్నట్లు డిపిఎం రవీందర్ రావు,సురేష్ కుమార్ అన్నారు.సదాశివనగర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత యువతులకు,మహిళలకు స్వయం ఉపాధిలో ప్రోత్సాహం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాధి చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బ్యాంకుల ద్వారా అందించే రుణాలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మహళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు.రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా స్థిరపడుతున్నారని తెలిపారు.విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారెడ్డి,సీసీలు,మహిళా సమైక్య సభ్యులు హాజరయ్యారు.

## గాంధీ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల వినతి



కామారెడ్డి, ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైం అధ్యాపకులు ఏడవ రోజు సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ, గాంధీ దృష్టిలో విద్య అనేది సమానత్వం సాధించడాని కి ఒక సాధనమని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గాంధీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకుల విద్య దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ, అలాంటి విశ్వవిద్యాలయా లలో నేడు పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. తమకు ఇప్పటివరకు కనీస వేతనం కూడా లేదని అన్నారు. జి.ఓ 21ని సవరించి తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లను గుర్తించి తమకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన...

నిర్మల్ జిల్లా కుబీర్ ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):ఇటీవల జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా శనివారం సాంగ్వి గ్రామంలో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రవి మాట్లాడుతూ ఉగ్రవాదం, హింసకు వ్యతిరేకంగా ఐక్యత, శాంతిని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టటం జరిగిందని అన్నారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా - ప్రతినిధి( సాయన్న) ఏప్రిల్ 28- తెలంగాణ పత్రిక: గ్రామ రెవెన్యూ సదస్సులను సమగ్రంగా, సమయానుసారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులు, గుర్తించిన సమస్యల వివరాలను మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పంచాయితీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ, టార్పాలిన్స్, గన్ని బ్యాగ్స్ తదితర సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాకు వర్ష సూచన ఉన్నందున, రైతులందరూ తమ ధాన్యాన్ని కాపాడుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సందర్శించి, చెరువుల ఎఫ్ టిఎల్ హద్దులను గుర్తించాలన్నారు. చెరువులు ఆక్రమణలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. రెవెన్యూ భూ రికార్డులను స్కాన్ చేసి, డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. వేసవి నేపత్యంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సవిత, స్వాతి, ఈడిఎం నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## మే4 లోపు మండల కమిటీ ఆశావహుల జాబితా సిద్ధం చేయాలి

### -జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రభారి చదువు రాజేందర్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక: బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా స్థానిక ఎన్నికల ఇంచార్జి చదువు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మండల సంస్థాగత ఎన్నికల నిర్మాణంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, మండల ఇన్చార్జి ఆమండలంలోని జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి ఇద్దరు ప్రధాన కార్యదర్శులు నలుగురు ఉపాధ్యక్షులు నలుగురు కార్యదర్శులు ఒక కోశాధికారి కలుపుకొని 11 మంది మండల పదాధికారుల నియామకానికి ఐదుగురు మహిళలు అందులో ఒక్కొక్కరు ఎస్సీ, ఎస్టీలు ఉండాలని మిగతా 33 మంది సభ్యులుగా ఉండన్నారనీ ఒక్క పదాధికారి పదవికి పోటీపడే 6 మంది ఆశావహుల బయోడేటా సేకరించాలని ఈ ప్రక్రియను మే 4 తేదీలోపు జాబితాను తయారుచేసి జిల్లా పార్టీకి అందజేస్తే రాష్ట్ర కమిటీ ద్వారా మండల పదాధికారుల నియామకం జరగనున్నదని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల నిర్మాణంలో పెండింగ్ బూత్ కమిటీలను మే 4వ తేదీ లోపు పూర్తి చేయాలని ప్రతి బూతు కమిటీలో ఇద్దరు క్రియాశీల కార్యకర్తలు కలిగి ఉండాలని లేకుంటే బూత్ నియామకం రద్దు అవుతుందని రాష్ట్ర పార్టీ ద్వారా నియామకం కానున్న మండల కమిటీలు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరించి అబద్ధపు ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన కాంగ్రెస్ను ఓడించి గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగిరే వేసే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, కోశాధికారి బాసెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఏ.సీతారాములు, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి మనివర్ధన్ సాగర్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, కుమార్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మండలాల అధ్యక్షులు సంద వెంకటేష్ ముప్పూరి చెన్నయ్య బుచ్చిబాబు గౌడ్ క్రాంతి కుమార్ నాగరాజు, విష్ణువర్ధన్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చెవుల లింగమ్మ మృతుదేహానికి ఘన నివాళి

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన చెవుల లింగమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ నేపథ్యంలో, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,మరియు నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, లింగమ్మ కుమారుడు ఉమా రవీందర్ కు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాయకులు చెవుల లింగమ్మ మృతి గ్రామానికి తీరనిలోటు, వారు తమ జీవితంలో అనేక మంది సంక్షేమం కోసం పాటుపడ్డారు,అని అన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమండ్ల నరేందర్ రెడ్డి, పెరటి యాకుబ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, గజ్జి దర్గయ్య, ధర్మారపు మహేందర్, బీరెల్లి మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, సింగారపు యాకన్న, గజ్జి నరసయ్య, బుచ్చిరెడ్డి, చిట్టి మల్లా, వెంకన్న, మహబూబ్ రెడ్డి, అంజయ్య, ధర్మారపు యాకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి విగ్రహ ప్రతిష్ట

### మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక: పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మొదటి రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ లలితా, ఊఋుత్విగ్వరణము, ధ్వజారోహణము, యాగశాల ప్రవేశము, నవగ్రహ, శ్రీచక్ర సర్వతో భద్ర మండల, యోగినీ, వాస్తు మండల, కళశస్థాపన. సాయంత్రం మృత్ సంగ్రహణము, అంకురారోపణ, అగ్ని ప్రతిస్థాపన, సాయంత్రం జలాధివాసము, మహనీరాజనం, మంత్ర పుష్పములతో మొదటిరోజు వేదమంత్రాలతో మదనాపురం గోపాలకృష్ణ గురుస్వామి శిష్య బృందంచే ఆలయంలో పూజా కార్యక్రమంలో ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు వీరాచారి (గురుస్వామి), అధ్యక్షులు డి.శ్రీనివాసులు (గురుస్వామి), ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ (గురుస్వామి),



పున్నా. శ్రీనివాసులు (గురు స్వామి), సత్యానంద రెడ్డి, రమేష్ గౌడ్, నారాయణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## నాగల కడుమూరులో భూభారతి చట్టలపై అవగాహన సదస్సులో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28: అమరచింత మండల పరిధిలోని నాగలకడుమూరు గ్రామంలో సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు వారితోపాటు , కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ రాజా శోభూపాల్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు భూములకు సంబంధించిన చట్టాలపై అవగాహన ఉండడం ఎంతో అవసరం అని అన్నారు. కొత్తగా వచ్చిన ఈ భూ భారతి చట్టాన్ని అవగాహన చేసుకొని తెలుసుకోవడం ద్వారా మన భూములను మనమే రక్షించుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ఏర్పడిన ఎన్నో సమస్యలకు పరిష్కారం ఈ భూ భారతి ద్వారా చేయొచ్చన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలి

### కామారెడ్డి జిల్లా అదన కలెక్టర్ విక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ రోజు ప్రజావాణి లో (95)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్ ప్రతినిధి,ఏప్రిల్28,తెలంగాణ పత్రిక. రంగారెడ్డి జిల్లాశం షాబాద్ మండలంలోని కవేలిగూడ .గ్రామం ఎం ఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ వో ఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదా భాయ్ నామవివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ దత్తు, గ్రామాల ప్రజలు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి ఉత్సవాలు



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్28(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు సోమవారం వైభవంగా కొనసాగాయి. ఇందులో భాగంగానే మాకండేయ స్వామి ఆలయం నుంచి విగ్రహాల ఊరేగింపు గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాల ఊరేగింపు ముందుకు కొనసాగింది. భారీ సంఖ్యలో మహిళల కోలాటం. యువకుల భక్తి ప్రావస్యం. ఇంటింటికి మంగళ హారతులు ఇవ్వడంతో విగ్రహాల ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది. ఉదయం ఆలయం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనంలో ఊరేగింపు ను ప్రారంభించారు. గ్రామ పురవీధుల్లో ప్రతి ఇంటి నుంచి మంగళ హారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మార్కండేయ స్వామి ఉత్సవాల్లో మొదటిరోజు ఆలయం నుంచి గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శన భాగ్యం కోసం స్వామివారి మొక్కులు చెల్లించుకోవడానికి చెల్లించుకోవడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మంగళవారం. బుధవారం. ప్రతిష్ట ఉత్సవాలు కొనసాగనున్నాయి. కాగా మార్కండేయ స్వామి ప్రతిష్ట ఉత్సవాలకు హాజరవుతున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా బుధవారం భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ట ఉండడంతో గ్రామ పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు. వారి బంధువులు. భక్తులు ఇప్పటికే గ్రామానికి చేరుకోవడంతో రాయపోల్ మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# బీఆర్ఎస్ సభతో ముధోల్ కాంగ్రెస్లో మరోసారి బయటపడ్డ వర్గ విభేదాలు...

## - సోషల్ మీడియా వేదికగా మాజీ ఎమ్మెల్యే మిట్టల్ రెడ్డిని విమర్శిస్తున్న నారాయణరావు పటేల్ వర్గీయులు - బీఆర్ఎస్ సభకు కాంగ్రెస్లో వర్గపోరుకు లింక్ ఏంటి?!?



నిర్మల్ జిల్లా లోకేశ్వరం (కుబీర్) ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ముధోల్ నియోజకవర్గం లో మాత్రం వర్గ పోరు ఏమాత్రం తగ్గటం లేదు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో గత లోక్సభ ఎన్నికలకు ముందు విట్టల్ రెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఇక అప్పటికే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్తో వర్గపోరు మొదలైంది. మొదట్లో కాంగ్రెస్లోకి విట్టల్ రెడ్డి రాకను నారాయణరావు పటేల్ వర్గీయులు వ్యతిరేకించకపోవటంతో అంతా బాగానే ఉంది అనుకున్నారు. కానీ రోజు రోజుకు విట్టల్ రెడ్డి పార్టీలో పెత్తనం చెలాయించేలా ప్రవర్తించడంతో పాటు ఆయన వర్గీయులకు మాత్రమే నామినేటెడ్ పదవులు వచ్చేలా కృషి చేయడంతో ముందు నుంచి పార్టీలో ఉన్న నారాయణరావు పటేల్ వర్గీయులు ఒక్కసారిగా అగ్గిమీద గుగ్గిలమయ్యారు. విట్టల్ రెడ్డి పార్టీలో చేరి చిచ్చు పెడుతున్నారు అంటూ మండిపడ్డారు. దీంతో పార్టీ అధిష్టానం సూచనలతో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిరిచ్చినట్టు వార్తలు రావటంతో అందరూ సైలెంట్ అయిపోయారు. ఇటీవల కొన్ని సమావేశాల్లో కూడా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొనడంతో అంతా స్తబ్దుగా ఉంది అనుకుంటున్న తరుణంలో... మొన్న బీఆర్ఎస్ నిర్వహించిన వజ్రోత్సవ సభతో మళ్లీ ముధోల్ కాంగ్రెస్ లో వర్గ పోరు తెరమీదకు వచ్చింది.

**బీఆర్ఎస్ సభకు కాంగ్రెస్లో వర్గపోరుకు లింకేంటి..!?!**

అసలు బీఆర్ఎస్ నిర్వహించిన సభకు ముధోల్ కాంగ్రెస్ లో వర్గ పోరుకు సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం... ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా చేపట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామస్థాయి నుండి ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణ కోసం ఎంపిక చేయడం జరిగింది. ఇందిరమ్మ కమిటీల్లో ఆయన వర్గీయులకు సైతం స్థానం కల్పించుకున్నారు విట్టల్ రెడ్డి. ఇంతవరకు అంతా బాగానే ఉన్నప్పటికీ కథ ఇక్కడే అడ్డం తిరిగింది. ఇక మొన్న బీఆర్ఎస్ వజ్రోత్సవ సభ నిర్వహించడంతో ఆ సభకు విట్టల్ రెడ్డి సిఫారసు చేసిన ఇందిరమ్మ కమిటీలోని సభ్యులు సైతం బిఆర్ఎస్ కండువా కప్పుకొని హాజరవ్వడం జరిగింది. దీంతో ఒక్కసారిగా ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి తీరుపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. విట్టల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకే వెన్నుపోటు పొడుస్తున్నారంటూ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పరోక్షంగా బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ సోషల్ మీడియా వేదికగా అధిష్టానాన్ని కోరారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

# ఇచ్చోడలో ఫేక్ సర్టిఫికెట్ కలకలం..?!

## అసలు తప్పు మిసేవా నిర్వాహకులదా..? రెవిన్యూ యంత్రాంగానిదా..?
## ఉద్యోగాలు పొందిన వారు తమ గ్రామవాసులు కాదంటున్న స్థానికులు..!
## ఎస్.బీ అధికారుల ఎంక్వైరీలో తేలిన ఫేక్ సర్టిఫికెట్ల..! ఇవేనా ఇంకా ఉన్నాయా...??



*తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 28 : ఇచ్చోడ మండలం లోని ఇస్లాంనగర్'లో నివాసం ఉంటున్నట్లు ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల కోసం మే ఇలా చేస్తే దేశభద్రత ఎలా కావాలి.... ఫేక్ సర్టిఫికెట్లతోనే వీలు ఉద్యోగాల్లో చేరితే మన దేశ భవిష్యత్తు ఏం కావాలి...*

**వివరాల ప్రకారం:-**

ఆదిలాబాద్ జిల్లాలో ఫేక్ సర్టిఫికెట్స్ తో ఆర్మీలో ఉద్యోగాలు పొందడం కలకలం రేపుతున్నాయి. ఫేక్ నివాస ధ్రువీకరణ పత్రాలతో జిల్లాలో 15 మంది ఉద్యోగాలు సాధించినట్లుగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక జిల్లా అంటూ పక్క రాష్ట్రాలకు చెందిన వారికి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు మంజురు చేశారు. ఇచ్చోడ మండలం లోని ఇస్లాంనగర్ లో నివాసముంటున్నట్లుగా పదుల సంఖ్యలో సర్టిఫికెట్లు పొందడం ఒక్కసారిగా గ్రామస్తులను ఉలిక్కిపడేటట్లు చేసింది.

ఇండో టేబిటెన్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో పలువురు అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అంకిత్



పటేల్, బిపిన్ యాదవ్, జైనులు అబ్దిన్, అతుల్ కుమార్, హాబీబ్ ఖాన్, సూరజ్ ఖాన్, వికాస్ యాదవ్, ఇలా ఉద్యోగాలు సాధించిన వారి పేర్లు ఉన్నారు.

అయితే డీటీ తాసిల్దార్ రామారావు గతంలో ఆయన ఇచ్చాడ మండలం లోని రెవెన్యూ శాఖలో 23 ఆగస్టు 2024 వరకు ఆ శాఖలో పనిచేశారు ఆయన బదిలీపై అదిలాబాద్ సివిల్ సప్లయర్ లో పనిచేస్తున్నారు అయితే ఆయన యొక్క సంతకం ను ఫోర్జరీ చేసి డూప్లికేట్ సర్టిఫికెట్లను తయారు చేసినట్లు నా యొక్క డీటీ తాసిల్దార్ సోమవారం రోజున ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగింది.

ఆయన మాట్లాడుతూ ఈ స్కాం వెనుక ఎవరైనా ఉన్నాగాని వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని ఉన్నత అధికారులను కోరడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....

# శ్రీశైలానికి భూగర్భ మార్గం!

కర్నూలు : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రధాన మార్గాల్లో హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుంటారు. అయితే, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది. అయితే, ఈ మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఉండటంతో 30 అడుగుల ఎత్తులో 62.5 కిలో మీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.అమ్రాబాద్ టైగర్ రిజర్వు పారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులతోపాటు ఎన్టీసీఏ (జాతీయ పులుల సంరక్షణ మండలి) అనుమతులు కూడా అవసరం ఉంటుం ది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపోకలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రా ణుల సంచారం రాత్రివేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గంమధ్యలో ఎక్కడా ర్యాంపులు ఉండొద్దని స్పష్టం చేసింది.అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మారడంతో హైదరాబాద్?శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భమార్గంపై కేంద్రం దృష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమతుల సమస్య ఉండదు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతిపాదనపై కేంద్రం ఆలోచన చేస్తోంది.

# ఒంటరి మహిళలే టార్గెట్

శ్రీకాకుళం : ఒంటరిగా వెళ్తున్న మహిళలే వారి టార్గెట్. బైక్లో వారిని అనుసరించి మెడలో బంగారు గొలుసులు లాక్కెళ్లడం వీరి పని. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ఎన్నో ఘటనలకు పాల్పడినా.. జిల్లాలో తొలిసారి చేతివాటం ప్రదర్శించిన అంతర్రాష్ట్ర ముఠాలో ఒకరు పోలీసులకు దొరికిపోయాడు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఈ వివరాలను విలేకరులకు వెల్లడించారు. జిల్లాలోని కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 1వ తేదీన వజ్రపుకొత్తూరు, కాశీబుగ్గ, బారువ, కంచిలి ప్రాంతాల్లో ఒకే రోజు నలుగురు వ్యక్తులు చైన్ స్నాచింగ్కు పాల్పపడ్డారు. వీరిలో ప్రధాన నిందితుడు ఒడిశా రాష్ట్రం జైపూర్ జిల్లా ముండమల్ గ్రామానికి చెందిన చిన్మయ ప్రధాన్. పోలీసులు ఇతడ్ని పట్టుకుని ఆరున్నర తులాల బంగారు ఆభరణాలు, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

# అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్ పొందండిలా..

ఆలేరు: విద్య, ఉపాధి, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లేవారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ఇదే క్రమంలో వారికి ఆయా దేశాల్లోని పరిస్థితులు, అవసరాల నేపథ్యంలో డ్రైవింగ్ లైసెన్స్లు అవసరం అవుతోంది. విదేశాలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన శిక్షలు అనుభవించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో విదేశాలకు వెళ్లేవారిలో చాలామంది అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్ (ఐడీఎల్) కోసం రవాణాశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సరైన అవగాహన లేక దళారులను ఆశ్రయిస్తూ అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానంపై కథనం. ఉన్నత విద్య అభ్యసించడానికి అమెరికా, గ్రేట్ బ్రిటన్, కెనడా, జర్మనీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, రష్యా తదితర దేశాలకు వెళుతున్నారు. ఆయా దేశాలకు వెళ్లినవారిలో కొందరు అక్కడే స్థిర పడుతుండగా, మరికొందరు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఆయా దేశాలలో కారు తప్పని సరైంది. ఈ క్రమంలో చాలామంది ఐడీఎల్ను తీసుకుంటున్నారు. రాష్ట్ర రవాణాశాఖ జారీచేసే అంతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్ ఏడాది కాలం చెల్లుబాటులో ఉంటుంది. దీని ఆధారంగా ఆయా దేశాలలో వాహనాలు నడపడానికి అనుమతిస్తారు. ఒక విధంగా చెప్పాలంటే మనదేశంలో పొందిన ఐడీఎల్ ఆయా దేశాలలో లెర్నింగ్ లైసెన్స్లా ఏడాది కాలం చెల్లుబాటులో ఉంటుంది. అక్కడి నిబంధనలకు లోబడి




గడువులోగా అక్కడి లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. అంతర్జాతీయ లైసెన్స్ పొందాలంటే ముందుగా స్వదేశంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఐడీఎల్కు దరఖాస్తు చేసే సమయంలో ఇక్కడ తీసుకున్న డీఎల్తో పాటు పాస్పోర్టు (గడువు 6 నెలలైనా ఉండాలి), మనం ఏ దేశానికైతే వెళుతున్నామో ఆ దేశానికి సంబంధించిన వీసాను జతచేయాలి. వీసా త్వరగా వస్తుందనుకుంటే అందుకు సంబంధించిన ఆధారాలు అందజేయాలి. ఆరోగ్యపరంగా వైద్య ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. ఫాం-ఎ జతచేసి పూర్తి వివరాలతో స్లాట్ బుక్ చేసుకోవాలి. రుసుం ఆన్లైన్లోనే చెల్లించాలి. కేటాయించిన తేదీన ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లాలి. అన్నీ సక్రమంగా ఉంటే ఐడీఎల్ను జారీ చేస్తారు.

# గోదాముల కోసం వెతుకులాట..!?



భువనగిరి, కొనుగోలు చేసిన ధాన్యం గోదాముల్లో నిల్వ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తోంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం సీఎంఆర్ కోసం మిల్లర్లకు ఇవ్వొద్దని పౌరసరఫరాల సంస్థ నిర్ణయించింది. కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు మార్కెటింగ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, పౌరసరఫరాల సంస్థ, ప్రైవేట్ గోదాములకు తరలించాలన్న ఆదేశంతో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే జిల్లాలో స్థలాభావ సమస్య నెలకొనగా.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అధికారులు తలపట్టుకున్నారు. గోదాముల కోసం వెతుకులాట పనిలో ఉన్నారు. ఈ సీజన్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 6.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని జిల్లా యంత్రాంగం అంచనా వేసింది. ఇందులో రైతులు సొంత అవసరాలు, మిల్లర్లు కొనుగోలు చేయగా సన్న, సాధారణ రకం కలిపి 4లక్షల మెట్రిక్ టన్నులను ప్రభుత్వ కొనుగోలు సంస్థలకు విక్రయిస్తారని అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 368 కేంద్రాల ద్వారా కొనుగోలు చేయనున్నారు. కొనుగోలు లక్ష్యం నాలుగు లక్షల ఎంటీలు కాగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ గోదాముల్లో కేవలం లక్ష వరకే స్థలం లభ్యత ఉన్నట్లు అధికారులు గుర్తించారు.



# గడువు లోపు వెళ్లకపోతే మూడేళ్లు జైలు,3 లక్షలు జరిమానా..!

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్28** భారత్ లో ఉంటున్న పాకిస్థాన్ పౌరులకు కేంద్ర ప్రభుత్వం మరో బిగ్ షాక్ ఇచ్చింది.డెడ్ లైన్ లోగా పాకిస్తాన్పౌరులు దేశం వీడకపోతే వారిని జైలుకి పంపిస్తామని కేంద్రం వార్నింగ్ ఇచ్చింది.అంతేకాదు 3 లక్షల రూపాయలు జరిమానా విధిస్తామంది.ఏప్రిల్ 4న అమల్లోకి వచ్చిన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ యాక్ట్ 2025 ప్రకారం,గడువు ముగిశాక భారత్ లో ఉన్న పాక్ పౌరులకు మూడేళ్ల జైలు లేదా 3 లక్షలు జరినిమా, రెండూ విధించే అవకాశం ఉంది.ఇక మెడికల్ వీసాల మీద ఉన్న పాకిస్తాన్ పౌరులు ఏప్రిల్ 29వ తేదీలోగా భారత దేశం విడిచి వెళ్లాలి.పాకిస్తాన్ జాతీయులు భారతదేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే.ఇందుకోసం డెడ్ లైన్ కూడా విధించింది.ఈ నిబంధనలను పాటించని వారికి అరెస్ట్, ప్రాసిక్యూషన్, మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.3 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించింది.ఏప్రిల్ 22న జమ్మకశ్మీర్ లోని పహల్గాంలో పాకిస్తాన్తోసంబంధం ఉన్న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది మరణించారు.వారిలో ఎక్కువగా పర్యాటకులు ఉన్నారు.ఈ ఉగ్రదాడి యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆ వెంటనే భారత ప్రభుత్వం ప్రతి చర్యలకు దిగింది. పాకిస్తాన్ పై కఠినమైన ఆంక్షలు విధించింది.వెంటనే భారత్ లో ఉంటున్న పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది.అందుకు డెడ్ లైన్ కూడా విధించింది.ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ జాతీయులకు భారతదేశం విడిచి వెళ్లండి అంటూ నోటీసు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.సార్క్ వీసాలు కలిగి ఉన్న వారు ఏప్రిల్ 26 లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. మెడికల్ వీసాలు ఉన్న పాకిస్తాన్ జాతీయులు ఏప్రిల్ 29 లోపు దేశం విడిచి వెళ్లాల్సిఉంటుంది.ఆదివారం నాటికి దేశం విడిచి వెళ్లాల్సిన 12 కేటగిరీల వీసాలలో వీసా ఆన్ అరైవల్, బిజినెస్,ఫిల్మ్,జర్నలిస్ట్, ట్రాన్సిట్,కాన్ఫరెన్స్, పర్వతారోహణ,విద్యార్థి, సందర్శకులు,గ్రూప్ టూరిస్ట్, యాత్రికులు,గ్రూప్ యాత్రికుల వీసాలు ఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్తాన్ పౌరులను గుర్తించి వారిని వారి దేశానికి పంపేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చారు హెూంమంత్రి అమిత్ షా.

# హైదరాబాద్లో అతిపెద్ద అండర్పాస్

హైదరాబాద్, : ప్రపంచ పటంలో హైదరాబాద్కు ఉన్న స్థానం ప్రత్యేకం. హైదరాబాద్ కూడా రోజురోజుకూ అదే స్థాయిలో పేరుప్రఖ్యాతలు సాధిస్తోంది. అలాగే.. అదే స్థాయిలో విస్తరిస్తోంది కూడా. పల్లెల నుంచి నిత్యం మహానగరానికి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. సిటీ జనాభా ఏటా అమాంతం పెరుగుతోంది. అయితే.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జీహెచ్ఎంసీ సైతం సదుపాయాలు కల్పిస్తోంది. సరికొత్త పద్ధతులను అవలంబిస్తోంది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా వినూత్న ప్రయోగాలకు దిగుతోంది. ఇప్పటికే నగర ప్రజల కోసం మెట్రోను, ఫ్లై ఓవర్లను అందుబాటులోకి తీసుకు రాగా.. మరో కొత్త ఆలోచనకు తెరతీసింది.హైదరాబాద్ అంటేనే ట్రాఫిక్ కష్టాలు. ఇక వర్షాకాలం వచ్చిందంటే ఆఫీసు నుంచి ఇంటికి వెళ్లాలంటే పెద్ద టాస్క్. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతోపాటే వాహనాల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్లో చుక్కలు చూస్తునారు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే మెట్రోను అందుబాటులోకి తీసుకొచ్చారు. పలు కొత్త ఫ్లై ఓవర్లను సైతం నిర్మించారు. అయినప్పటికీ ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో ట్రాఫిక్ కష్టాలు తొలగలేదు. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి తప్పితే ఏమాత్రం తగ్గలేదు.నగర ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త ఆలోచన చేసింది. ఓఆర్ఆర్ అవతల వైపు అభివృద్ధి పరుగులు పెడుతున్న మహానగరంలో ట్రాఫిక్ బాధలు లేకుండా చేయడానికి రేవంత్ సర్కార్ ఈ దిశగా అద్భుత ఆలోచన చేసింది. అందులో భాగంగా హైదరాబాద్లో అతిపెద్ద అండర్పాస్ నిర్మించాలని నిర్ణయించింది. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఏరియాల్లో ఈ అండర్పాస్లు నిర్మించాలని సంకల్పించింది. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ సమీపంలో నిర్మించనున్నారు. అలాగే.. ఐటీ కారిడార్ను, ఇటు సికింద్రాబాద్ను కలిపే ఈ ప్రాంతంలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఇక్కడ ఫుల్ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.హైదరాబాద్లోనే అతిపెద్ద అండర్పాస్గా దీనిని నిర్మించనున్నారు. దీని నిర్మాణం వల్ల కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ అనేది లేకుండా ప్రయాణం సాగించవచ్చు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేటు వైపు సుమారు 740 మీటర్ల వరకు అతిపెద్ద అండర్ పాస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ అండర్ పాస్ కనుక అందుబాటులోకి వస్తే ఐటీ కారిడార్, ఫిల్మ్నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు ప్రయాణం ఈజీ కానుంది. ఇలా కేబీఆర్ చుట్టూ 7 అండర్ పాస్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్ పాస్లు, ఓ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దీని వల్ల యూసుఫ్గూడ నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్ పోస్ట్ వైపు మళ్లింపబడుతాయి. అదేవిధంగా జూబ్లీ చెక్ పోస్టు నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్ గూడ, క్యాన్సర్ హాస్పిటల్ వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్ పాస్ ద్వారా వెళ్లొచ్చు.

# నిధులు మంజూరు చేయాలి

భువనగిరి :గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయి న మూసీ కాల్వలకు నిధులు మంజూరు చేసి భువనగిరి నియోజకవర్గానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డిని కోరారు. నియోజకవర్గ పరిధిలో అసంపూర్తిగా నిలిచిన బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలకు నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిన్నేరు వాగుపై వడపర్తి, అనాజీపురం, బొల్లేపల్లి, మాదారం వద్ద నాలుగు చెక్డ్యాంల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.